


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 58, పేజీలు : 12 వెల : 6.50

లక్షద్వీప్ ఎంపి హాఫీజ్‌పై అనర్హత ఎత్తివేత 2లో

బాంబే హైకోర్టులో మమతకు చుక్కెదురు 9లో



## మే10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు

### షెడ్యూలు ప్రకటించిన ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దక్షిణాది రాష్ట్రం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ రాష్ట్రానికి శాసన సభ ఎన్నికల తేదీలను ప్రకటించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకేదశలో ఎన్నికలు నిర్వహించను ≫2

## 80 దాటితే.. ఇంటినుంచే ఓటు : ఇసి

**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలనుంచే మొట్టమొదటిసారి భారత ఎన్నికల సంఘం కొత్తప్రయోగం చేయబోతోంది. 80 ఏళ్లకుపైబడిన వారు, దివ్యాంగులు తమ ఇంటినుంచే ఓటు హక్కు వినియోగించుకునే సౌలభ్యాన్ని అమలుచేస్తోంది. రాష్ట్రంలో వంద ఏళ్లకుపైబడిన ఓటర్లు 16,976 మంది వరకు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనం రాజీవ్‌కుమార్ ≫2

# వచ్చే 15 నుంచి ధాన్యం సేకరణ

### ● రబీ సీజన్‌పై అధికారులకు సిఎం జగన్ ఆదేశం ● చిరు ధాన్యాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం ● ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ.మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో మన వ్యవసాయ రంగ సంస్కరణలకు మంచి గుర్తింపు లభించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రపంచ బ్యాంకు సైతం వ్యవసాయరంగంలో మనం అనుసరిస్తున్న విధానాలను అభినందించిందన్నారు. వ్యవసాయ.ఉద్యానశాఖలపై తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 15 నుంచి రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యంసేకరణ చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి 100శాతం ఈ క్రాపింగ్ పూర్తయినట్లు అధికార వర్గాల సమాచారాన్ని అనుసరించి వెల్లడించారు.చిరుధాన్యాల సాగుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం 19 జిల్లాల్లో 100 హెకార్టుల్లో మిల్లెట్ (చిరుధాన్యాల) క్లస్టర్లు,మూడు ఆర్గానిక్ క్లస్టర్‌ను పెట్టినట్లు తెలిపారు. ఎగుమతి అవకాశం ఉన్న వరి వంగడాల సాగును ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు.2022 ఖరీఫ్‌లో 2.74లక్షల హెక్టారుల్లో ఈ వరివంగడాల సాగుతో 6.29లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందన్నారు.రబీలో 3.79లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి ఉందని అధికారుల నివేదికల ద్వారా తెలుసుకున్న వివరాలను సిఎం జగన్ వెల్లడించారు.ఆర్బీకెల్లో కియోస్కుల సేవలు పూర్తి స్థాయిలో రైతులకు అందాలని దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్నారు.ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అనుసరించి వచ్చే నివేదికల ఆధారంగా జూన్‌లో ఖరీఫ్ సాగు విధానాలుండాలన్నారు. ప్రతి ఏటా మార్చి,ఏప్రిల్,మే నెలల్లో భూసారం,.ఇతర పరీక్షలు చేయాలన్నారు.రైతులకు ఈ విషయంలో అవగాహన కల్పించాలన్నారు.ఆర్‌బికెల ద్వారానే నాణ్యమైన ఎరువులు పంపిణీ చేస్తున్నామన్నాని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.ఈ ఏడాది ఆర్బీకెల ద్వారా 2023-24లో 10.5లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు ఇవ్వాలని పెట్టుకున్నట్లు తెలిపారు.పొలంబడి కార్యక్రమాల ద్వారా వరి,వేరుశనగలో 15శాతం,పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయని అధికారులు సమావేశంలో వివరించారు.26 రైతు ఉత్పదాక సంస్థలకు, గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌కు సర్టిఫికేట్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు.పత్తిలో 16శాతం,మొక్కజొన్నలో 15శాతం,వేరుశనగలో 12శాతం,, వరితో 9శాతం దిగుబడులు పెరిగామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి (కోల్డుస్టోరేజీ) నిర్మించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా వీటిని ఏర్పాటు చేయనున్నది. రైతుల తమ వ్యవసాయ ≫11

# వివేకా హత్యకేసు: కొత్త సిట్ ఏర్పాటు

### సిబిఐ దర్యాప్తు అధికారి రామ్‌సింగ్‌ను తప్పించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ వ్యవసాయశాఖ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో ప్రధాన దర్యాప్తు అధికారి రామ్‌సింగ్‌ను సిబిఐ తప్పించింది.ఈ మేరకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేస్తూ సిబిఐ ఇచ్చిన ప్రతిపాదనకు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 30లోపు వివేకా కేసు విచారణ దర్యాప్తు ముగించాలని ఆదేశించింది.ఇదే సందర్భంలో పిటిషనర్,ఈ కేసులో 05 నిందితుడు తులసమ్మ తన భర్తకు బెయిల్ మంజూరు చేయాలని చేసిన అభ్యర్ధనను సుప్రీం కోర్టు త్రోసిపుచ్చింది.ఈ కేసులో ఆరు నెలలలోపు ట్రయల్ మొదలు కాకపోతే సాధారణ బెయిల్ పిటిషన్ వేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. మెరిట్స్ ఆధారంగానే బెయిల్ నిర్ణయం ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.సుప్రీం కోర్టు ప్రభావం ఈ బెయిల్‌పై ఉండదని తెలిపింది. వివేకా హత్యకు సంబంధించి తులసమ్మ వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ ఉదయం విచారణ చేపట్టిన సందర్భంలో సిబిఐ తరపున న్యాయవాదులు కేసు విచారణకు సంబంధించి దర్యాప్తు అధికారి మార్పుపై సుప్రీం కోర్టు ధర్మాసనంకు కేసులో ప్రస్తుత దర్యాప్తు అధికారితో పాటు మరో అధికారిని ఏర్పాటు చేస్తామని వివరించారు. దాంతో ధర్మాసనం తీవ్ర వ్యాఖలు చేసింది. రాంసింగ్‌నే ఎందుకు కొనసాగించాలనుకుంటున్నారని ప్రశ్నించింది. ఆయనను తప్పించాలని ఆదేశించింది. ఈ సందర్భంలో ≫2



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన సిఎం జగన్

# అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

### విభజన హామీలు నెరవేర్చాలని వినతి

### ఎపి, తెలంగాణ మధ్యగల సమస్యలు పరిష్కరించాలని కోరిన సిఎం

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమితషాను బుధవారం రాత్రి 9.30-10గంటల ప్రాంతంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిలీలోని ఆయన నివాసగృహంలో కలుసుకున్నారు.ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటల తరువాత విజయవాడ నుంచి విమానంలో బయలు దేరి 5గంటల తరువాత ఢిల్లీ విమానశ్రయానికి సిఎం జగన్ చేరుకున్నారు.వైకాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అక్కడ నుంచి సిఎం జగన్ తన జనపథ్ తన నివాసగృహానికి చేరుకున్నారు.

అక్కడ పార్లమెంటు సభ్యులతో కొన్ని వ్యూహాత్మక అంశాలపై చర్చించారు.అక్కడ నుంచి తన ముందుగా ఉన్న అపాయింట్ మెంట్‌ను అనుసరించి అమిత్‌షా నివాసగృహానికి సిఎం జగన్ చేరుకున్నారు. ఆయనను ప్రభుత్వం తరపున ఉచితరీతిన సత్కరించారు.అనంతరం ఆయనతో అర్ద గంటపాటు సిఎం జగన్ భేటీ అయ్యారు. ≫2





బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసనదీక్షలో పాల్గొన్న బిసి సంఘ నేతలు

# బిసి కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు

## జంతర్ మంతర్ వద్ద కదంతొక్కిన బిసిలు

### ఢిల్లీలో 'బిసి జనగణన దీక్ష'లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో మేం ప్రధానిగా బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినా బిసిలంతా తమ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని గ్లోబల్ ప్రచారం చేస్తున్న భాజపా ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తొమిదేళ్ళ కాస్తున్నా బిసిలకు చేసిన ఒక్క మంచి పనిలేదని, పైగా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిల ఓట్లతో గెలిచి బిసి కులగణన చేయని భాజపాకు బిసిలు ఎందుకు ఓట్లు వేయాలని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.. బుధవారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎపి, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 'బిసి జనగణన దీక్ష'ను పెద్దఎత్తున నిర్వహించారు.. ఉదయం 10 గంటలకు తెదేపా పార్లమెంట్ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్, బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎపి, తెలంగాణ అధ్యక్షులు కేసన శంకరరావు, కుల్కచర్ల శ్రీని వాసులకు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. తొలత జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. పార్లమెంట్ ప్రాతినిధ్యం ఉన్న ఇరవై జాతీయ పార్టీలు ఉంటే కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్సీ, టిడిపి పార్టీలు సహా 25 పార్టీలు బిసి కులగణనకు ఇప్పటికే మద్దతు తెలిపాయన్నారు. ఒక్క భాజపా మాత్రమే బిసికులగణనను వ్యతిరేకంగా వ్యవహ రిస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మద్దతు ప్రకటించి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చటం బిజెపికే చెల్లిందని దన్నారు.

ప్రధాని మోడీ ఇప్పటికైనా బిసి కులగణన చేపట్టాలని, చేస్తే బిసిలకు ప్రధాని మరో మహాత్మా పూలే అవుతారని, చేయకుంటే 2024లో ఎన్నికలే బిజెపికి దేశంలో చివరి ఎన్నికలు కానున్నాయని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

బిసిల పక్షాన పోరాటం: టిడిపి ఎంపి 'కనకమేడల' బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖ రాశారని, పార్లమెంట్ లోపల, పార్లమెంట్ వెలుపల టిడిని పోరాడు తుందని టిడిపిఎంపి కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు. బిసి కులగణన ఉండేటే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. బిసిల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

**బిసి కులగణనను కేంద్రం చేసే తీరాల్సిందే: బిఆర్ఎస్ ఎంపి బిబి పాటిల్**

బిసి కులాలను దేశవ్యాప్తంగా చేపట్టాలంటూ మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా బిసిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బిఆర్ఎస్ ఎంపి, జహీరాబాద్ పార్లమెంట్సభ్యుడు బీబీ పాటిల్ అన్నారు. బిసిలకు మేలు చేయని ప్రధాని ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే అన్నారు.

**బిజెపి బిసి వ్యతిరేక పార్టీగా నిరూపించుకుంది: 'కేసన'**

బిసి డిమాండ్లను నెరవేర్చకుండా 60శాతం జనాభాను బిజెపి ప్రభుత్వం అణచివేస్తోందని, మండల్ ఉద్యమం నుంచి మొదలుకుంటే నేటి వరకు కూడా బిజెపి బిసి వ్యతిరేక వైఖరి మార్చుకోలేదని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు విమర్శించారు.. బిజెపి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపికి బిసిల సత్తా ఏంటో 2024 ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించారు. కాగా బుధవారం నాడు జరిగిన దీక్షలో తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్, డాక్టర్ శేషయ్య గుర్రం, ద్వారకా శ్రీను, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాంకుర్మా, బి.మని మంజరి, నరేష్ ప్రజాపతి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

రాష్ట్రాభ్యున్నతికి రాష్ట్రానికి సహకరించాలని సిఎం జగన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ, ఎపి నడుమ ద్వైపాక్షికంశాల పరిష్కారం చేయాలన్నారు. తమకు గత ప్రభుత్వం తప్పిదం వలన తగ్గించిన రుణపరిమితిని పెంచాలని సిఎం జగన్ అమిత్‌షాను కోరారు. తమ రాష్ట్ర జీవనాడి పోలవరం విషయంలో సహకరించాలని కోరారు. సిఎం జగన్‌తో అర్గంటకుపై వర్షించిన అమిత్‌షా ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించిన అంశాలను పరిష్కరిస్తామన్నారు. ఏపీలో పరిపాలనాంశాలపై అమిత్‌షా జగన్‌ను అభినందించారు. జాతీయ విద్యావిధానం ముసాయిదా ఏపీలో అమలు కావడం పట్ల అమిత్‌షా సిఎం జగన్ ప్రశంసించారు. కేంద్రం ఏపీ పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ఆలోచిస్తుందని తెలిపారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఎం జగన్ అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు సిఎం జగన్, పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, లావు కృష్ణదేవరాయలుతో కలిసి నరేంద్రమోదీని కలిసారు.

# కొత్త సిట్ ఏర్పాటు

పిటిషనర్ తులసమ్మతరుపు న్యాయవాదికేసులో ఏ5 నిందితునిగా వున్న ఆమె న్యాయవాది శివశంకర్ రెడ్డికి బెయిల్ మంజూరు అంశాన్ని సుప్రీం కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. వాదనలు విన్న తరువాత ఈ కేసు విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. తిరిగి విచారణను ప్రారంభించిన సుప్రీం కోర్టు శివశంకర్ రెడ్డికి బెయిల్ నిరాకరించింది. సిబిఐ కొత్తసిట్‌ను ఏర్పాటు చేస్తామని సుప్రీం కోర్టుకు తెలియజేసింది. అత్యు న్నత న్యాయస్థానం నూతనంగా ఏర్పాటయ్యే దర్యాప్తుబృందానికి ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌కు సిబిఐ డిఐజి కెఆర్ చౌరాసియా నేతృత్వం వహించనున్నారు. సిట్ బృందంలో ఎస్పీ వికాస్‌సింగ్, అడిషనల్ ఎస్పీ ముఖేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు ఎస్.శ్రీమతి, నవీన్‌పునియా, ఎస్‌ఐ అంకిత్‌యాదవ్‌లు ఉన్నారు.

# పోలవరానికి రూ. 826.18 కోట్లు

**విజయవాడ, మార్చి29, ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులకు చేసిన ఖర్చులో మరో రూ.826.18 కోట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.2,581.88 కోట్లును నిధులు ప్రభుత్వం వ్యయం చేసింది. ఈ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. సీఎం జగన్ ఈ నెల 15వ తేదిన ప్రధాని నరేంద్రఎమోడీని కలిసిన సందర్భంలో పోలవరం ప్రాజెక్ట్ సత్వరం పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. అంతేకాకుండా ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయడానికి రూ.10వేలకుపైగా అడ్‌హక్ నిధులు కేటాయించాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు. ప్రాజెక్టు కోసం రాష్ట్రం ఖర్చుచేసిన మొత్తం రూ.2,581.88 కోట్లను రీఎంబర్స్ చేయాలని ప్రధాని నరేంద్రమోడీతో సమావేశమైన ప్రతి సందర్భంలో సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 764191
2nd Prize Rs.7000/- 83795
3rd Prize Rs.3500/-
17516 19161 36823 41205 46211
51240 59063 65604 89735 93392
4th Prize Rs.200/-
0377 1720 2159 4638 5060 5475 6664
7133 8571 9363
5th Prize Rs.100/-
2139 4112 4620 5603 5932 6539 8304
9139 9144 9946
6th Prize Rs.50/-
0039 1962 3534 4605 6281 7914 9043
0125 1985 3578 4703 6360 8020 9050
0275 1999 3680 4721 6412 8038 9142
0292 2059 3742 5038 6766 8147 9286
0306 2148 3805 5077 6852 8291 9534
0320 2185 3814 5162 6855 8301 9552
0351 2387 3894 5166 6892 8318 9577
0699 2622 4030 5201 6908 8338 9862
0930 2850 4078 5627 6974 8475 9929
0944 2871 4139 5710 7095 8490 9978
0999 2909 4182 5713 7190 8559
1104 3051 4319 5806 7288 8599
1430 3166 4326 5872 7561 8612
1571 3278 4382 6162 7813 8646
1584 3281 4400 6202 7866 8767

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 125468
2nd Prize Rs.7000/- 81422
3rd Prize Rs.3500/-
17292 29440 31863 40838 42563
59513 65845 81947 91324 95950
4th Prize Rs.200/-
0454 0812 1445 4711 5613 6398 6876
7710 8756 9356
5th Prize Rs.100/-
0209 1043 1485 5377 6885 7201 7794
8573 9163 9991
6th Prize Rs.50/-
0023 1391 3465 4623 6587 7576 8945
0049 1503 3499 4675 6714 7633 8995
0070 1585 3678 4679 6717 7689 9035
0151 1909 3766 4798 7000 7932 9170
0210 1984 3852 5344 7026 8291 9184
0422 1992 3884 5430 7035 8311 9262
0768 2376 4084 5509 7084 8318 9328
0819 2391 4201 5716 7159 8424 9390
0985 2443 4348 5781 7181 8431 9398
0995 2454 4402 5855 7206 8450 9648
1002 2579 4426 6163 7301 8586
1028 2662 4512 6304 7462 8733
1102 2802 4533 6438 7476 8769
1248 2852 4561 6500 7478 8857
1327 2994 4576 6506 7550 8939

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 569689
2nd Prize Rs.7000/- 60318
3rd Prize Rs.3500/-
16804 43643 44038 45199 54220
54850 60756 63543 89301 90538
4th Prize Rs.200/-
0252 0437 0563 1876 3384 3453 5672
6079 8420 9784
5th Prize Rs.100/-
0178 2454 2823 3976 7662 8761 8819
8852 9843 9857
6th Prize Rs.50/-
0009 1351 3177 5156 6591 7824 9207
0140 1555 3207 5182 6594 7898 9313
0360 1575 3213 5309 6790 8418 9324
0505 1854 3527 5346 6793 8426 9558
0678 1991 3540 5433 7106 8464 9598
0773 2135 3703 5550 7154 8477 9666
0793 2178 3711 5673 7548 8516 9773
0865 2477 3904 5802 7566 8568 9846
0913 2517 3918 6135 7596 8697 9981
1133 2613 4159 6208 7650 8775 9983
1156 2677 4249 6231 7686 8855
1188 2723 4491 6237 7692 8968
1233 2862 4493 6248 7728 9026
1248 2930 4843 6280 7737 9172
1319 3061 5141 6290 7823 9199

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 169752
2nd Prize Rs.7000/- 43950
3rd Prize Rs.3500/-
19708 20390 22379 25841 29299
43547 55797 61318 79726 83368
4th Prize Rs.200/-
0602 1991 1997 3646 4185 6173 6871
7570 7947 9331
5th Prize Rs.100/-
0494 1621 2781 2869 3946 4139 4285
7048 7539 7629
6th Prize Rs.50/-
0051 1348 2332 3907 5172 6751 8493
0093 1390 2884 3992 5426 6890 8518
0272 1480 2928 4076 5488 6919 8829
0277 1499 2978 4121 5616 6966 8910
0321 1535 2984 4142 6026 7023 8962
0489 1547 3001 4186 6067 7170 9044
0504 1661 3059 4189 6107 7193 9430
0523 1731 3197 4243 6118 7253 9507
0614 1895 3219 4306 6161 7289 9760
0742 1937 3224 4519 6288 7354 9914
0858 1947 3240 4580 6405 7412
0883 1961 3253 4923 6445 7567
1084 2064 3568 4953 6472 7837
1132 2229 3734 5088 6491 7873
1166 2237 3796 5142 6715 8120

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 486937
2nd Prize Rs.7000/- 49882
3rd Prize Rs.3500/-
03686 14205 14586 23421 24529
29406 41667 59849 76125 78604
4th Prize Rs.200/-
1248 1566 2050 2142 2212 3992 4942
8327 8951 9834
5th Prize Rs.100/-
0422 2006 2466 2967 4154 4794 6475
6619 7127 9818
6th Prize Rs.50/-
0216 1742 3098 4920 6080 7301 8457
0299 1761 3274 5013 6337 7473 8546
0394 1827 3288 5244 6347 7547 8764
0530 1937 3383 5331 6448 7552 8863
0531 1987 3532 5363 6496 7594 8944
0532 2004 3592 5476 6554 7640 8956
0697 2066 3713 5479 6588 7785 9298
1017 2078 3720 5527 6591 8002 9626
1030 2191 4053 5602 6646 8027 9684
1197 2271 4097 5633 6705 8050 9810
1280 2337 4208 5702 6876 8111
1366 2498 4234 5816 6898 8144
1470 2654 4337 5924 6986 8298
1534 2749 4461 5973 7079 8408
1636 2936 4878 5998 7233 8435

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 229376
2nd Prize Rs.7000/- 72784
3rd Prize Rs.3500/-
01019 01728 17295 17885 35167
39411 64085 74139 80480 90106
4th Prize Rs.200/-
1743 2470 3088 3846 4292 4624 6151
8331 8979 9165
5th Prize Rs.100/-
2214 2745 4715 4804 5277 5308 5951
6436 7521 7888
6th Prize Rs.50/-
0027 1052 2849 4178 5601 7031 8644
0040 1285 2891 4215 5615 7077 8662
0062 1291 2994 4257 5783 7111 8907
0490 1311 3005 4328 5839 7174 9205
0492 1429 3121 4457 6117 7241 9251
0580 1469 3166 4566 6236 7663 9322
0832 1528 3291 4648 6270 7710 9370
0860 1823 3543 4835 6311 7782 9625
0861 1838 3648 4887 6388 7785 9841
0916 1947 3769 4898 6435 7847 9956
0928 2096 3830 4919 6442 7889
0980 2098 3852 5007 6713 8054
0982 2122 4059 5386 6860 8157
1008 2228 4107 5405 6883 8458
1014 2369 4135 5573 6979 8487

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 572749
2nd Prize Rs.7000/- 62062
3rd Prize Rs.3500/-
00672 00781 15844 15944 17350
38115 52913 60783 64086 94995
4th Prize Rs.200/-
1067 1805 2055 2141 3492 4966 5284
6758 8524 9917
5th Prize Rs.100/-
1089 2010 4629 5171 5601 6113 7035
7287 8526 9665
6th Prize Rs.50/-
0003 1844 2755 4484 6145 8062 9259
0037 1849 2935 4524 6177 8065 9417
0053 1900 3210 4693 6216 8180 9421
0110 1929 3356 4703 6227 8187 9422
0341 1937 3394 4746 6576 8377 9458
0466 1995 3419 4903 6661 8453 9720
1000 2118 3523 4946 6980 8584 9725
1032 2136 3668 5115 7061 8726 9741
1184 2165 3903 5117 7208 8856 9856
1192 2204 3978 5386 7292 8899 9892
1508 2242 4155 5413 7304 8911
1713 2265 4188 5671 7475 8943
1725 2294 4262 5908 7590 9130
1745 2583 4322 5985 7785 9138
1789 2750 4476 6035 7875 9258

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 249861
2nd Prize Rs.7000/- 45694
3rd Prize Rs.3500/-
05082 06985 08419 23696 28280
38038 43794 69458 78952 86481
4th Prize Rs.200/-
2874 3814 4027 4269 5124 5779 8561
8909 9413 9607
5th Prize Rs.100/-
1646 1754 1865 2182 3071 3884 6795
6990 9193 9913
6th Prize Rs.50/-
0046 1185 3248 4343 5291 6661 9190
0178 1267 3274 4358 5426 6892 9229
0247 1283 3369 4429 5446 6896 9231
0322 1332 3419 4507 5455 7143 9313
0326 1430 3514 4576 5707 7161 9336
0362 1432 3707 4583 5797 7174 9389
0571 1471 3718 4587 5832 7359 9723
0596 1570 3780 4705 5845 7373 9838
0650 1674 3801 4813 5892 7498 9864
0695 1859 3856 4840 6079 7738 9907
0870 2030 3889 4946 6099 7908
0937 2302 3934 4954 6322 7998
0967 2388 3987 5193 6439 8157
1106 2485 4039 5228 6478 8244
1144 3017 4051 5290 6492 9079

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:29/03/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 173185
2nd Prize Rs.7000/- 28236
3rd Prize Rs.3500/-
27048 27717 48569 53734 59442
67292 82769 87452 88415 91659
4th Prize Rs.200/-
0184 0399 0511 0625 4197 6830 6992
7835 8963 9952
5th Prize Rs.100/-
0763 2626 2713 3268 4697 6620 7026
8095 8218 8451
6th Prize Rs.50/-
0178 1429 2780 4494 5571 7419 8993
0230 1523 2806 4513 5713 7594 9179
0261 1963 2961 4776 5992 7750 9219
0286 2032 3220 4789 6085 7801 9327
0312 2096 3229 4801 6106 7803 9566
0440 2107 3236 4831 6187 7897 9607
0483 2221 3239 4884 6528 7939 9677
0530 2233 3299 4958 6605 7957 9893
0567 2453 3321 5018 6837 8161 9955
0880 2469 3435 5088 6873 8163 9963
0984 2551 3696 5236 6879 8347
1251 2638 3746 5327 6895 8417
1298 2683 3831 5488 6917 8554
1332 2715 4057 5498 7049 8743
1383 2733 4086 5554 7375 8842

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 457648
2nd Prize Rs.7000/- 67357
3rd Prize Rs.3500/-
16415 30561 47022 47940 60545
60888 63380 76882 87682 94122
4th Prize Rs.200/-
1440 3119 3779 4615 4720 6193 7258
8204 8470 8473
5th Prize Rs.100/-
1382 1392 2423 2756 2822 3559 4138
8147 8730 9407
6th Prize Rs.50/-
0061 1781 3227 4409 5587 7510 8443
0128 1788 3275 4427 5721 7618 8550
0564 1826 3533 4461 5842 7650 8624
0709 1839 3633 4485 5847 7747 8884
0917 1858 3705 4766 6131 7885 9215
1091 2081 3844 4793 6153 7895 9284
1101 2219 3858 4858 6238 7958 9620
1110 2348 3955 4871 6504 8018 9696
1150 2537 3968 4893 6601 8042 9917
1190 2697 3993 5023 6914 8122 9930
1391 2725 4018 5163 6926 8178
1494 2783 4019 5181 7048 8189
1548 3126 4121 5333 7063 8244
1596 3187 4227 5362 7407 8341
1703 3192 4351 5440 7433 8435

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:29/03/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 396625
2nd Prize Rs.7000/- 57856
3rd Prize Rs.3500/-
13569 24630 33689 45795 58294
62451 70745 84648 93473 94642
4th Prize Rs.200/-
0212 1357 1729 2640 4091 4870 5333
6626 8188 9388
5th Prize Rs.100/-
1483 4250 5051 5995 6330 6758 7771
7963 8152 9623
6th Prize Rs.50/-
0021 1767 2546 3417 5634 7314 9160
0100 1791 2602 3659 5725 7321 9298
0563 1795 2674 3853 5791 7392 9355
0742 1829 2878 4049 6032 7397 9379
0749 1901 2882 4068 6256 7423 9478
0840 1956 2971 4192 6268 7706 9618
1005 1985 3119 4391 6326 7804 9701
1035 2002 3147 4451 6502 7961 9737
1131 2042 3151 4453 6523 8443 9811
1162 2054 3159 4510 6571 8445 9866
1231 2270 3193 4941 6852 8578
1363 2297 3234 5115 6868 8965
1365 2339 3338 5131 6943 8981
1376 2364 3359 5348 7231 8996
1614 2391 3365 5539 7307 8997

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 984456
2nd Prize Rs.7000/- 39665
3rd Prize Rs.3500/-
14628 24779 34763 48796 53178
68413 69923 73434 84305 91472
4th Prize Rs.200/-
1944 3735 4284 4973 5069 6538 7193
7886 8349 9497
5th Prize Rs.100/-
1205 2643 3625 4444 5580 6271 7066
8259 8601 8883
6th Prize Rs.50/-
0117 1345 2497 4410 5957 7973 9178
0118 1349 2538 4448 6291 8113 9274
0162 1441 2773 4597 6299 8135 9426
0225 1508 2786 4627 6420 8203 9475
0337 1670 2962 4824 6558 8218 9541
0567 1727 3204 4829 6766 8299 9559
0620 1842 3449 4884 6809 8393 9696
0776 1947 3537 4896 6832 8457 9712
0870 1990 3742 5272 6864 8695 9784
0902 2034 3862 5310 6945 8696 9808
0955 2060 3888 5422 7395 8782
1035 2065 3932 5470 7485 8789
1149 2108 3973 5787 7509 8997
1193 2239 3992 5791 7529 9043
1240 2257 4389 5823 7740 9123



బుధవారం రాష్ట్రపతి భవన్ సందర్శనకు వచ్చిన దివ్యాంగ విద్యార్థులతో సంభాషిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ భేటీ

**విజయవాడ, మార్చి29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ, హర్యానా గవర్నర్లు జస్టిస్ అబ్దుల్ నజీర్, బండారు దత్తాత్రేయ బుధవారం మర్యాద పూర్వ కంగా భేటీ అయ్యారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ విజయవాడ రాజ్‌భవన్‌కు చేరుకోగానే ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పుష్పగుచ్ఛం మందించి స్వాగతించారు. అనంతరం ఇరు రాష్ట్ర గవర్నర్‌లు తమ, తమ రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. తమ రాష్ట్రంలో ఆయా వర్గాలకు అందుతున్న సంక్షేమం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి గవర్నర్ అబ్దుల్ నజీర్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు వివరించారు. సమకాలీన అంశాల ప్రస్తావన ఇరువురి మధ్య భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. అత్యున్నత న్యాయవ్యవస్థ నుంచి బాధ్యతా యుతమైన గవర్నర్ పదవిని అలంకరించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఘనంగా సత్కరించారు. ఆయనకు ప్రత్యేక జ్ఞాపికను అందించారు.

ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల గవర్నర్లు జస్టిస్ అబ్దుల్ నజీర్, బండారు దత్తాత్రేయలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలన పరంగాను, నైతిక విలువల పరిరక్షణలో ఆదర్శనీయుడైన శ్రీరాముడు అందరికి స్ఫూర్తిదా యకమన్నారు. శ్రీసీతారాములు భారత ప్రజలు ఆదర్శ దంపతులుగా అభిమానించి, ఆరాధిస్తారని వారు వ్యాఖ్యానించారు.

## గవర్నర్, ముఖ్యమంత్రి శ్రీరామనవమి శుభాకాంక్షలు

**విజయవాడ, మార్చి29, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం, దైవిక సూత్రాలకు అనుగుణంగా మానవులు తమ జీవితాన్ని ఏలా సార్థకం చేసుకోవాలన్న విషయాన్ని శ్రీరాముడు తన జీవనం ద్వారా మనకు తెలిపారని రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.. రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు. ధర్మం, ప్రేమ, సత్యంతో కూడిన జీవితాన్ని గడపటానికి శ్రీరాముడు మనకు మార్గదర్శకుడయ్యారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ట్వీటరు ద్వారా రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఒక ఆదర్శనీయమైన వ్యక్తిత్వంతో శ్రీరాముడు సుపరి పాలనను ప్రజలకు అందించారన్నారు. అందుకే ఆయన ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచారన్నారు.

ప్రజలు సంతోషంతో శ్రీరామనవమిని జరుపుకో వాలన్నారు. ఈ వేడుకలు ప్రజల మధ్య మానవీయ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తాయ న్నారు. ప్రజలంతా సిరిసంపదలతో, సుఖసంతో షాలతోఉంటే అది రామరాజ్యమని విశ్వసిస్తా మన్నారు. మహాత్మాగాంధీకూడా స్వాతంత్ర్యానం తరం భారతదేశం రామరాజ్యంగా విలసిల్లాలని భావించారన్నారు. శ్రీరాముడు, కరుణ, సౌమ్యత, దయ, చిత్తశుద్ధిల స్వరూపంగా నిలుస్తారన్నారు.

# లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత ఎత్తివేత



**తిరువనంతపురం, మార్చి 29:** లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై లోక్ సభ సెక్రటేరియల్ అనర్హత ఎత్తివేసింది. ఆయనపై అనర్హతను ఉపసంహరించు కుంటున్నట్లు, ఆయన సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. తన అనర్హత వ్యవహా రంపై సుప్రీంకోర్టు కోర్టులో విచారణ జరుగుతుండగానే ఈ నోటిఫికేషన్ రావడం విశేషం. మహ్మద్ ఫైజల్ 2009లో కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ సలీమ్‌పై దాడి చేశారని కేసు నమోదు అయింది. ఈ కేసులో జనవరి 10న లక్షద్వీప్ ఫైజల్‌ను కవరత్తీ సెషన్స్ కోర్టు దోషిగా తేల్చడంతో పాటు 10 యేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో అతనిపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసింది. కరవత్తీ కోర్టు తీర్పుపై మహ్మద్ ఫైజల్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. కేరళ హైకోర్టు సెషన్స్ కోర్టు తీర్పు అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. కేరళ హైకోర్టు స్టే విధించిన తర్వాత కూడా లోక్ సభ సెక్రటేరియట్ అనర్హతను ఎత్తివేయలేదు. దీంతో ఫైజల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ పిటిషన్‌పై బుధవారం సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరపనున్న నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడం విశేషం. కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ అనర్హతపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగుతున్న సమయంలో ఈ పరిణామం చోటు చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. రాహుల్ గాంధీ కేసులో ఇది ప్రభావం చూపించనుంది.

# రాజ్యసభ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ సభ్యుడిగా విజయసాయి



**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వి.విజయసాయిరెడ్డికి మరో గౌరవం లభించింది. రాజ్యసభ సభ్యుడిగా తనదైన శైలిలో ఆకట్టుకుంటున్న విజయసాయిరెడ్డి కీలక పదవి లభించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డికి రాజ్యసభ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో స్థానం లభించింది. రాజ్యసభ పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటి ఎన్నిక మంగళవారం జరిగింది. 2023 మే 1 నుంచి 2024 ఏప్రిల్ 30 వరకూ ఈ పదవీ కాలం ఉంటుంది. ఈ రెండు కమిటీల్లోనూ తెలుగు ఎంపీలకే అవకాశం దక్కంది పబ్లిక్ అండర్‌టెకింగ్స్ కమిటీ సభ్యుడిగా విజయసాయిరెడ్డి ఎన్నిక కాగా పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ కె.లక్ష్మణ్ చోటు దక్కించుకున్నారు.

# ఇంటినుంచే ఓటు : ఇసి

వెల్లడించారు. వందేళ్లపైబడిన ఓటర్లు ఎక్కువగా ఉన్న రాష్ట్రం కర్ణాటకయేనని ఆయన ప్రకటించారు. ఎన్నికల సంఘం తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఈ కార్యాచరణవల్ల రాష్ట్రంలోని 12.15 లక్షలమంది వృద్ధులు, 5.6 లక్షలమంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. కర్ణాటకలో ప్రస్తుతం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. వీరిలోపురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. మొత్తం 58,282 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేయనున్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చేనెల 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడుతుంది. ఏప్రిల్ 20నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. కాగా బుధవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.

# అసెంబ్లీ ఎన్నికలు

న్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. బుధవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. రాష్ట్రంలో మొత్తం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 58,282 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఈసీ తొలిసారిగా ఓటు ఫ్రమ్ హోం సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 80యేళ్ల పైబడిని వృద్ధులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఇంటి నుంచే ఓటు వేయొచ్చని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 12.15 లక్షల మంది వృద్ధులు, 5.6 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగనుంది. ఈ సందర్భంగా సిఇసి రాజీవ్ కుమార్ ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. రాష్ట్రంలో 16,976 మంది 100 యేళ్లు పైబడిన ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. శతాధిక వయసు గల ఓటర్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం కర్ణాటకనే కావడం విశేషం. కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత శాసనసభ గడువు మే 25వ తేదీతో ముగియనుంది. ప్రస్తుతం అసెంబ్లీలో బిజెపి సంఖ్యాబలం 119గా ఉండగా, కాంగ్రెస్‌కు 75, జెడిఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి వ్యూహాలు రచిస్తుండగా, రాష్ట్రాన్ని తిరిగి తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్న విషయం విదితమే. ఆ ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ రాకపోవడంతో మొదట బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే బలనిరూపణలో విఫలమవడంతో మూడు రోజులకే యడ్డీ దిగిపోయారు.

## వారం - వర్జ్యం

**30-3-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
నవమి రా.11-41; పునర్వసు రా.11-20
వర్జ్యం ఉ.10-09 ల 11-54
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణ కోసం పాటుపడ తారు. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**వృషభం:** విలువైన వస్తువులు సమకూ ర్చుకుంటారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**సింహం:** దేవాలయాలు సందర్శి స్తారు. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** రుణాలు తీరుస్తారు. సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** సంతానాభివృద్ధి సంతృప్తిని స్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ఉద్యోగాభివృద్ధి బాగుం టుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం, ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.30కోట్ల విదేశీకరెన్సీ డిపాజిట్‌కు గ్రీన్‌సిగ్నల్!

## వెంకన్న భక్తుల విమర్శలతో ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్స్ రెన్యూవల్‌కు ఆంక్షలతో అనుమతి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఇష్టదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి విదేశీ భక్తులు విరాళాల రూపంలో అందించిన కానుకల డిపాజిట్ విషయంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో, వెంకన్న భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో చివరకు కేంద్రప్రభుత్వం వెనుకడుగు వేసింది. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు 3కోట్ల రూపాయల జరిమానానగదు ఇప్పటికే చెల్లించిన విషయం విదితమే. అయితే టిటిడి వద్ద నిల్వఉన్న 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీని ఎస్‌బిఐలో డిపాజిట్ చేసుకోని విషయంపై ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమాజీ మంత్రి జైరామ్‌రమేష్ ట్వీట్‌తో కేంద్రప్రభుత్వ తీరుపై గోవిందుని భక్తులు తీవ్రస్థాయిలో విమర్శలు,ఆరోపణలు గుప్పించారు. దీంతో తాజాగా బుధవారం కేంద్రం వెనక్కుతగ్గింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఎఆర్‌ఏ) లైసెన్స్‌ను టిటిడి రెన్యూవల్ చేయడానికి అనుమతి నిచ్చింది. అయినా కొన్ని ఆంక్షలను కొనసాగించా లని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కలియుగ ప్రత్యక్షదైం ...హిందువుల పవిత్రమైన దేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దేశంలోని భక్తులే గాక విదేశాల్లో స్థిరపడిన భక్తులు స్వయంగా తిరుమలకు రాలేని వాళ్ల తమ మొక్కుబడుల్లో భాగంగా విరాళాలను కానుకల రూపంలో ఆన్ లైన్‌లో, ఈ హుండీ ద్వారా పెద్దమొత్తంలో చెల్లించారు. ఇలా సుమారు 30కోట్ల రూపాయల వరకు విదేశీ కరెన్సీ టిటిడి ఖజానాలో పేరుకుపోయింది. ఈ కరెన్సీని టిటిడి ఖాతావున్న ఎస్‌బిఐలో డిపాజిట్ చేయడానికి ఎఫ్‌సిఆర్‌ఏ చట్టం క్రింద జారీచేసిన లైసెన్స్‌ను టిటిడి రెన్యూవల్ చేసుకోవాలి. అయితే 2020లో కరోనా వైరస్ తీవ్ర తతో లైసెన్స్ రెన్యూవల్ విషయం పట్టించుకోలేదు. ఈ కరెన్సీని డిపాజిట్ చేయడానికి టిటిడికి ఆర్‌బిఐ 3కోట్ల రూపాయలు జరిమానా విధించడం, టిటిడి చెల్లించడం జరిగిపోయింది.

కానీ విదేశీ కరెన్సీ డిపాజిట్ చేసే వీలు కలగలేదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు చెలరేగాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జైరామ్‌రమేష్ ట్వీట్‌తో హల్ చల్ చేసింది. ఈ విషయంపై వెంకన్న భక్తుల నుంచేగాక టిటిడి వర్గాల నుంచి కూడా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో కేంద్రప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్‌ను రెన్యూవల్ చేయించుకో వడానికి టిటిడికి అనుమతినిచ్చింది. అలాగే టిటిడి వద్ద నిల్వవున్న 30కోట్ల విదేశీ కరెన్సీని ఎస్‌బిఐలో డిపాజిట్ చేసుకునే వెసలు బాటు కల్పించింది. అయినా కొన్ని ఆంక్షలు మాత్రం కొనసాగించింది. విదేశాలనుంచి ధార్మికసంస్థ తిరు మల తిరుపతి దేవస్థానానికి విరాళాలు అందించే దాతలు, భక్తుల వివరాలను తమకు తెలియజేయాల్సిందేనని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే భక్తులు ఎవరు, ఏ మేరకు విదేశీ కరెన్సీని ఈహుండీలో వేశారనేది ఎలా తెలుస్తుందనే వాదన టిటిడిలో వినిపిస్తోంది.

# ఇన్సూరెన్స్ కంపెనీలు కొటేషన్‌లను సమర్పించాలి

## బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,మార్చి 29,ప్రభాతవార్త:** న్యాయవాదుల గ్రూపు మెడిక్లెయిమ్స్,పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల నిమిత్తం ఇన్సూరెన్స్ కంపెనీలు తమ కొటేషన్స్‌ను వచ్చే నెల 10 లోపు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. కొటేషన్‌ను దాఖలు చేసుకోదల్చిన ఇన్సూరెన్స్ కంపెనీలు తమ తమ కొటేషన్లను ఒక సీల్డ్ కవర్‌లో ఉంచి ఛైర్మన్,స్పెషల్ కమిటీ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,హైకోర్టు బిల్డింగ్స్, అమరావతి పేరున పంపించాలని పేర్కొన్నారు.

కొటేషన్‌లను 2,3 లక్షలు న్యాయ వాది, దంపతులు, ఇద్దరు పిల్లలకు కవరయ్యే విధంగా తమ కొటేషన్లను సమర్పించాలని, దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను బార్ కౌన్సిల్ వెబ్‌సైట్ అయిన హెచ్‌టిటిపిఎస్://బార్‌కౌన్సిల్‌ఎపి.ఓఆర్‌జిలో చూడవచ్చని ఆయన తెలిపారు.

SBI
క్యాష్ మేనేజ్ మెంట్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సెంటర్ సర్వే నం. 26, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ప్రధాన ద్వారము) ఎదురుగా, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500019
ప్రతిపాదన కొరకు అభ్యర్థన
భారతీయ స్టేట్ బ్యాంక్, సీ ఎం పి ఓ సి, హైదరాబాదు క్యాష్ పికప్, డెలివరీ, వాల్టింగ్ మరియు క్యాష్ బరియల్ సౌకర్యాలు నిర్వర్తించే సమర్థవంతమైన క్యాష్ పికప్ ఏజెన్సీల కోసం ప్రతిపాదన (RFP SBI/CMPRFP/2022&23/01) జారీ చేసింది. ఈ RFP గురించి పూర్తి వివరముల కోసం బ్యాంక్ వెబ్సైట్ https://bank.sbi/ లో ప్రొక్యూర్మెంట్ న్యూస్ విభాగమును మరియు https://etender.sbi ను సందర్శించండి. దీనికిసంబంధించిన భవిష్యత్తు ప్రకటనలు ఉంటే, వాటికోసం, దయచేసి వెబ్సైట్ చూడగలరు.
ప్రదేశం: హైదరాబాద్ సదరు/-
తేదీ: 30.03.2023 ఉప మహా నిర్వహణాధికారి (ఆపరేషన్స్)



# ఎస్వీ ఆయుర్వేద కళాశాలకు మూడు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు

## ఉత్తమ విధానాలు అమలులో భేష్

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోని తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద వైద్యకళాశాలకు మూడు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు లభించాయి. ఆయుర్వేద కళాశాలలో విద్యుత్ పొదుపుచేసినందుకు,కళాశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు, కళాశాల నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలుచేస్తున్నందుకు మూడు విభాగాలకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్లు లభించాయి. ఈ సర్టిఫికెట్లను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి నుంచి ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, అధ్యాపకులను, సిబ్బందిని ఇఒ అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరం, ఐఎస్‌ఓ ప్రతినిధులు శివయ్య,మౌళిక పాల్గొన్నారు. అలాగే ఎస్వీబిసి నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలుచేస్తున్నందుకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్ లభించింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్ ఈ సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై మెమొరాండం!

## న్యాయమైన కోర్కెలు తీర్చాలని విజ్ఞప్తి

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల, తిరుపతిలో వివిధ విభాగాలలో పలురకాలుగా విధులు నిర్వహిస్తున్న వేలాదిమంది శాశ్వత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగసంఘాల నాయకులు కోరుతున్నారు. న్యాయమైన కోర్కెలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తూ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి బుధవారం టిటిడి జనరల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.మునివెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, కోశాధికారి ఎల్‌ఎన్‌వి రవికుమార్, సభ్యులు వినతి పత్రం సమర్పించారు. టిటిడిలో అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అన్ని కేడర్‌లో రెండు సంవత్సరాల నుంచి పదోన్నతులు నిలిచిపోయాయని, దీన్ని త్వరితగతిన పరిశీలించి పదోన్నతులు కల్పించాలని, నగదు రహిత వైద్య సేవలకు స్విమ్స్ తరహాలో వెలుపల కార్పొరేట్ ఆస్పత్రులులోనూ ఓపిఇప్పించాలని, వైద్యం చేయించుకున్న ఉద్యోగులకు త్వరితగతిన రీఎంబర్స్‌మెంట్ ఇప్పించాలని, 3లక్షలు రూపా యలు ఉన్న నగదు రహిత వైద్యంను 5లక్షలకు పెంచాలని, తిరుపతిలో స్విమ్స్ ఆస్పత్రిగాక మరో రెండు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను టిటిడి యాజమాన్యం గుర్తించి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలని,తిరుమల తిరుపతిలో వసతి కల్పనవిభాగంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్‌లైన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సంవత్సరానికి 35రోజులు సిఎల్ ఇప్పించాలని, టిటిడిలో 1060ను అమెండ్‌మెంట్ చేయాలని పేర్కొన్నారు.

# అన్నారాంబాబు వ్యాఖ్యలు వందశాతం తప్పు

## -మంత్రి అంబటి అసహనం

**తిరుమల, మార్చి 29ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వెంకన్న దర్శనానికి అదనపు టిక్కెట్లు కావాలని టిటిడిని కోరితే ఇస్తారని,అంతేగానీ టిటిడిపై విమర్శలు చేయడం మంచిదికాదని వైసిపి ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు ఆ పార్టీ మంత్రి అంబటిరాంబాబు కౌంటర్ ఇచ్చారు. అన్నారాంబాబు ఎమ్మెల్యేగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇటీవల అన్నారాంబాబు టిటిడి తీరుపై వ్యాఖ్యలు చేయడం వందశాతం తప్పుఅని మంత్రి పేర్కొన్నారు. మంత్రి అంబటి రాంబాబు బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం కల్పించారు.

# ఏప్రిల్ 3నుంచి మలయప్ప వసంతోత్సవాలు

## 4న ఉదయం స్వర్ణరథం

## ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామికి రానున్న ఏప్రిల్3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంత మండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంత మండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతోకలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగు తారు. అనంతరంవసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు. ఈమూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహి స్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ధ ప్రకృతివనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేది స్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. ఇప్పటికే 300 రూపాయలు టిక్కెట్లను గృహస్థభక్తులకు టిటిడి జారీచేసింది.

# సాంకేతిక నైపుణ్యాలతో వ్యవసాయ రంగాభివృద్ధికి కృషి

## ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్‌రెడ్డి

**సచివాలయం, మార్చి29, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో సాంకేతిక, పరిశోధనాత్మకమైన నైపుణ్యా లను అందించేందుకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విద్యాలయం కృషి చేస్తుందని వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యా విధానానికి అందించే సహకారం ద్వారా ఇప్పటికే విశ్వవిద్యాలయంలో అన్ని రకాల పరిశోధనా కేంద్రాలు, సాంకేతిక వ్యవ సాయ పరికరాలు అత్యాధునిక మేలి రకం వంగడాల అభివృద్ధి చేస్తున్నామని తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలకు అవసరమైన విత్తనాలు, పరికాలు, ఎరువులు, పురుగుమందులు వాడకం సంబంధించి కూడా రైతులకు శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తూ వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పండించిన పంటలకు నిల్వ చేసే విధానాలపై కూడా పరిశోధనలు జరుగు తున్నాయని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గిడ్డంగుల నిర్మాణాలకు ప్రాంతాల వారీగా, జిల్లాల వారీగా నిధులు కేటాయించిందని తెలిపారు. పంటల దిగుబడి, నాణ్యత, మార్కెటింగ్ తదితర అంశాలపై వ్యవసాయం విశ్వవిద్యాలయం ద్వారా పలు దేశాల్లో పర్యటించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.



వ్యవసాయభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయ విద్యను అందిస్తూ శాస్త్ర వేత్తలకు పూర్తి సహకారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో పరిశోధనా, నైపుణ్యాభి వృద్ధికి సంబంధించిన పలు భవనాలను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్మించిందని అన్నారు. పొలంబడి ద్వారా రాష్ట్రంలోనిరైతాంగానికి పంటలు, పెట్టుబడులు, దిగుబడులు అమ్మకాలకు సంబంధించి అధికారులద్వారా శిక్షణ ఇస్తున్నా మన్నారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో దేశంలోనే ఎపి మందు ఉంటుందని దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉందని ఈ దిశగా శాస్త్ర సాంకేతిక, నైపుణ్య పరిశోధనలను, మెరుగు పరుచుకోవడంలో ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయం ముందుండేలాచర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

# మహావిష్ణువు ఏడవ అవతారమే 'శ్రీరాముడు'

## నేడు శ్రీరామనవమి



**తొట్టంబేడు, మార్చి 29 ప్రభాతవార్త:** శ్రీరామనవమి హిందూవులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12గంటల సమయంలో త్రేతాయుగంలో జన్మించాడు. ఈరోజునే ప్రతి ఒక్కరు శ్రీరామనవమి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం, రావణసంహారం తర్వాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమినాడే జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ మహాపర్వదినాన తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. రామయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ట మహాముని దశరథమహారాజుకు పుత్రకామేష్టి యాగం చేయమని సలహాఇచ్చాడు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వస్తాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఓపాత్రను దశరథుడికి ఇచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగభాగం మొదటిభార్య కౌసల్యకూ, రెండోసగ భాగం చిన్నభార్యయైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చాడు. కొద్దికాలానికే వారు ముగ్గురూ సంతాన భాగ్యానికి నోచుకున్నారు. చైత్రమాసం తొమ్మిదవరోజైన నవమినాడు, మధ్యాహ్నం కౌసల్య శ్రీరామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతునికి, సుమిత్ర లక్ష్మణ శత్రుఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన మహావిష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణున్ని అంతమొందించడానికి అవతరించిన వాడు శ్రీరాముడు.

**ఉత్సవ విశిష్టత**

శ్రీరామనవమి సందర్భంగా హిందువులు సాధారణంగా తమ ఇళ్ళలో చిన్న సీతారాముల విగ్రహాలను లేదా చిత్రపటాలను ఏర్పాటు చేసి విశేషపూజలు చేస్తారు. గ్రామాల్లో ఉన్న రామమందిరాల్లో ఉత్సవాలను తొమ్మిదిరోజుల పాటు అంగరంగ వైభంగా నిర్వహిస్తారు. వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాల్లో ముఖ్యంగా బెల్లం, మరియు మిరియాలు, కలిపి తయారుచేసే పానకం ప్రీతిపాత్రమైనది. ఉత్సవమూర్తుల ఊరేగింపు రోజు రంగునీళ్ల చల్లుకుంటూ ఉత్సవం సాగుతుంది.

"శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే!
సహస్ర నామతత్తుల్యం రామనామ వరాననే!"

ఈ శ్లోకం మూడుసార్లు స్మరించితే ఒక్క విష్ణు సహస్రనామ పారాయణ ఫలితమే కాదు, భక్తులకు శివసహస్రనామ ఫలితం కూడా లభిస్తుంది. దుష్టశిక్షణ, శిష్ట రక్షణార్థమై చైత్రశుద్ధ నవమినాడు ఐదు గ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్నకాలంలో పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు మహావిష్ణువే ఈభూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం "శ్రీరామనవమి" పండుగగా విశేషంగా జరుపుకుంటాం.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డును తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అక్కయ్యపాలెం జీఎల్ (12-04-23): PI90GOL3915508, 3900034, 3990232, 3965037, 3957149, 3914724, 3990029, 3836480 అమలాపురం (12-04-23): P5T2GOL3884615, 3978431, 3877843, 3933651, 3958939, 3850298 అనకపల్లి (12-04-23): P570GOL3901115, 3957605, 3957725, 3870771, 3964427, 3979919, 3901037 అనంత్‌పూర్ (12-04-23): P567GOL3941320, 3900555, 3965140, 3978976, 3941385, 3900500, 3902702, 3949517 చీరాల (12-04-23): P6R9GOL3854534, 3958251, 3849093, 3929011, 3839003, 3928269, 3898119, 3965223, 3838911, 3857854, 3914670, 3956793, 3877223, 3838734, 3965326, 3830706, 3991192, 3861782, 3861854, 3877116 కడప (12-04-23): P583GOL3967597, 3876802, 3934805, 3926979 ద్వారకానగర్ జీఎల్ (13-04-23): PI52GOL3973181, 3966978, 3990593, 3932982, 3981333 ఏలూరు (13-04-23): P566GOL3876958, 3933488, 3883865 గిద్దలూరు (13-04-23): PU35GOL3957185 గుడివాడ (13-04-23): P563GOL3862129, 3914953, 3932849, 3900328, 3862198, 3875312, 3972975, 3972918, 3862231 గూడూరు (13-04-23): P5N7GOL3929997, 3929906, 3908159, 3929857 గుంటూరు (13-04-23): P443GOL3907847, 3870475, 3831137, 3907970, 3907929, 3870567, 3990708, 3908180, 3972317, 3956198, 3967360, 3899108, 3899553, 3908279 హెచ్‌బి కాలోని జీఎల్ (13-04-23): PI58GOL3861334 జంగారెడ్డిగూడెం (13-04-23): PU29GOL3889627, 3881796, 3949409, 3949240, 3949345, 3871018, 3848212, 3949049, 3972576, 3830277, 3881746 కాకినాడ (14-04-23): P469GOL3914853, 3914837 కంచర పాలెం జీఎల్ (14-04-23): PI54GOL3849120, 3900108, 3863613 కాపీబంగ్లా (14-04-23): P6X9GOL3832652 కొత్తపేట గుంటూరు (14-04-23): P73FGOL3906196, 3831379, 3900060, 3944008, 3904812, 3900752, 3929765, 3901767, 3906459, 3855150, 3904992 కూర్మన్నపాలెం జీఎల్ (14-04-23): PI57GOL3862145, 3958072, 3934880, 3876682, 3876784, 3855520, 3857347, 3849004, 3927989, 3874513, 3905440, 3899007, 3848086, 3843675 కర్నూల్ (14-04-23): P482GOL3919675, 3907158, 3915634, 3912643, 3912648, 3878452, 3890939 మదనపల్లె (15-04-23): P6Q8GOL3926721, 3900666, 3881651 మధురవాడ జీఎల్ (15-04-23): PI93GOL3940733, 3909122 మార్కాపూర్ (15-04-23): PW03GOL3920345, 3948606, 3919671, 3890214, 3913925, 3890258, 3933772 ముర్రిపాలెం జీఎల్ (15-04-23): PI94GOL3837649 నంద్యాల్ (15-04-23): P4J5GOL3855240, 3855449, 3904455, 3830762 నరసారావుపేట (15-04-23): P6W7GOL3876126, 3990696, 3993876 నెల్లూర్ (17-04-23): P468GOL3864210, 3951234, 3952476, 3912459, 3912432, 3912454, 3952550, 3952632, 3885157, 3952571, 3899542, 3907653, 3864187, 3871161, 3909126, 3864116, 3949417, 3864041, 3909040, 3912457, 3885110, 3848217 నెల్లూరు జీఎల్ (17-04-23): PI9IGOL3935469, 3935600, 3863888, 3951582, 3951655, 3948373, 3884221, 3964348, 3877685, 3882694, 3950861, 3951743, 3871349, 3935556, 3935415, 3935489, 3844124, 3907262, 3979893, 3950942, 3951678, 3958949, 3907467, 3965215, 3913876, 3854307, 3890973, 3964256 కొత్త గాజువాక జీఎల్ (17-04-23): PI53GOL3922008, 3963668 Old పాత గాజువాక జీఎల్ (17-04-23): PB47GOL3842441, 3919606, 3837549, 3989823, 3989546, 3943096, 3836524 ఒంగోలె (17-04-23): P564GOL3943008, 3944715, 3843278, 3842359, 3957395, 3941985, 3967265, 3829816, 3952119, 3956475, 3942996 పాలకొల్లు (17-04-23): P6Y1GOL3913776 పెద్దవాల్తైర్ జీఎల్ (17-04-23): PI56GOL3877111, 3908536 పెందుర్తి జీఎల్ (17-04-23): PI92GOL3941096, 3868021, 3854802, 3959852, 3928024, 3837863, 3848317, 3901348, 3980155, 3863745, 3945223, 3956950, 3899221, 3956970, 3836890, 3972364, 3974239, 3948712, 3891436, 3848493 పిడుగురాళ్ళ (18-04-23): PT59GOL3867887 పిలేరు (18-04-23): P6U9GOL3985920, 3959935 రైల్వే కోడూరు (18-04-23): PW04GOL3951543, 3941955, 3948650, 3898655, 3971618, 3862939, 3971522, 3858083, 3958794, 3942085 రాజమండ్రి (18-04-23): P467GOL3901437, 3929099, 3864238, 3856472, 3957402, 3842517, 3849001, 3975155, 3941145, 3869231, 3957522, 3957558, 3945352, 3960208, 3942893, 3945280, 3957608, 3957330, 3899776 రాజంపేట్ (18-04-23): PT66GOL3956038 రవీంద్ర నగర్ జీఎల్ (18-04-23): PI95GOL3869739, 3932723, 3899262 రాయచోటి (18-04-23): P6Y3GOL3960544, 3900516, 3881972, 3933363, 3960510, 3959388, 3980749, 3942115, 3830741, 3912759, 3958240, 3980592, 3980690, 3831329, 3973829, 3830950, 3964236, 3964306, 3960588 శ్రీకాకుళం (19-04-23): P525GOL3830555, 3907878 శ్రీకాళహస్తి (19-04-23): PX96GOL3965233, 3971951, 3914375 శృంగవరపు కోట (19-04-23): P25WGOL3915159, 3958943, 3867575 సూళ్లూరుపేట (19-04-23): PT47GOL3890423, 3922941, 3981981, 3897243, 3836644, 3914634, 3862375, 3871454 తాడేపల్లిగూడెం (19-04-23): P6I5GOL3897378 తాడిపత్రి (19-04-23): P6F5GOL3982120, 3966462, 3916662, 3978748, 3982964, 3964097, 3966620, 3916589, 3966283, 3966172 తణుకు (19-04-23): P6I4GOL3981836, 3980591, 3897439, 3966127, 3966240, 3844317, 3956831, 3981720, 3845505, 3966019, 3951172, 3982303, 3956667 తెనాలి (19-04-23): P5L0GOL3829448, 3966879, 3904571, 3979307 తిరుపతి (19-04-23): P442GOL3957526, 3980747, 3974640, 3974757, 3935662, 3971456, 3978428, 3967111, 3926366, 3963991, 3981550, 3888561, 3973861, 3854993, 3989575, 3899353, 3963964, 3971932, 3982533, 3972037, 3982702, 3973721, 3973563, 3963439, 3899583 తుని (19-04 23): P6I3GOL3844738, 3844866 విజయవాడ (19-04-23): P409GOL3935046, 3898160, 3967104, 3959384, 3855009, 3855064, 3904629, 3967037, 3991794, 3928747, 3970910, 3967349, 3949634, 3904621, 3966781, 3935136, 3850190, 3971023, 3935003, 3913115 విజయవాడ అడిషనల్ (19-04-23): PA76GOL3889252, 3913885, 3933006 వైజాగ్ (20-04-23): P408GOL3849360, 3927776, 3922417, 3925880, 3906289, 3925668, 3920909, 3928426, 3890405, 3877398, 3877546, 3908885, 3889546, 3920008, 3884343, 3908729, 3870508, 3843755, 3928531, 3850381, 3908493, 3959103, 3925914, 3963459, 3980569, 3908328, 3923332, 3909236, 3905102, 3899793, 3908414, 3850582, 3908366, 3909117, 3832453, 3908432, 3908721, 3925959, 3916550, 3908574, 3991890, 3831444, 3905268, 3944190, 3926045, 3923429 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (20-04-23): PB91GOL3985237, 3849852, 3993013, 3854236, 3974379 విజయనగరం (20-04-23): P470GOL3924587, 3978936, 3885548, 3933237, 3971797, 3857996, 3863433, 3932839, 3898970, 3919578, 3957168, 3899410, 3898616, 3959586, 3971519, 3924659, 3960849, 3960917, 3960964, 3933095, 3917055

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


లక్షలమైళ్ల దూరంలో ఉన్న సూర్యుడు, భూమి మీద ఉన్న పద్మాన్ని వికసింప చేసినట్లు, ఉత్తముడి ప్రవర్తన మనల్ని ప్రభావితం చేస్తుంది.

-రుషిప్రోక్తం

# అడుగంటుతున్న భూగర్భజలాలు!


జలం జీవనాధారం. నీరు ఎక్కడుంటే అక్కడ జీవంఉంటుంది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యం, ప్రకృతి సహాయనిరాకరణతోడు కావడంతో దేశంలో కోట్లాది మంది ప్రజలు మంచినీటికి పడరాని పాట్లుపడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. దేశవ్యాప్తంగా ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్య అంతకంతకు పెరిగిపోతున్నది. దాదాపు ముప్పైఆరు రోగాలకు కేవలం జలకాలుష్యమే కారణమని డాక్టర్లు చెబుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా, అవి సాధించాం, ఇవి సాధించాం అని గొప్పలు చెప్పుకుంటున్నా ఇప్పటికీ దేశప్రజలందరికీ కనీసం అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దుర్భర దురదృష్టపరిస్థితుల్లో ఉన్నాం. అలాగని మంచినీటికోసం ఖర్చు చేయడం లేదని చెప్పడం లేదు. ఇప్పటివరకు లక్షలాది కోట్లువెచ్చించి ఉండవచ్చు. వెచ్చిస్తూనే ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది అధికారులు నిర్విరామంగా పనిచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. కానీ వ్యయం చేస్తున్నఆ నిధులు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయి? ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. స్వచ్ఛమైన మంచినీటి కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నట్లు అధికార లెక్కలు వెల్లడిస్తున్నా సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తున్నదే తప్ప తగ్గడం లేదు. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన ప్రాంతాల్లో కూడా స్వచ్ఛమైన నీరు లభ్యత అనుమానంగా మారింది. మరోకపక్క అధికార యంత్రాంగం నిర్లక్ష్యాన్ని, చేతకానితనాన్ని ఉపయోగించుకుంటూ మంచినీటి వ్యాపారాన్ని ఊహాకందని రీతిలో పెంచుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్ల రూపాయల ఈ మంచినీటి వ్యాపారం జరుగుతుందో అంచనాకు అందదు. ఈవ్యాపారం పట్టణాల్లోనే కాదు మండలాలకు చేరుకొని అక్కడనుండి శివారు పల్లెలకు, గిరిజన తండాలకు కూడావ్యాపించింది. దేశవ్యాప్తంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా యేటా దాదాపు 230పైగా ఘనపుకిలోమీటర్ల మేర భూగర్భజలాలు వినియోగిస్తున్నట్లు అధికార అంచనాలే వెల్లడిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ బోర్లు వేస్తున్నారు. ఎలాంటి నియంత్రణ లేకుండా భూగర్భజలాల వినియోగం పెరిగిపోతున్నది. దేశంలో మొత్తం 6572 భూగర్భజలాల బ్లాకులుండగా వాటిలో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. ఒక దశాబ్దకాలంలో దేశంలో భూగర్భజలాల వినియోగం మూడింతలు పెరిగాయి. పంజాబ్‌లో డెబ్బైఐదుశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటక, తమిళనాడుల్లో దాదాపు నలభైశాతం భూగర్భజలాలు వాడుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజల వినియోగం పెరిగిపోతున్నది. అయితే ఈ జలాల్లో 85శాతం వ్యవసాయానికి, 15శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దేశరాజధాని ఢిల్లీ, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో యేటా అరవై లక్షల కోట్లలీటర్లనీరు భూగర్భజలాలు వాడుకుంటున్నారు. అయితే దేశంలో లభ్యమవుతున్న భూగర్భజలాల్లో సగానికిపైగా తాగుయోగ్యమైనవే కావని కేంద్రం గతంలో అంగీకరించింది. పార్లమెంటులో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ దేశంలోని 254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము, 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34జిల్లాల్లో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు కనుగొన్నారు. అడుగంటుతున్న భూగర్భజలాలు పలు దుష్పరిణామాలకు కారణమవుతున్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి ప్రజల్లో అవగాహనలోప కారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నదని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. అయితే భూగర్భజలాల వినియోగానికి తగినట్లుగా భర్తీచేసే కార్యక్రమం అంతంతమాత్రంగానే జరుగుతున్నది. యేటా 35ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలు రీఛార్జ్ చేయడమే లక్ష్యంగా ఒకటిన్నర దశాబ్దం క్రితం రూపొందించిన బృహత్‌పథకం కాగితాల్లోనే మిగిలిపోయింది. నీటి మట్టాలులోతుకు వెళ్లేకొద్దీ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టం 16 మీటర్ల వరకు చేరుకున్నది. ఇది మరింత లోతుకుపడిపోయే అవకాశాలున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లోతుకు వెళ్లేకొద్దీ ఫ్లోరైడ్, స్టానియం తదితర రకాలు కలిసిన కలుషిత జలాలు లభ్యమవుతాయని వారంటున్నారు. ఆ నీరు తాగరాదని శాస్త్రజ్ఞులు స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనిప్రకాశం, గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం తదితర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో స్టానియంతోపాటు సిలికాన్ కూడా మంచినీటిలో ఉన్నట్లు వెల్లడయింది. మొత్తంమీద రసాయనికాలతో కూడిన జలాలుతాగి లక్షలాదిమంది వివిధ రోగాలబారిన పడుతున్నట్లు అనేకఅధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధికిగురై వేలాదిమంది మంచంపడుతుండగా కొందరు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. ఇక ఫ్లోరైడ్ బాధితులగురించి చెప్పక్కర్లేదు. కాళ్లు, చేతులు వంకర, నడుము వంగిపోయి అంగవికలురుగా మారుతున్నారు. మొత్తంమీద వస్తున్న రోగాల్లో ఇరవైశాతం పైగా జలకాలుష్యంవల్లనే సోకుతున్నాయనేది వెల్లడైంది. రాను రాను పరిస్థితిమరింత తీవ్రరూపందాల్చి ఈ జలకాలుష్యం మానవ జీవనాన్ని కాటువేస్తుందనే భయాందోళనలువ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. తాగునీటికే కాదు కోట్లాది ఎకరాలకు సరిపోయే వేలాదిటిఎంసిల సాగునీరుయేటా సముద్రం పాలవుతున్నది. పాలకులు ఆకోణంలో ఆలోచించి గుక్కెడుస్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

విధానం అమలు కోసం యంత్రాంగం ఉంటుంది కాని, యంత్రాంగం కోసం విధానం ఉండదు.



లెనిన్

ఏ పాలనా విధానమైతే ప్రజల నిత్యజీవితంలో అతి తక్కువగా జోక్యం చేసుకుంటుందో అదే ఉత్తమ ప్రభుత్వం.



జెరిమి బెంథామ్

## ప్రజావాక్కు



### ఆర్థిక భారంగా గ్యాస్ ధరలు

ప్రస్తుత రోజుల్లో పెరిగిన నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పూర్వకాలంలో కట్టెలపొయ్యిపై వంటలు చేసుకునే రోజులు మళ్లీ పునరావృతం కానున్నాయి. గృహిణులు వంట చేయడంకోసం ఉపయోగించే వంట గ్యాస్ ధరలు గతంలో 2014కు ముందు ధరలు నేటి ధరలకు డబుల్ కాదు, త్రిబుల్ రేట్లుపెరిగినాయి. కేంద్రప్రభుత్వం గత 8సంవత్సరాల కాలంలో 13 విడతలుగా గ్యాస్ రేట్లు పెంచుతూనేపోతుంది. కానీ తగ్గించడం లేదు. 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరనేడు 1155రూపాయలకు చేరింది. అదే వ్యాపార రంగాలలోహోటల్స్ ఇతరవినియోగదారులకు 2014లో 752 రూపాయలకు లభించిన గ్యాస్ సిలిండర్ ధర నేడు 2325 రూపాయలుగా చేరింది. దీనితో కుటుంబ భారం, బాధ్యతలను నిర్వహిస్తున్న నిర్వాహకులైన కుటుంబ పెద్దలకు మరింత ఆర్థికభారంగా మారింది. కూడు లేనిదే పూట గడవని పరిస్థితి. నెలవారి కుటుంబ ఆదాయ వ్యాయాల్లో ఎక్కువ శాతం గ్యాస్ ధరలకు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో ఉన్న కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం గ్యాస్ ధరలు తగ్గించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### చంద్రబాబుకి మీరు అండగా ఉన్నారా?

రాహుల్‌గాంధీ విషయంలో చంద్రబాబు స్పందించాలని సీనియర్ కాంగ్రెస్ నేత కెవిపి రామచంద్రరావు కోరుతున్నారు. ఆయన అలా కోరడంలో తప్పులేదు. మరి రాష్ట్ర శాసనసభలో చంద్రబాబుపై అధికారపక్షం దుర్మార్గంగా ప్రవర్తిస్తే ఈ కెవిపి గారు స్పందించలేదే? రాష్ట్రంలో కేంద్రంలో కంటే అప్రజాస్వామిక పాలన కొనసాగుతుంటే కెవిపిగారికి కనపడడం లేదా? ప్రేరాత్మకారణంగా మాట్లాడలేకపోతున్నారా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

చాలా ప్రాంతాల్లో చారిత్రక కట్టడాలు ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. చారిత్రక కట్టడాలను సంరక్షించి, వాటిని సందర్శకులు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దితే వాటికి పర్యాటక శోభ వస్తుంది. అలాగేసందర్శకులు రావడంవల్ల ప్రభుత్వానికిఆదాయం కూడా వస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యపు ధోరణి వదిలి చారిత్రక కట్టడాలను సంరక్షించుటకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. చారిత్రక కట్టడాలు మరుగునపడకుండా సంరక్షిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

### సంక్షేమ పథకాల మాటేమిటి?

రాష్ట్రంలో గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తాము తెలుగు దేశంపార్టీకి ఓటువేస్తామంటే, అధికారపార్టీ నేతలు తెలుగుదేశం పార్టీకి ఓటేస్తే సంక్షేమ పథకాలుఆగిపోతాయని బెదిరిస్తున్నారు. అయితే గత ప్రభుత్వంలో అమలు పరిచిన అనేక సంక్షేమ పథకాలను వైకాపాప్రభుత్వం రద్దుచేసిన వైనం ప్రజలకు తెలియనిదికాదు. అన్ని క్యాంటీన్లు, రంజాన్‌తోపాటు, క్రిస్మస్, సంక్రాంతి పండుగ కానుక పథకం రద్దు చేశారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలకు రకరకాల ఆంక్షలు పెట్టి భారీగా కోతపెట్టారు. పాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు జరగలేదు. అంతేకాకుండా వైకాపా ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరిపై పన్నుల భారం భారీగా పెంచారు. రోడ్ల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా గాలికి వదిలేశారు. ముఖ్యమంత్రి సభలకు ఎంతోప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నేటి విద్యార్థి

పరీక్షలకోసం ఎలాచదవాలి, చదివింది ఎలా గుర్తుపెట్టుకోవాలి, పరీక్ష హాల్లోకి వెళ్లాక ఏంచేయాలి. ఏంచేస్తే పరీక్ష బాగా రాయగలుగుతాం, ఇంకాఅనేక విషయాలపై విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఎన్నోసంస్థలు ఉన్నాయి. వాటి ద్వారా వారికి విలువైనసూచనలు, సలహాలు అందుతుంటాయి. ప్రధాని నరేంద్ర మోడీకూడా విద్యార్థుల కోసంపరీక్షాపే చర్చ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు ఎదురయ్యే ఒత్తిళ్లు, వేధింపుల గురించి తెలుసుకుంటూ వాటి నుంచి ఎలా బయటపడాలో చెబుతుంటారు. మంచి చదువుతో ఉన్నత స్థితికి చేరుకుని జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచిస్తుంటారు. అయితే ఇవన్నీ చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టే అవుతున్నాయి. నేటి విద్యార్థులు చిన్న విషయాలను కూడా సీరియస్‌గా తీసుకుంటున్నారు. తమ జీవితాలను అర్థాంతరంగా ముగించుకుంటున్నారు.

-విరాగి, హైదరాబాద్

### పరిహారం ఏది?

రాష్ట్రంలో పిడుగుపాట్లకు అనేక మంది గ్రామీణ పేదలు ప్రాణాలుకోల్పోతున్నారు. గతంలో ముందస్తు హెచ్చరికలు ఉండేవి. ప్రస్తుతం అటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నష్టపోయిన వారి కుటుంబాలకు కనీసం ఆర్థిక సాయం కూడా అందించకపోవడం శోచనీయం. పాలకుల్లో మానవతా కోణం ఏలకపోవడం దురదృష్టకరం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇ-ఓటింగ్ సురక్షితమేనా?

**ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు.**



తండ ప్రభాకర్ గౌడ్

ఇంటర్నెట్ యుగంలో ఇంటి నుండే సమస్తాన్ని చక్కబెడుతున్న ప్రజలు కరోనా పుణ్యమా అని ఆన్‌లైన్ వినియోగాన్ని సులభంగా ఔపోసన పడుతున్నారు. సోషల్ మీడియాలో సందేశాలు పంపడం, యుపిఐ, నెట్ బ్యాంకింగ్ వినియోగం, ఆన్‌లైన్ కొనుగోలు, చెల్లింపులు, ఉద్యోగ, పోటీపరీక్షల దరఖాస్తులు నింపడం తదితర ఆన్‌లైన్ సేవల వినియోగంలో బాలల నుండి పెద్దల వరకు అందరు నైపుణ్యం సంపాదిస్తున్నారు. మరోవైపు ప్రతీరంగంలో టెక్నాలజీ వినియోగం పెరిగి కృత్రిమ మేధా, మిషీన్ లెర్నింగ్ రోబోటిక్స్, బ్లాక్‌చెయిన్, క్రిప్టోకరెన్సీ, డిజిటల్ రూపీ దిశగా దేశం అడుగులేస్తున్నా, చంద్రయాన్, మంగళ్‌యాన్ మిషన్‌లు పంపుతున్న నేటి ఆధునిక కాలంలో కూడా ఇంకా కాలంచెల్లిన పేపర్ బ్యాలెట్, ఇవిఎంలను ఎన్నికలలో వినియోగిస్తున్న విధానం విమర్శలకు దారి తీస్తున్నది. రాజకీయ పార్టీల సంప్రదాయం ఆలోచనా విధానాన్ని సమర్థిస్తున్నట్లుగా భారత ఎన్నికల సంఘం ఎలక్ట్రానిక్ ఓటింగ్ లేదా ఇంటర్నెట్ ఓటింగ్ ప్రవేశపెట్టడంలో నిష్క్రియాపరంగా వ్యవహరిస్తున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక తిరుగులేని ఆయుధం. ప్రాచీన గ్రీసులో 'ఒస్ట్రాకా' అనే విరిగిన కుండ పెంకల మీద పేర్లు రాసి ప్రజలు ఓటు వేసి ప్రతినిధులను ఎంపిక చేసేవారు. ఇటలీలోని వెనిస్‌లో బ్యాలెట్ అనే నలుపు, తెలుపు బంతుల ద్వారా పాలకులను ఎన్నుకునేవారు. సా.శ.920 నాటికి తమిళనాడులో గ్రామ అసెంబ్లీ ఎన్నికలలో 'తాటి ఆకుల'పై పేర్లురాసి కుండలో వేసి ఎన్నుకునే పద్ధతి ఉండేది. ఆధునిక కాలంలోని 167 ప్రజాస్వామ్య మిగిలిన 147 దేశాలలో పేపర్ బ్యాలెట్‌లను వినియోగిస్తున్నారు. ఇవిఎంలను 1982 కేరళలోని ఉత్తర పరవూరు నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగాను, 2003లో అన్ని రాష్ట్రాల ఎన్నికలు, 2004లో లోక్‌సభ ఎన్నికలలో పూర్తిగా ఉపయోగించారు. 2019లో జరిగిన 17వ సాధారణ ఎన్నికలలో 912 మిలియన్ల ఓటర్లలో 67శాతం మంది ఓటర్లే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఇంకా 33శాతం ఓటర్లు ఓటింగ్ ప్రక్రియ పట్ల నిరాసక్తంగా ఉన్నారు. వీరి గైర్హాజరుకు అనేక కారణాలు ఉండవచ్చు. అనారోగ్యం, చేసే పని, పేదరికం, వృద్ధాప్యం, వలసలు, ఆసక్తి లేకపోవడం పోటీలో ఉన్న అభ్యర్థులు నచ్చకపోవటం, రవాణా సదుపాయం లేకపోవడం, గంటల తరబడి క్యూలో నిలబడే ఓపిక లేకపోవడం ఆన్‌లైన్ ఓటింగ్ సదుపాయం, నిర్బంధ ఓటింగ్ లేకపోవడం కూడా కారణం కావచ్చు. ముఖ్యంగా యువత, మధ్య, ఉన్నత తరగతి విద్యావంతులు, ఓటింగ్‌కు దూరంగా ఉంటున్నారు. అందువల్ల వీరిని ప్రభుత్వ నిర్మాణంలో భాగస్వాములను చేయాలంటే ఉన్న చోటునే ఓటు వేసే ఆన్‌లైన్ విధానం అత్యుత్తమమని చెప్పవచ్చు. ఆన్‌లైన్ ఈ ఓటింగ్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చి 14 దేశాలలో అమలవుతోంది. ఇదిఒక సమర్థవంతమైన ఓటింగ్




విధానం. తమ మొబైల్ లేదా డెస్క్‌టాప్ కంప్యూటర్ ద్వారా ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేసుకుని యూజర్ ఐడి, పాస్‌వర్డ్ ద్వారా ఓటు వేయవచ్చు. ఈ వెబ్ ఆధారిత ఓటింగ్ భద్రత, ఖచ్చితత్వం, సమగ్రత, వేగం, గోప్యత ఆడిటబులిటి, ఆక్సెసబిలిటి, తక్కువ ఖర్చు, పర్యావరణ అనుకూలమైంది. మన ఫోన్‌కు వచ్చిన ఎస్ఎమ్ఎస్ లింక్ లేదా ఈ మెయిల్ లింక్‌ను క్లిక్ చేసి నేరుగా ఇంటి నుండే ఓటు వేయవచ్చు. ఓటింగ్ డేకు ముందు వారం రోజుల నుండే ఓటు వేయవచ్చు. ఎన్నిసార్లు అయినా ప్రాధాన్యత మార్చుకోవచ్చు. చివరకు ఓటింగ్ రోజు వీలైతే పోలింగ్ బూత్‌కు వెళ్లి ప్రత్యక్షంగా ఓటు వేయవచ్చు. అప్పుడు ఆన్‌లైన్ ద్వారా వేసిన ఓటు తొలగిపోతుంది. మన ఓటు సరైన అభ్యర్థికి పడిందా లేదా స్క్రీన్‌పై వెరిఫై చేసుకుని ప్రింట్ తీసుకోవచ్చు. 2021 అక్టోబర్‌లో ఖమ్మంలో నిర్వహించిన డ్రైరన్ ఓటింగ్‌లో ఇ-ఓటు యాప్ ద్వారా ఆధార్ మ్యాచింగ్, ఓటరును గుర్తించడం, ఇపిఐసి డేటా బేస్‌తో మ్యాచింగ్‌తో సొంతఫోన్ ఐడినెంబర్ ఆధారంగా ఓటువేసేలా చూశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని 2007 నుండి సమర్థవంతంగా ఉపయోగిస్తున్న దేశం ఎస్తోనియా 2007లో 30,275 మంది అనగా మొత్తం దేశ ఓటర్లలో 3.4 శాతం ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు చేయగా 2011లో 1,40,846 మంది (24.3శాతం), 2015లో 1,76,491 (30.5శాతం) 2019లో 2,47,232 (43.8శాతం) ఈ దేశంలో ఆన్‌లైన్ ఓటు వేశారు. యూరోపియన్ యూనియన్ పార్లమెంటు ఎన్నికలు కెనడా మున్సిపల్ ఎన్నికలు, యుఎస్ఎ, ఫ్రాన్స్‌లలో పార్టీ అభ్యర్థుల ఎంపిక ఎన్నికలు ఈ పద్ధతిలో జరుగుతున్నాయి. ఇ-ఓటింగ్ విధానంలోని భద్రతను చాలామంది ప్రశ్నిస్తున్నారు. పెగాసస్ లాంటి స్పై సాఫ్ట్‌వేర్లు, హ్యాకర్లు, ఆన్‌లైన్ మోసాలు, పెరిగిన నేటి కాలంలో సర్వర్‌ల్లో మాల్‌వేర్‌ను చొప్పించి ఓటును మార్చవచ్చునని, మొత్తం ఫలితాల డేటాను తారుమారు చేయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఓటు ప్రసారం లేని ఇవిఎంలను నమ్మక యుకె, జర్మనీ తదితర దేశాలు నిలిపివేశాయి. అందువల్ల ట్యాంపరింగ్‌కు అవకాశం ఉండే ఇంటర్నెట్ ఓటింగ్‌ను నమ్మలేమని కొందరు వాదిస్తున్నారు. పైగా అధిక ఖర్చు, ఎక్కువ సర్వర్లు, స్మార్ట్‌ఫోన్ లేనివారు ఉపయోగించుకోలేకపోవడం వల్ల డిజిటల్ డివైడ్ పెరిగే అవకాశం, హ్యాకింగ్‌ను గుర్తించలేకపోవడం, తదితర కారణాల వల్ల ఈ విధానం సురక్షితం కాదని కొందరు వాదిస్తున్నారు. నూతన టెక్నాలజీని వినియోగించే క్రమంలో అపోహలు, ఇబ్బందులు రావడం సహజమే. ఇవిఎం సమస్యనధిగమించడానికి వివిప్యాట్‌లనమర్చినట్లుగా సమర్థవంతమైన బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, హ్యాకింగ్‌కు ఆస్కారం లేని బ్యాంకింగ్ సాఫ్ట్‌వేర్‌లను వాడటం ద్వారా ఓటును సురక్షితంగా ప్రసారం చేసి భద్రపరచవచ్చు. కార్పొరేట్ కంపెనీలు ఈ-ఓటింగ్ ద్వారా షేర్ హోల్డర్ల అనుమతి తీసుకోవడం ఎప్పటి నుండోఉంది. అందువల్ల 2024 సాధారణ ఎన్నికల్లో ప్రయోగాత్మకంగా సర్వీసు ఓటర్లు విదేశాల్లో ఉన్న ఓటర్లు, వికలాంగులు, వృద్ధులు, డ్యూటీలో ఉండే ఉద్యోగులకు ఇ-ఓటింగ్ అవకాశం కల్పించాలి. ఫలితాలను పరిశీలించి తదుపరి రాష్ట్రాల ఎన్నికలలో ఆన్‌లైన్ ఓటింగ్ అమలు చేయాలి. మానవ జీవన విధానంలో అన్ని పార్శ్వాలలో వాడుతున్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటింగ్‌లో ఎందుకు వాడకూడదు. ●

# న్యాయం-నైతికత సమతూకంలో ఉండవు!



రావులపాటి సీతారాంరావు

'పప్పు' అని రాజకీయులూ, ఛానెళ్లు సరదాగానో, రాజకీయంగానో ఒక వ్యక్తిని పేరుతోసహా బహిర్గతం చేస్తూ ఎగతాళి చేసినా, గల్లీ గల్లీమే చోర్ హై అన్న నినాదంతో 'రాజీవ్ గాంధీ చోర్ హై' అని బోఫోర్స్ కుంభకోణం తర్వాత ఎన్నో సంవత్సరాలు పరువు నడిబజార్లో తీసి ఉతికిపాతరేసినా, ఇన్ని సంవత్సరాలూ ఎవరూ పట్టించుకోకపోవడం ఈ దేశ రాజకీయ విజ్ఞతకూ, పరిపక్వతకూ (ప్రజాస్వామ్యంలో సహనమే కావల్సింది అని అనుకోవడం వల్ల) గీటురాళ్లుగా, బాధితులు కాకపోయినా, విజ్ఞులు, మేధావులూ భావించారు. నైతికత చట్టపరిధిలో ఈ అంశాలు వస్తాయా రావా అని ఎవరూ ఆలోచించలేదు. 2013 సంవత్సరంలో నేరపూరిత పరువు నష్టం (క్రిమినల్ డిఫేమేషన్) సెక్షను కింద ఏ శిక్ష విధించాలన్నా చట్టం కానీ, ఉన్నత న్యాయవ్యవస్థ విశ్లేషణలు కానీ, రాహుల్‌గాంధీ లాంటి అపరిపక్వ రాజకీయ నాయకుడు, మూడు నెలలు ఆ చట్టంలోని శిక్షల అమలుకు వ్యవధి ఇవ్వాలన్న ఆర్డినెన్సు కాగితాలను చింపిపారేస్తే 'జోక్'గా తీసుకొని చట్టం చట్రంలో ప్రతిదీ ఇమిడ్చేముందు, కాస్తఆలోచన అవసరం సుమా అనే అనుకున్నారు. ఎన్నికల ప్రచార సందర్భంలో మాట పొదుపులేని వ్యక్తులను ఈ చట్టం ద్వారా కోలుకోలేని దెబ్బతీయొచ్చని ఎవరూ అనుకోలేదు కూడా. ఆ అందరి దొంగల పేర్లలో మోడీ ఎందుకుండబ్బా అన్నమాట చట్టపరిధిలోని పరువు నష్టం కేసుల్లో నేరంగా పరిగణించబడ్డ సెక్షన్ల కింద వస్తుంది కాబట్టి ఉన్నత న్యాయస్థానం అలాంటి శిక్షపడ్డ రాజకీయ నాయకులు శాసనాలు చేసే సభల్లో సభ్యులవుతే వెంటనే చట్టసభ నుంచి బహిష్కరణకు అర్హులు అని స్పష్టమైన విశ్లేషణ ద్వారా తీర్పు ఇవ్వటంతో ఎప్పుడో ఎలక్షన్ల ప్రచారంలో నోరుజారిన రాహుల్‌కు అత్యవసరంగా ఆ తీర్పు వర్తించబడింది. చట్టాన్ని పాటించే ఎవరైనా ఈ చర్యను తప్పుపట్టలేరు. తప్పు పట్టకూడదు కూడా! రాహుల్ గాంధీ అప్పీలుకు వెళ్లకుండా, స్టే తెచ్చుకోకుండా ఉంటే రెండేళ్ల జైలు శిక్షతోపాటు ఎనిమిదేళ్లు చట్టసభల్లో ప్రవేశర్హత కోల్పోయినట్లే! ఇలాంటి శిక్షలు ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రశ్నల మాటఅటుంచి న్యాయపరమైన ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఐపిసిలోని 499 సెక్షను ప్రకారం పరువు కోల్పోయిన వారు గుర్తించబడాలి. వ్యక్తిపరంగా గుర్తింపబడ్డా ఎంతవరకు కేసు వేసిన వ్యక్తి ఆ మాటల ద్వారా వ్యక్తిగతంగా హానీ, పరువు నష్టం తనకు కలిగిందో స్పష్టంగా నిరూపించుకోవాలి. ఆ స్పష్టమైన అవగాహన కోర్టు తీర్పులో ఉటంకించిందో లేదో ఇంకా బయటకు రాలేదు. కేసు నమోదు చేసిన బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ కూడా ఈ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇది ప్రైవేట్ కేసు కూడా. గవర్నమెంటుకు ఏమీ సంబంధం లేదు. కానీ చట్టపరిధిలో ఉన్న అంశం కాబట్టి లోక్‌సభస్పీకర్ సత్వర నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా తీసుకోకూడదని ఎవరూ తప్పుపట్టే ఆస్కారం లేదు కూడా. రాజకీయ వ్యంగ్యాస్త్రాలూ, శృతిమించిన తిట్లూ, వ్యక్తిగత దూషణలను నిత్యం అనుభవిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో రాహుల్‌కు పడ్డ రెండేళ్ల శిక్ష ఎన్నో ఆలోచనలను రేకెత్తిస్తున్నది. ఇంతపెద్ద శిక్ష 2013లోనే కోర్టు తీర్పుగా వెలువడినట్లయితే ఇప్పుడు వెల్లువలా వస్తున్న విమర్శల ధోరణి అప్పుడు ఉండకపోయేదేమో! రాహుల్ పాద యాత్ర తర్వాత పార్లమెంటులో అదానీ విషయం ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో, దాదాపు ఎన్నికల ముందు రాహుల్ పప్పును కఠినాకృతిగా మార్చి వ్యవహరిస్తున్నారనే రాజకీయ వాదనలు ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నప్పుడు సమంజసమా అని నైతికతను 'బెరా మీటర్'గా భావించి కొలుస్తున్నప్పుడు సహజం గానే ఈ అంశం ప్రాచుర్యతను రోజురోజుకూ సమకూర్చుకుం టున్నది. జడ్జిమెంట్ న్యాయాన్యాయాలు ప్రస్తుతం విశ్లేషించడం సమంజసం కాదేమో! శిక్షా కాలం కూడా హెచ్చుగా ఉందన్న వాదన కూడా వినబడుతున్నది. ప్రస్తుతం స్టే తెచ్చుకుంటేనే రాహుల్‌కు రాజకీయంగా ఎక్కువ హాని జరగదు. శిక్షాకాలంపై స్టే వస్తేనే రాహుల్‌కు ఉపయోగకారిగా ఉంటుంది. అవినీతి లాంటి నేరాల్లో రాజకీయాలు నేరమయినప్పుడు శిక్షలు పడితేనే ప్రజాస్వామ్యపాలన కుదుటపడే అవకాశం ఉంది. అంతేగాని ఇలాంటి ఒకటి, అరా పరువునష్టం కేసుల్లో శిక్షలు రాజకీయ జీవితాలకు తెరవేస్తాయే తప్ప ఎంతవరకు అసలు సమస్యలకు చరమగీతం పాడగలవు. ఏకుగా లెక్కింపబడ్డ నాయకుడు మేకుగా మారి మొదటికే మోసం తెస్తాడేమోనన్న భయంతో ఈ పరిణామం సంభవించిందా అన్న ఆలోచన కూడా కొందరిలో ఉంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో నేరపూరిత పరువు నష్టం కేసులు మితిమీరితే భావస్వాతంత్య్ర ప్రకటనలు గానీ, స్వేచ్ఛాపూరిత విమర్శలు కానీ కనుమరగయ్యే అవకాశం ఉంది. నైతికతా, న్యాయమూ కొలవడానికి ఒకే తూనికరాళ్లను ఉపయోగించడం కష్టం. చట్టపరిధులూ నైతిక విలువలూ సమంగా గిరిగీసి నట్లు ఎప్పుడూఉండవు. చట్టం, ధర్మంకోసం సమాజానికి కంచెగా ఏర్పర్చబడింది. న్యాయం పేరుతో ధర్మాన్ని అధిగమించే కంచె ఏర్పరుస్తే నట్లు బిగించిన మనిషి రూపం రోబోలా వ్యవహరించే ప్రమాదం ఉంది. ●



రాహుల్‌గాంధీ

# చైనా రహస్యసమాచార సేకరణను అడ్డుకోవాలి!

డాక్టర్ కె.ఆసయ్య, ఐఐఎస్

చైనా తన సాంకేతిక సమాచార ఆధిపత్యంలో భాగంగా నూతన పద్ధతులైన బెలూన్లు, ప్రత్యేక విమానాలు, ఓడలు ఆయా ప్రదేశాలలో నిలిపి అణుఇంధన, ఆయుధాలు, పరికరాలను సేకరించడానికి ప్రయత్నించుతుంది. ఫిబ్రవరిలో అమెరికా పసిఫిక్ సముద్రాలలోని సమాచార సేకరణ కోసం బలమైన బెలూన్లను పంపగా వాటిని అమెరికా సరిహద్దులలో కూల్చివేసింది. అదే రీతిలో గతవారంలో కెనడా భూభాగంపై సంచరించుతున్న బెలూన్స్ కూడా అమెరికాలోని నాసా శాస్త్రవేత్తలు కూల్చివేశారు. అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ వారి వద్దనున్న మిస్సైళ్లు, అణు ఆయుధ పరికరాలను సేకరించి తన ఆధిపత్యాన్ని కూడా ఛాలెంజ్ చేయడానికి ప్రయత్నించుతున్నది. దక్షిణ పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో చైనా తనఆధిపత్యాన్ని నెలకొల్పుటకు ప్రయత్నించడమేకాక తైవాన్, మంగోలియా, సెంట్‌విలియం ఐలాండ్, హాంకాంగ్ కూడా తనదేనని చైనా వాదించడంలో అమెరికా డ్రోనులను ఉపయోగించి ఉపగ్రహసహాయం ద్వారా చైనా కార్యకలాపాలను నియంత్రించింది. నియంత్రిస్తుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో చైనా రష్యాకు మద్దతునిస్తూ రష్యా ఆయుధాలను సరఫరా చేయుచు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆగకుండా ప్రోత్సహిస్తుందని అమెరికా చైనాను అనుమానిస్తుంది. అమెరికాను అధిగమించి చైనా తన ఆధిపత్యాన్ని సాంకేతిక రంగాలలో తనకంటూ ఒక గుర్తింపు కోసం ఆరాటపడుతుంది. ఈ నేపథ్యంలో అమెరికా నియంత్రణలోనున్న ఆసియా, ఆగ్నేసియా దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా భద్రతను కూడా చైనా ప్రశ్నించుతుంది. దక్షిణాసియా దేశాలలో శ్రీలంక తీర ప్రాంతంలో చైనా అత్యధిక అధునాతన సామాగ్రి కలిగిన పరిశోధన నౌకను నిలిపి మొత్తం ఇండియాలోని దక్షిణాసియా దేశాలలోని సైనిక స్థావరాలు, ఆయుధ పరికరాల నిలుపుదల లాంటి సమాచారాన్ని సేకరించినట్లు తెలుస్తుంది. ఆ దుందుడుకు చర్యకు చైనా పాల్పడడంతో ఇండియా అప్రమత్తమయింది. చైనా వద్ద సమాచార నౌకను నిలుపవద్దని శ్రీలంకను ఇండియా కోరగా చైనా వద్ద నుండి అప్పులు, నిధులు తీసుకొని శ్రీలంక తిరిగి చెల్లించలేని స్థితిలో చైనా అలాంటి చర్యలకు పాల్పడడాన్ని శ్రీలంక నిరోధించలేక చేతులు ఎత్తేసింది. అప్పుడు మన దేశ విదేశాంగ మంత్రి జయశంకర్ చైనా సమాచార నౌకను శ్రీలంకలో నిలిపి దాని వలన ఇండియా రక్షణకు, భద్రతావలయానికి ముప్పు ఏర్పడుతుందని అనగా చైనా యుద్ధ సమాచార సేకరణ నౌక కేవలం 70 కి.మీ దూరంలోనున్న సమాచారం అందుబాటులోకి వస్తుంది. కనుక ఇండియా భద్రతకు ముప్పు ఏమీలేదని ప్రకటించారు. అదే రీతిలో చైనా బంగ్లాదేశ్‌లోను, బర్మాసరిహద్దులలోను ఇండియాపై సర్వయిలెన్సును, దాని సామర్థ్యాన్ని సేకరించుటకు మిలిటరీ స్థావరాలు ఏర్పరిచింది.



ఇండియా, అమెరికాకు తొత్తుగా వ్యవహరించుతూ చైనాను అమెరికా నియంత్రించుటకు ప్రయత్నంలో సహకరిస్తుందని ఇండియాను అదుపు చేయడానికి పదేపదే ఇండియా, చైనా సరిహద్దులు అయిన 3,600కి.మీ దూరంలో ఏదో ఒక చోట చైనా సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడుతుంది. 2019 జులై, 2021, 2022లలో చైనా ఇండియా సరిహద్దులను ఉల్లంఘించుతూ ఇండియా స్వేచ్ఛగా అమెరికా తరపున పనిచేయకుండా ఒత్తిడులను తెస్తుంది. ముఖ్యంగా ఇండియా 2019 ఆగస్టు 5న జమ్మూకాశ్మీరు రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించడం, కాశ్మీర్, లడక్, చైనా తూర్పులడక్ ప్రాంతంలో నిర్మానుష్య మంచు పర్వతాలతో కూడిన సరిహద్దులను ఉల్లంఘించి తూర్పులడక్‌లో భూభాగాన్ని తమదేనని చైనా వాదిస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతుంది. ఈ విషయంపై చైనా ఇండియా మిలిటరీ డిప్యూటీ జనరల్స్ మధ్య గత మూడు సంవత్సరాలలో 16 సార్లు సంభాషణలు జరిగాయి. కాని ఒక పరిష్కారం కుదరలేదు. ఇంతలో చైనా ప్రధాని జిన్‌పింగ్ మూడోసారి ప్రధానిగా చైనాకు ఎన్నికయినందున క్రోని కేపిటలిజమ్ పోకడలు, విస్తరణ విధానం, రెండో అగ్రరాజ్య దేశంగా ఎదగాలని కోరికతో చైనా ఎవరిని లెక్క చేయడం లేదు. విచ్చలవిడిగా సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యురాలిగా ప్రతి అంశం తమ దేశానికి లాభకరంగా లేకపోవడంతో వీటో అధికారాలను ఉపయోగించి అమెరికాకు సవాళ్లను విసురుతుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వలన ఐరోపాకు చైనా ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోయాయి. అదే రీతిలో ఇండియా, చైనా వస్తువులను నిషేధించింది. ఇండియా, చైనా వ్యాపార లావాదేవీలు నిలిచిపోయాయి. రెండు దేశాలు ట్రేడ్ డిపిసిట్ తరుగుదలను ఎదుర్కొంటున్నాయి. ఎందుకోమరి ఇండియా ప్రధాని చైనాపట్ల చాలా పాజిటివ్‌గా వ్యవహరించుతున్నారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీని ఆహ్వానించి ఎగుమతుల దిగుమతుల వ్యవహారంలో సానుకూలతను కనపరిచారు. ఇప్పుడు కూడా అదే వైఖరిని అమలుపరుస్తున్నారు. చైనా నార్త్ అమెరికా కెనడా, బ్రెజిల్ దేశాలపైకి కూడా రహస్యసమాచార సేకరణ బెలూన్లను, డ్రోన్లను పంపించి వారి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానమెంతో సమాచారాన్ని సేకరిస్తున్నది. కేవలం అమెరికా దేశాలే కాకుండా ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల నుండి కూడా సాంకేతిక రక్షణశాఖ సమాచారాలను సేకరించి, క్రోడీకరించుతూ చైనా తన ఆధిపత్యాన్ని నెలకొల్పాలనే విశ్వప్రయత్నంతో ముందుకు నడుస్తుంది. ఆఫ్రికా ఖండ దేశాలలో ముఖ్యంగా పేద దేశాలు కెన్యా, లాటిలియ, ఇతియోపియా లాంటి దేశాలకు అప్పులు ఇచ్చి ఆ ప్రాంతంలో చైనాకు అప్పు తీర్చలేక కొంత భూభాగం ఇచ్చి చైనాను సంతృప్తిపరచుతున్నాయి. అదే రీతిలో అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దులను కాపాడుకోలేని స్థితిలో పాకిస్థాన్ నౌకాస్థావరం వద్ద సైనిక శిబిరాన్ని నిర్మించుటకు వెసులుబాటు కల్పించింది. అఫ్ఘానిస్థాన్ ఉగ్రవాద గ్రూపు అయిన తాలిబన్లకు నిధులు సేకరించి ఇచ్చుటకు చైనా పూర్తి సహకారాన్ని అందించుతుంది. ఇండియా మరోవైపు అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చాయి. ఇందుకు ఉగ్రవాద ముప్పును అధిగమించుటకు ఇండియా అమెరికాతో కలిసి పనిచేస్తుంది. ఏ అంతర్జాతీయ సమావేశంలోనైనా ఇండియా అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని అణచివేయాలని ప్రతిపాదించుతుంటే చైనా, పాక్‌లు ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నాయి. ●

# విజయవాడ వార్త



## సెలవు రోజుల్లోనూ నగదు కౌంటర్లు
### విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



విజయవాడ కార్పొరేషన్, మార్చి 29, ప్రభాతవార్త: నేడు శ్రీరామనవమి సెలవు దినం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ పన్ను చెల్లింపుదారులకు అనువుగా సెలవు రోజుల్లో కూడ నగదు కౌంటర్లు తెరిచే ఉంటాయని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో నగదు కౌంటర్లు పనిచేస్తాయన్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బందికి అందుబాటులో ఉంటారన్నారు. ఆస్థి, నీటి, ఖాళీ స్థలం పన్నులు, డి అండ్ వో ట్రేడ్ లైసెన్సు ఫీజులు చెల్లించి నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## 'పౌరసరఫరాల శాఖ కట్ చేస్తున్న అమౌంట్‌ను వెంటనే చెల్లించాలి'

విజయవాడ, మార్చి 29, ప్రభాతవార్త :పౌరసరఫరాల శాఖ కట్ చేస్తున్న అమౌంట్‌ను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ ఆపరేటర్ల యూనియన్ కోరినది. ఆ క్రమంలో విజయవాడ మొబైల్ యూనిట్ ఆపరేటర్ల యూనియన్ అధ్యక్షుడు వెంకట్ మీడియాతో మాట్లాడుతూ ఎండియు వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ అమౌంట్ ప్రభుత్వం కడతానని చెప్పినప్పటికి బ్యాంక్ ఆఫ్ బరోడా వారు తమ ఇష్టానుసారంగా ప్రతి ఒక్క ఎండియు ఆపరేటర్‌కి సుమారు 18 వేల రూపాయల నుండి 23000 వరకు మైనర్లో పెట్టి జీతం పడిన వెంటనే ఆ అమౌంట్ కట్ చేయడం జరుగుతోంది. ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్‌లో



ఉన్న జీతాలను తక్షణం విడుదల చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరారు. ఐసిడిఎస్ ఎండియం గత 5 నెలలుగా పంపిణీ చేసిన కమీషను వీలైనంత త్వరగా ప్రభుత్వం నుంచి వచ్చేలాగ సహకరించాల్సిందిగా కోరారు. లిఖితపూర్వకంగా లేఖ ఇచ్చినప్పటికి బ్యాంక్ ఆఫ్ బరోడా వారు మా వ్యక్తిగత ఖాతా నుండి అమౌంట్ కట్ చేస్తున్నారు. ఈ అమౌంట్ మార్చి నెలాఖరులోగా మా ఖాతాలో జమకాకపోతే ఏప్రిల్ 1 నుండి మేము విధులు నిర్వహించలేము. హమాలీలకు వెహికల్ పెట్రోల్‌కు, హెల్పర్‌కు జీతం ఇవ్వలేని స్థితిలో ఉన్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వీరయ్య, సుబాని, జానకీరామ్, శ్యామ్ మురళి, సంతోష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు సిఎం జగన్ కృషి: ఎమ్మెల్యే రక్షణనిధి

ఎ కొండూరు, మార్చి 29, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద, మధ్య తరగతి మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసు్తన్నారని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మండల కేంద్రమైన ఎ కొండూరు ఎంపిడివో కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ పథకం మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ ఈ మండలంలోని 1094 స్వయం సహాయక సంఘాలకు 11583 మంది లబ్దిదారులకు రూ.10.6కోట్లు



మూడో విడత అక్కచెల్లెమ్మలకు చెల్లించి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన నవరత్నాల హామీని నిలబెట్టుకున్న ఏకైక మనసున్న మహిళా పక్షపాత ముఖ్యమంత్రి జగనన్న అని ఎమ్మెల్యే రక్షణనిధి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 24రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని, ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని గతంలో ఏసిఎం అమలు చేయలేదని జడ్పీటిసి మెంబర్ బి.గనియా నాయక్ అన్నారు. ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, వైసిపి యూత్ మండల అధ్యక్షుడు కాలసాని చెన్నారావు (రాడ్) వైఎస్ ఎంపిపిలు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ, పిఎ సిఎస్ అధ్యక్షులు ఎ.వెంకటరెడ్డి, జి.వెంకటరావు, వైసిపి జిల్లా నాయకులు వజ్రాల బ్రహ్మానందరెడ్డి, బత్తుల వెంకయ్య, కోట పుల్లారావు, దాసరి సతీష్, ఎ కొండూరు సర్పంచ్ వెంపాటి రజని, కంభంపాడు సర్పంచ్ కోట పుల్లమ్మ, కృష్ణారావుపాలెం సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి, వైకుంఠరావు, ఆకుల శ్రీనివాసరావు, కోలా శ్రీను, భూక్యా శ్రీను, మండల ఎస్టీ సెల్ వైసిపి అధ్యక్షుడు మూడు రవి, మోర్ల సాంబశివరావు, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు (తిరువూరు) వెలుగు ఎపిఎం రామాల సత్యం, సిసిలు బుక్‌కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'సమాజహిత సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలి'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి29, ప్రభాతవార్త: నేటి ఆధునికకాలంలో ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంతో పురోభివృద్ధి సాధించాలని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అన్నారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ పవర్ సిస్టమ్ ట్రాన్స్ షన్ అనే అ ంశంపై జరుగుతున్న రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న రెక్టార్ పరిశోధకులను అభినందించి వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. అనంతపురంలోని జెఎన్‌టియుకు చెందిన ఆచార్య జీ.వి.నగేష్ ఆచార్య ఎ.ఎస్.ఎస్ . వీరేంద్రబాబు వివిధ అంశాలపై ప్రసంగించారు. వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య మాట్లాడుతూ మారుతున్న అవసరాలకు అనుగుణంగా పరిశోధకులు నూతన పరిశోధనలపై దృష్టిసారించాలన్నారు. సదస్సు కన్వీనర్ ఆర్.ఎస్.శ్రీనివాసరావు , అధ్యాపకులు డాక్టర్ సి.హెచ్.రవికుమార్, డా॥సి.హెచ్. పుణ్యశేఖర్, డాక్టర్ఉమామహేశ్వరి, డాక్టర్ డి.రాజాజీ, కోటిరెడ్డి, చుక్కా నవ్య కీలకపాత్ర పోషించారని సహాయకులుగా డి.వి.ప్రసాద్, రామాంజనేయులు, అజయ్‌బాబు, మనోహర్‌లు సహకారం అందించారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.



## బీమా కంపెనీలు కొటేషన్లు సమర్పించాలి
### బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు

విజయవాడ, మార్చి 29, ప్రభాతవార్త: న్యాయవాదుల గ్రూపు మెడిక్లెయిమ్స్, పర్సనల్ యాక్సిడెంట్ పాలసీల నిమిత్తం ఇన్సూరెన్స్ కంపెనీలు తమ కొటేషన్స్‌ను వచ్చే నెల 10 లోపు సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. కొటేషన్‌ను దాఖలు చేసుకోదల్చిన ఇన్సూరెన్స్ కంపెనీలు తమ తమ కొటేషన్లను ఒక సీల్డ్ కవర్‌లో ఉంచి ఛైర్మన్, స్పెషల్ కమిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైకోరు ్ట బిల్డింగ్స్, అమరావతి పేరున పంపించాలని పేర్కొన్నారు. కొటేషన్‌లను 2,3 లక్షలు న్యాయవాది, దంపతులు, ఇద్దరు పిల్లలకు కవరయే ్య విధంగా తమ కొటేషన్లను సమర్పించాలని, దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను బార్ కౌన్సిల్ వెబ్‌సైట్ అయిన హెచ్‌టిటిపిఎస్://బార్‌కౌన్సిల్‌ఎపి.ఓఆర్‌జిలో చూడవచ్చని ఆయన తెలిపారు.




## ఆర్భాటంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం


చాట్రాయి, మార్చి29, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో ఆర్భాటంగా నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీని 1982 మార్చి 29న స్థాపించారని నేటికి నలభై ఒక్క సంవత్సరాలు పూర్తి అయిందని ఏలూరు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవారెడ్డి చెప్పారు. చాట్రాయిలో ఎన్.టి.రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా



తెలుగుదేశం పార్టీ ఆవిర్భించిందని ఆయన చెప్పారు. నాడు అన్న తారకరామారావు పార్టీ పెట్టక ముందు చాలామందికి రాజకీయ చైతన్యం లేదని పేదలకు కూడా రాజకీయాలలో స్థానం కల్పించి పేదోడుతోపాటు తెలుగుజాతికి దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడని కొనియాడారు. పోలవరంలో మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు ఎన్.టి.ఆర్.కు ఘనంగా నివాళులు అర్పించారు. పేదలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించాలనే లక్ష్యంతో ఆనాడు ఎన్.టి.ఆర్.పార్టీ స్థాపించి నడుం బిగించారని చెప్పారు. చనుబండలో ఏలూరు పార్లమెంటరీ పార్టీ రైతు సంఘ ఉపాధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ పేదలకు ఎన్.టి.ఆర్.అధికారంలోకి వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. జనార్దనవరంలో తెలుగు మహిళా నాయకురాలు మదాసు చంద్రకళ, నర్సింహరావుపాలెంలో పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, చీపురుగూడెంలో బొట్టు రామచంద్రరావు తదితరుల ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.కు నివాళులు ఆర్పించి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రానుందని పలువురు ప్రసంగించారు. చాట్రాయిలో పార్టీ కార్యాలయం వద్ద మోరంపూడి శ్రీనివాసరావు, కమ్ముల కొండలరావు, పలగాని దుర్గారావు తదితరుల ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.

## ఆధ్యాత్మికత ద్వారా విలువలతో కూడిన జీవన విధానం: 'కన్నా'

గుంటూరు కల్చరల్, మార్చి 29, ప్రభాతవార్త : సమాజంలో నానాటికి పెరిగిపోతున్న హింసా ప్రవృత్తులకు ఆధ్యాత్మికత భక్తి భావనల ద్వారానే అడ్డుకట్ట వేయగలమని రాష్ట్ర మాజీమంత్రి, టిడిపి నేత కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక విద్యానగర్‌లో కొలు వున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానంలో దశాబ్ద కాలంగా నిరంతరాయంగా ప్రతినెలా నాల్గవ వారంలో జరుగుతున్న హనుమాన్ చాలీసా పారాయణ ఉత్సవంలో స్వామివారి భక్తులు కోవెలమూడి రవీంద్ర, తాళ్ళ వెంకటేష్ యాదవ్, సుఖవాసి శ్రీనివాసరావు, తదితరులతో కలసి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని సా ్వమివారి



పూజాక్రతువు, చాలీసా పారాయణంలో స్వయంగా పాల్గొని తీర ్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు కొల్లి బాలకృష్ణ ,ఆలయ కమిటీ సభ్యులు బి.సత్యనారాయణ శా స్త్రి, కొల్లి అనిల్‌కుమార్, శ్రీమన్నారాయణ మూర్తి, కొల్లి అరవింద్, కసుకుర్తి హనుమంతరావు, ఆలయ అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



## నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సెక్షన్ 144



విజయవాడ క్రైం, మార్చి 29, ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి ఇబ్బందులు కల్గకుండా, శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకు ఈ నెల 1 నుండి 20 మే 2023 వరకు సెక్షన్ 144 సిఆర్‌పిసి క్రింద నిషేధాజ్ఞలను విధించినట్లు సిపి క్రాంతి రాణా టాటా తెలిపారు. పోలీస్‌కమీషనరేట్ పరిధి లోని ఇబ్రహీంపట్నం, భవానీపురం, ఒన్‌టౌన్, టు టౌన్, ఎస్ఎన్ పురం, ఎఎస్‌నగర్, నున్న, గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక, మాచవరం, గుణదల, పటమట పోలీస స్టేషన్ల పరిధిలో నలుగురు లేదా అంతకు మించి ఎక్కువ మంది జనం బహిరంగ ప్రదేశాలలో గుమిగూడరాదని, కర్రలు, రాళ్ళు, ఇతర మారణాయుధాలు పట్టుకుని తిరగరాదని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

### 'వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని
## ఉపసంహరించుకోవాలి'

విజయవాడ, మార్చి 29, ప్రభాతవార్త : ఆదివాసి ఎమ్మెల్యేలు, ఒక ఎంపి తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి డిమాండ్ చేశారు. సిఎం జగన్ 2014 ఎన్నికల నుండి 2019 ఎన్నికల వరకు నమ్ముకున్న ఆదివాసీలకు ఇచ్చిన బహుమానం ఇదేనా అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్



కళ్యాణ్ నీ గొంతుక మూగపోయిందా అంటూ ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో ఆదివాసీల కోసమే అన్ని చేస్తున్నామని చెబుతూ, ప్రభుత్వం జీవో 3 రద్దయితే చట్టం చేయాలని ఎందుకు అసెంబ్లీలో తీర్మానం చేయకుండా, ఆదివాసీ రిజర్వేషన్‌తో గెలిచిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రశ్నించకుండా తీర్మానాన్ని వ్యతిరేకించకుండా చప్పట్లు కొట్టడం సిగ్గు చేటన్నారు. ఈ నెల 31న తలపెట్టిన ఆదివాసి మన్యం బంద్‌కి పార్టీలకు అతీతంగా ఆదివాసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సభ్యులు జన్ని, నీలయ్య, కొత్తూరు, కిరణ్, పెద్దింటి ప్రకాష్, మధు తదితరులు పాల్గొన్నారు.


## 'పేదల సంక్షేమమే తెదేపా ఆశయం'

ఎ కొండూరు, మార్చి 29, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరు సెంటర్‌లో తెలుగుదేశం 41వ ఆవిర్భావోత్సవాన్ని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిపి వాసం మునియ్య, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, ప్రదాన కార్యదర్శి మాజీ ఉపసర్పంచ్ వనపర్ల డేవిడ్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్వర్గీయ



నందమూరి తారక రామారావు (ఎన్‌టిఆర్) పేద ప్రజల కోసం ఏర్పాటు చేశారని ఈ పార్టీ పేదల పార్టీ అని ఎన్‌టిఆర్ పేదలకు కూడు గూడు నీడ అనే నినాదంతో ఏర్పాటు చేసి పేదల జీవితాల్లో వెలుగును నింపారని పార్టీ ఆవిర్భావం ద్వారా ప్రజల్లో రాజకీయ చైతన్యం వచ్చిందని యువతకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి ఎమ్మెల్యేలుగా మంత్రులుగా చేసి రాజకీయానికి అర్థం చెప్పిన అన్న నందమూరి తారక రామారావు యుగపురుషుడని మునియ్య, కృష్ణారెడ్డి, డేవిడ్‌రాజు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీరా ప్రసాద్ నాయక్, ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఏలియాబాబు, తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య, తెలుగు యువత అధ్యక్షుడు సాదం నరసింహారావు, పిఎస్‌పాడు సర్పంచ్ బి.చిట్టిబాబు, గొల్లమండల టిడిపి సీనియర్ నాయకుడు దాడి రామారావు, తరిగొప్ప్ఞుల హుస్సేన్, మాజీ సర్పంచ్ బలుమూరి నాగపద్మ, రమేష్ దొర, బొల్లిపోగు రామారావు, కోలా ఈశ్వర్, చిట్టిబొమ్మల రామకృష్ణ (సిపాయి), భీమాల నాగేశ్వరరావు, పులగం ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌కె రజాక్, గొర్ల రమేష్ రెడ్డి, రాజ్‌కుమార్, చల్లపల్లి కృష్ణ, వెంపాటి స్వామి, టిడిపి శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపూర్ణ సంక్షేమం తెదేపాతోనే సాధ్యం: మొహమ్మద్ నశీర్



గుంటూరు, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం సిటీలో ఘనంగా నిర్వహించారు.. గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నశీర్ నాయకత్వంలో రాష్ట్ర నాయకుడు మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దాసరి రాజా మాస్టారు ముఖ్యఅతిథిగా తెదేపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు..దాసరి రాజా మాస్టారు మాట్లాడుతూ, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం పుట్టి సరిగ్గా నేటికి 41 సంవత్సరాలు అయ్యిందన్నారు. నాడు సమాజానికి మంచి చేయాలనే ఎన్టీఆర్ తెదేపాను స్థాపించారని అన్నారు.. ఆయన ఆశయాలను భుజానవేసుకున్న పార్టీ అధినేత చంద్రబాబు నాయకత్వంలో అందుకు మమేకం కావాలన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజానీకం కోరుకునేపార్టీ తెదేపానే అన్నారు. కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ సలీం, ఎంశ్రీను నాయక్, కొత్తూరి వెంకట్, ఎండి హఫీజ్, గొల్లప్రభాకర్, పఠాన్ జమీ ర్, వేములవాడ శ్రీని వాస్, సయ్యద్ అన్వర్, ఎర్రగోపు నాగేశ్వరారవు, కొనకళ్ల సత్యం, మారాసు మురళీ, ఈర్ల గురవయ్య, దయారత్నం, షేక్ అప్రో జ్, లింగంగుంట్ల ఆదాం, పాటిబండ్ల బలరామ్, హు స్సేన్, బత్తిన శంకర్ ,కార్పొరేటర్లు ముప్పవరపు భారతి, పోతురాజు సమ త, వాణి చౌదరి, వజ్రా లక్ష్మి, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానము
ఉండ్రపూడి , పోలవరం క్రాస్‌రోడ్, పామర్రు మండలం, కృష్ణాజిల్లా
శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాల ఆహ్వానం
ది.30.3.2023శుక్రవారం ఉదయం 9.45గంటలకు శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవం వైభవంగా జరుగును. 31.3.2023న ఉదయం 10 గంటల నుంచి పామర్రు ఎమ్మెల్యే గౌ.శ్రీ కైలే అనిల్‌కుమార్‌గారిచే మహా అన్నసమారాధన ప్రారంభం. భక్తులందరూ విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా కోరటమైనది
శ్రీ మట్టా పూర్ణచంద్రరావు, ఛైర్మన్, ధర్మకర్తల మండలి: శ్రీ దాసు వీరవెంకట కోటేశ్వరరావు, శ్రీమతి కుందేటి రాణి, శ్రీ దునుకు దుర్గాప్రసాద్, శ్రీమతి మేకా సామ్రాజ్యం, శ్రీమతి పుప్పాల వీరవెంకటకనకదుర్గ, శ్రీ మోరా వెంకటరెడ్డి, శ్రీమతి గుంజ రాఘవమ్మ, శ్రీఅగ్నిహోత్రం రామాచార్యులు(అర్చక) ఎక్స్అఫీషియో మెంబర్,
స్వామివారి సేవలో : శ్రీమతి లోలభట్టు సత్యవతి,బిఎ, కార్యనిర్వహణాధికారి

## వైఎస్సార్ ఆసరా నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి

**తెనాలి, మార్చి 29, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలకు ఇస్తున్న ప్రాధాన్యత క్రమంలో మూడో విడత వైఎస్ఆర్ ఆసరా నిధుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 10వార్డు సచివాలయ ఆవరణలో బుధవారం 2,065మంది సభ్యులకు 1కోటి75లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే శివకుమార్ లబ్ధిదారులకు అందజేశారు. పట్టణ పరిధిలోని 5నుండి 11వార్డుల పరిధిలో గల డ్వాక్రా గ్రూపులకు మూడో విడత నిధులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, కమీషనర్ ఎం.జస్వంతరావు, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తాడిబోయిన రమేష్, కఠారి హరీష్, పలువురు కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సాంఘీక, సంక్షేమశాఖ న్యాయ సలహాదారు గుంటూరు కృష్ణకు అభినందన

**తెనాలి, మార్చి 29, ప్రభాత వార్త :** రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ న్యాయ సలహాదారుగా న్యాయవాది గుంటూరు కృష్ణను నియమిస్తూ ఆశాఖ మంత్రి మేరుగ నాగార్జున నియామక ఉత్తర్వులు అందజేసిన క్రమంలో బుధవారం గుంటూరు కృష్ణమర్యాదపూర్వకంగా తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను కలిశారు. ఈ సందర్భంగా శివకుమార్ గుంటూరు కృష్ణకు అభినందనలు తెలిపారు. తాడిబోయిన రమేష్, అక్కిదాసు కిరణ్‌కుమార్, కఠారి హరీష్, చింకా సురేష్ తదితరులున్నారు.



## విద్యార్థులకు కిట్లు పంపిణీ

**కొల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కిట్లు పంపిణీచేశారు. బుధవారం మండలంలోని అనంతవరం జడ్‌పి ఉన్నతపాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు 1997-98లో చదివిన విద్యార్థుల ఆర్థిక సహాయంతో కిట్లు అందజేస్తున్నట్లు హెచ్ఎం బి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతవరం యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగబాజి,రికవరి ఆఫీసర్ నవ్య, అనంతవరం ఎంపిటిసి సభ్యులు నాగళ్ళ రాంబాబు, శెన్నంశెట్టి శ్రీనివాసరావు, బలిజేపల్లి రవీంద్ర, బి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రద్ధగా చదవాలి

**కొల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:** విద్యార్థులు శ్రద్ధగా చదివి కంగారు పడకుండా పరీక్షలు వ్రాయాలని ఎంపిపి కమ్ముల నాంచారమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొల్లూరులోని ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 200 మందికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మంత్రి మేరుగ నాగార్జున సూచనతో పిల్లలకు పరీక్ష వ్రాసేందుకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యార్డు ఛైర్మన్ ఏడుకొండలు, సూర్యదేవర రామకృష్ణ, ఎంపిటిసిలు అమిరశెట్టి శ్రీధర్, మాతంగి రత్నకుమార్, కనపర్తి మోహనరావు, గరిక నీలిమ రమేష్, మురాల రాంబాబు, తోడేటిరత్నాకర్, కూచిపూడి మోషే, నవీన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల ప్రాముఖ్యత తెలియజేయాలి

**కొల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:** చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి తల్లులకు, బాలింతలకు, గర్భిణీలకు అంగన్‌వాడీ కార్యకర్తలు వివరించాలని కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాడిగిరపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవ కార్యక్రమాలను అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ మునగాకులోనే ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. వైస్ ఎంపిపి మాణిక్యమ్మ మాట్లాడుతూ లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సక్రమంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీకార్యకర్త ఝాన్సీ, ఆశకార్యకర్తలు, వైద్యసిబ్బంది, తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



## సీనియర్ టిడిపి పార్టీ కార్యకర్తలకు ఘన సన్మానం

**కొల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కొల్లూరులో ఉన్న స్వర్గీయ ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెను న్నుముక అన్నారు. కార్యకర్తల త్యాగాలను పార్టీ ఎన్నటికీ మరువదన్నారు. తెలుగువారి కీర్తిని అన్న నందమూరి తారకరామారావు ప్రపంచవ్యాప్తం చేశారన్నారు. చంద్రబాబునాయుడు ఒక విజన్ ఉన్న వ్యక్తి అని, విజన్ కారణంగానే రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్తలు యలవర్తి కోటేశ్వరరావు, వెనిగళ్ళ బసవయ్య, పబ్బిశెట్టి సత్యకుమార్, మర్గాన భద్రయ్య, సనకా పాపారావు, ఆలపాటి జేమ్స్, కనపర్తి సంగీతరావు, పులివర్తి ఏసుపాదం, నారాయణ, వేల్పూరి వీరాంజనేయులు, తదితరులను సత్కరించారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం

**అమృతలూరు, మార్చి 29, ప్రభాతవార్త:** స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ తెదెపా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి గొట్టిపాటి భానుగంగాధర్ మాట్లాడుతూ తెలుగుజాతి ప్రగతి కోసం తెలుగుప్రజల అభ్యున్నతి కోసం ఆనాడు స్వర్గీయ ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారనా న్నరు. పేదవానికి పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో కిలో బియ్యం రూ.2ల పథకాన్ని, జనతా వ స్త్రాలు, నివేశన స్థలాలు, వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచిన మహావ్యక్తి స్వర్గీయ ఎన్‌టి రామారావు అన్నారు. ఆయన బాటలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ శ్రేణులు అందరూ కలిసి కట్టుగా పనిచేసి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రొత్తపల్లి రవీంద్రబాబు, శరణ్య, గిరి, బొల్లు రామేశం, కైతేపల్లి రాంబాబు, రామచంద్రరావు, బాబూరావు, వీరగంథం శ్రీనివాసరావు, చేకూరి శంకర్, పరుచూరి శ్రీనివాసరావు, చిలుమూరి బాబు, అలూరి ప్రభాకర్,క్రొత్తపల్లి శ్రీధర్, ఆలపాటి రాజేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## సంగుపాలెం అసరా సభ సందర్భంగా గొడవ

**- సంగుపాలెంలో షాడో సర్పంచ్ పాలన -ప్రభుత్వ ఉద్యోగి అయినా గ్రామంలో రాజకీయ చక్రం తిప్పుతున్న వైనం**

**బాపట్ల,మార్చి29,ప్రభాతవార్త :** అమ్మ సర్పంచ్ కోడుకు షాడో సర ్పంచ్ విసుగుచెందుతున్న గ్రామస్తులు ఇది పిట్టలవానిపాలెం మండలంలోని సంగుపాలెం గ్రామం పరిస్థితి.సంగుపాలెం్ట సర్పంచ్ గా యేనికేపల్లి శివకుమారి అధికార పార్టీ సర్పంచ్‌గా గెలుపొందారు. అయితే అమె సర్పంచ్‌గా గెలుపొందిన నాటి నుంచి తనయుడు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహేష షాడో సర్పంచ్‌గా అన్ని తానై బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ గ్రామస్తులను ఇబ్బ ందులకు గురిచేస్తూ ఉంటాడని సమాచారం.అయితే ఈ నెల 29వ తేది మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరా కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు.ఈ అసరా పదకం కార ్యరకమంలో ఓ వ్యక్తి ప్రాణాల మీదకు తీసుకువచ్చిన సంఘటన మంగళవారం రాత్రి సంగుపాలెం గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మంగళవారం ఆసరా కార్యక్రమం కోసం డ్వాక్రా మహిళలను ఎంపిడివో కార్యాలయ ఆవరణకు భారీగా తరలించారు.ఈ సందర్భంలో జనాభ సేకరణలో ఆ గ్రామ యానిమేటర్‌గా పనిచేస్తున్న కుమారి కొంత మంది మహిళలను తీసుకొని వెళ్ళింది.అయితే గ్రామ సర్పంచ్ ఎనికేపల్లి శివకుమారీ ఆసరా కార్యక్రమం గురించి పట్టించుకోకుండా జనసమీరకరణ చేయలేదని యానిమేటర్ భర్త సంకూరి శ్రీనివాస్ సర్పంచ్‌ను అడగటం జరిగింది..అంతటితో ఎవరికి వారు సద్దుకున్నారు.కాని మరళా శ్రీనివాసరావు సర్పంచ్‌ను గ్రామ అభివృద్ధికి ఎమి చేసారు అని నిలదీశారు.అంతే కాకుండా సర్పంచ్ కుమారుడు మహేష్ పొన్నూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి మంచినీళ్ళ పదకం కూడ నిర్వహిస్తున్నారు.గతంలో గ్రామంలో మంచినీళ్ళు సక్రమంగా అందటంలేదని యానిమేటర్ భర్త శ్రీనివాసరావు అడిగినట్లు గ్రామంలో చర్చ సాగుతుంది.దీనికి విసుగు చేందిన పోలీస్ మహేష్ నన్నే ప్రశ్నిస్తావాఅంటూ చేతికి అందిన ఆయుదంతో దాడికి దిగాడని గ్రామంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు.పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ మంచి నీళ్ళ పథకం ఏలా నడుపుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయం ఇలా ఉంటే దాడి చేయించుక్కు బాధితుడు న్యాయం కోసం చందోలు పోలీసుస్టేషన్‌కు వెలితే ముందు వైద్యశాలకు వెళ్లాలని ఎసై రాజశేఖర్ సుచించారని బాధితుడు వాపోయారు.పోలీసు శాఖలో పనిచేసే మహేష్ పెట్టిన కేసు మాత్రం తీసుకున్నారని బాధితు ఆరోపిస్తున్నారు.గ్రామంలో చెరువులు కూడ వేలంపాట లేకుండ మహేష్ తన స్వంత నిర్ణయంతో కథ నడుపుతు పబ్బం గడుపుతున్నాడని విమర్శలు వెల్లువెతున్నాయి.ఇద్దరు ఒకే పార్టీకి చెందిన వారు కావడంతో ఎవరికి న్యాయం జరుగుతుందో అని అధినాయకుడు ఎవరికి మద్దతు ఇస్తాడనే విషయం పై గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. బాధితుడికి న్యాయం జరుగుతుందా లేదా రాబోయే రోజుల్లో చూడాలి.ఈ విషయం పై జిల్లా పోలీసు అధికారి మహేష్‌ను విచారణకు పిలిచినట్లు సమాచారం.



## పది పరిక్షలలో విద్యార్థులు సత్తా చాటాలి

**కర్లపాలెం.మార్చి29,ప్రభాతవార్త :** తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణ ంగా రానున్న 10వతరగతి పరిక్షలలో సత్తా చాటాలని ఎంపిపి యారం వనజ అన్నారు.బుధవారం సార్డ్ స్వచ్చంద సంస్థ ఆద్వర్యంలో పేరలి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పది విద్యార్థులకు పరిక్షా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా సమాజ సేవలో సార్డ్ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.స్వచ్ఛంద సంస్థల సహాయంను అందిపుచుకుని విద్యార్దులు ఉన్నత శిఖరాలు చేరానలన్నారు.అనంతరం సంస్థ అధ్యక్షులు మోపర్తి జాన్ మాట్లాడుతూ మండల పరిధిలోని 400మంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్దులకు నాణ్యతతో కూడి పరిక్ష కిట్లను ఉచితంగా పంపిణీ చేయటం జరిగిందన్నారు.విద్యార్దులందరూ మానసిక ఒత్తిడిని అధికమించి నూరుశాతం ఉత్తీర్ణత సాదించాలన్నారు.పేద విద్యార్దుల అభ్యున్నతికి తమ సంస్థ ఎప్పుడు కృషీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల ఆదాం ఉపాద్యాయులు శ్రీనివాసరాజు,విజయలక్ష్మీ,బసవయ్య,సంస్థ ప్రతినిధులు స్టీవ్ కోలిన్స్,బుజ్జిబాబు,గణేష్,విద్యార్ధిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సచివాలయం సర్వేయర్ పై ఎసిబి దాడి

**కర్లపాలెం.మార్చి29,ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం దుండువారిపాలెం సచ్చివాలయ పరిధిలో బుధవారం ఎసిబి అధికారులు జరిపిన దాడిలో రూ.26వేలు లంచం తీసుకుంటూ సచ్చివాలయం సర్వేయర్ కె హెమంత్ పట్టుబడ్డారని ఎసిబి డిఎస్పీ టివివి ప్రతాప్ కుమార్ తెలిపారు.వివరాల ప్రకారం కాకుమాను మండలం రేటూరు గ్రామనికి చెందిన రైతు తన కుటూంబీకులకు యాజలీ గ్రామంలో ఉన్న పొలం తాలుకా ఆన్‌లైన్ కోసం అధికారులను సంప్రదించగా సచ్చివాలయ సర్వేయర్ హెమంత్ రూ.26వేలు లంచం ఇస్తేకాని ఆన్‌లైన్ చేయనని చెప్పడంతో అంతస్తోమత లేక రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించారు.బుధవారం ఉదయం దుండివారిపాలెం పంచాయితీ కార్యాలయంలో రూ.26వేలు లంచం తీసుకుంటు ఉండగా ఎసిబి అధికారులు చాకచక్యంగా దాడి చేసి పట్టుకున్నారు.అనంతరం లంచం తీసుకున్న సచ్చివాలయ సర్వేయర్ కోట హెమంత్‌పై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు నిమిత్తంపై అధికారులకు నివేదిక ఇస్తున్నట్లు తెలియజేశారు.ఈ దాడిలో ఎసిబి సిఐలు రవిబాబు నాగరాజు, అంజిబాబు,మన్మధరావు,ఎస్ఐ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.మండలంలో ఎసిబిదాడులు అంటూ కలకలం రేగడంతో ఒక్కసారిగా ప్రభుత్వ ఉద్యోగులు హడలిపోయారు.కొంతమంది అయ్యితే వారి కార్యాలయంలోని సిబ్బందికి వారి జేబుల్లో ఉన్న నగదు తీసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.మొత్తం మీద కర్లపాలెం మండలంలో ఎసిబి దాడుల వలన ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైల్లు పరిగెత్తాయి.



## అంగన్‌వాడి కేంద్రాలలో పోస్టుల భర్తీ పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

**బాపట్ల.మార్చి29,ప్రభాతవార్త :** అంగన్వాడి కేంద్రాలలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పారదర్శకంగా ఇంటర్వూలు నిర్వహిస్తున్నామని జెసి కె శ్రీనివాసులు తెలిపారు.మహిళ, శిశుసంక్షేమ శాఖ పరిధిలో నడిచే ఐసిడిఎస్ ప్రాజెక్టులోని అంగన్వాడి కార్యకర్తలు, ఆయా పోస్టులకు బుధవారం స్థానిక కలెక్టరెట్‌లోని



జెసి ఛాంబర్‌లో ఇంటర్వూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పారదర్శకాలను అనుసరించి కమిటిలోని అధికారులు పారదర్శకంగా ఇంటర్వూలు నిర్వహించారన్నారు.నవసమాజ నిర్మాణం కోసం అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు చిత్తశుద్దితో పని చేయాలన్నారు.10ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో 13 అంగన్వాడి కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉండగా ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులలో 34మంది హాజరైయ్యారన్నారు.అదే విధంగా 86అంగన్వాడీ ఆయాల పోస్టులు ఖాళీగా ఉండగా 126మంది ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరైయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షమ శాఖ పిడి కె ఉమా, ఆర్డివో పార్ధశారధి, వైద్యఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొల్లిపరలో శ్రీపేరంటాళ్లమ్మ ఉత్సవాలు ప్రారంభం

**కొల్లిపర,మార్చి 29 ప్రభాతవార్త:** శ్రీపేరంటాళ్లమ్మ తిరుణాళ్ళ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బుధవారం శ్రీపేరంటాళ్లమ్మ,నర్సి రెడ్డి ఉత్సవ విగ్రహాలను గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించగా మహిళలు పసుపు,కుంకుమలతో పూజలు నిర్వహించి హారతులు ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. సంతానం లేని దంపతులకు సంతానం ప్రసాదించే మహత్తు గల దేవతగా కొల్లిపర మండల వల్లభాపురంలోని పేరమ్మ పేరంటాళ్ల అత్యంత ప్రసిద్ధి గాంచింది.509 సంవత్సరాల విశిష్ట చరిత్ర గత పేరంటాళ్లమ్మ కొల్లిపరలోని ఆరిమండ వారి ఆడపడుచు కాగా గాదె వారి కోడలుగా ఉండేది.భర్త నర్సిరెడ్డి ఆవులను కాయటానికి వెళ్ళి వల్లభాపురం సమీపంలో పులినోట మృత్యువాత పడగా భర్త బౌతికకాయంతో పాటు పేరమ్మ అగ్ని ప్రవేశం చేసి మహత్తులు ప్రదర్శించటంతో గ్రామస్తులు ఆమెకు గుడిని ఏర్పాటు చేసి కొలవటం ప్రారంభించారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో పౌర్ణమి రోజున తిరుణాళ్లను జరపటం ఆనవాయితీగా వస్తుంది.ఏప్రిల్ నెలలో 5 వ తేదీన పౌర్ణమి కావటంతో ఆలయ కమిటీ సభ్యులు శ్రీపేరంటాళ్లమ్మ అమ్మవారిని తిరుణాళ్లను నిర్వహించటానికి పూనుకున్నారు.



## సిరి ధాన్యాలతో ప్రయోజనాలు

**కొల్లిపర,మార్చి 29 ప్రభాతవార్త:** సిరి ధాన్యాలతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని ప్రముఖ వైద్య నిపుణురాలు ఉమాసుందరి అన్నారు.బుధవారం మండల పరిధిలోని అత్తోట రామాలయంలో అంతర్జాతీయ సిరిధాన్యాల సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.యర్రు బాపారావు అద్యక్షతన జరిగిన సదస్సులో ఉమాసుందరి మాట్లాడుతూ సజ్జలు, అరికలు,వరిగెలు ఇలా అనేక రకాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఆహారంగా తీసుకోవటం మంచిదన్నారు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారమని శరీరంలో కొలస్ట్రాల్ పరిణామాన్ని తగ్గిస్తుందన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రాజునాయుడు,ప్రధానోపాధ్యాయుడు శివనాగేశ్వరరావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

**తెనాలి, మార్చి 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే విషయంలో చిత్తశుద్దితో వ్యవహరిస్తున్నారని అందువల్లే ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ పనితీరును వివరించగలుగుతున్నామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 3వ రోజు అయిన బుధవారం 15వ వార్డులో డిపో సెంటర్, గౌడ కాలనీ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే శివకుమార్ వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్ మాజీ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, పలువురు వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది వెంట రాగా ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ పదకాలు అందుతున్న తీరుపై ఎమ్మెల్యే శివకుమార్ ఆరాతీశారు. గత మూడు సంవత్సరాలుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనా సంక్షేమ ఫలాల నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేలాగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విధానాలను ప్రశంశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యచరణను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు.



## పూర్వవైభవం దిశగా పునరంకితమవుదాం: తెదేపా నేతలు

**తెనాలి, మార్చి 29, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అంటూ అన్ని వర్గాలకు విశేష సేవలు అందించిన అన్న నందమూరి తారక రమారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం పునరంకితమవుదా మని తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు చల్లా పుల్లారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కోసం విశేష సేవలు అందించిన సీనియర్ నాయకులను ప్రత్యేకంగా పార్టీ శ్రేణులు సత్కరించారు. సత్కారం అందుకున్న వారిలో పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చల్లా పుల్లారావు, కృష్ణబలిజ సంఘం, పూసల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కావేటి సామ్రాజ్యం, డాక్టర్ వంకాయలపాటి అబ్బయ్య, మందూరి పున్నయ్య, నలుకుర్తి విజయ, బోయపాటి అరుణ, కర్నాటి సాంబయ్యలను పూలదండలతో సత్కరించారు.జొన్నాదుల మహేష్, కొండా రమాదేవి, ఈదర వెంకట పూర్ణచంద్, గుమ్మడి ప్రసాద్, దివి అనిత, రావి చిన్ని, తవ్వా ప్రసాద్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## 1న తెనాలిలో కంచి పీఠాధిపతుల అనుగ్రహభాషణం

**తెనాలి, మార్చి 29, ప్రభాత వార్త :** సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు మహనీయులు అందించే సందేశాలు ఎంతగానో దోహదపడతాయని ముఖ్యంగా హైందవ సంస్కృతిలో కంచి పీఠానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, తెనాలి ప్రాంతంలో శోభకృతి నామ సంవత్సర ప్రాధాన్యతను చాటుతూ కంచి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ అనుగ్రహ బాషణను ఏర్పాటు చేస్తున్నట్లు శంకర సేవా సమితి కార్యవర్గం వివరించారు. బుధవారం గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 1 శనివారం సాయంత్రం స్థానిక కొత్తపేటలోని తాలుకా హైస్కూల్ ప్రాంగణంలో కంచి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అనుగ్రహ బాషణ, పౌర ఆశీర్వచన కార్యక్రమాలుంటాయని, యావన్మది ఆధాత్మిక ఆనందాభిలాషులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆ రోజున కొత్తవంతెన సెంటర్ నుండి తాలుకా హైస్కూల్ వరకు సత్పాశ్వరథంపై కంచి పీఠాధిపతులు శోభాయాత్రగా వేంచేస్తారని ఈ కార్యక్రమంలో భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి శోభాయాత్రను జయప్రదం చేయాలన్నారు. వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వుప్పల వరదరాజులు, మద్దాలి శేషాచలం, చుండూరు సాయి, కొల్లా గురునాధగుప్తా, పుచ్చా విజయ్‌కుమార్, కె.లక్ష్మీపద్మావతి, ఎ.పూర్ణచంద్రరావు, తదితర సభ్యులు పాల్గొన్నారు.



## 'స్వచ్ఛ తెనాలి' సేవల్లో ప్రజలు భాగస్వాములు కావాలి

**తెనాలి, మార్చి 29, ప్రభాతవార్త :** స్వచ్ఛతెనాలి సేవలలో పురపాలక సంఘానికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ముఖ్యంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తడి, పొడి వ్యర్థాలను విడివిడిగా పురపాలక సంఘ ఆటోలకు అందించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిర్వహించే స్వచ్ మషాల్ మార్చిలో భాగంగా స్వయం సహాయక గ్రూపు సభ్యులు రాజకీయ ప్రముఖులతో బుధవారం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే శివకుమార్‌తో పాటుగా మున్సిపల్ ఛైర్మన్ పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, కమీషనర్ ఎం.జస్వంతరావు, ఎంహెచ్ఓ కె.హెచ్.నిర్మల, కౌన్సిలర్లు సాయిహరేరామ్, ఎం.సువర్ణ, రేఖాదేవి, ఎస్.విజయలక్ష్మీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, గుమ్మడి ప్రసాద్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



# పురాతన చరిత్ర కలిగిన నాయకురాలు నాగమ్మ శివాలయాన్ని సందర్శించిన కలెక్టర్

**దాచేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** 12వ శతాబ్దంలో పల్నాటి వీరవనిత నాయకురాలు నాగమ్మ గామాలపాడులో నిర్మించిన చరిత్రక శివాలయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రభుత్వం విప్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి శివస్వామి బుధవారం సందర్శించడం జరిగింది. చారిత్ర కలిగిన నాయకురాలు నాగమ్మ దేవాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేసి ప్రత్యేక పూజా కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. మే నెలలో నాయకురాలు నాగమ్మ దేవాలయ నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమం చేస్తామని కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. దేవాలయ నిర్మాణానికి వ్యక్తిగతంగా కలెక్టర్ 50వేల 116రూపాయలు విరాళం ప్రకటించారు. ప్రభుత్వం విప్ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సహృదయా ఫౌండేషన్ అనుహ్యరెడ్డి 1లక్ష రూపాయలు, దాచేపల్లి నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య 1లక్ష రూపాయలు, గామాలపాడు గ్రామ సర్పంచ్ జంగా సురేష్ 50వేలే విరాళం ప్రకటించారు.



# వడ్లమూడివారిపాలెంలో అక్రమ మైనింగ్ జరగలేదు

**రొంపిచర్ల, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలోని వడ్లమూడివారిపాలెం గ్రామంలో ఎటువంటి అక్రమ మైనింగ్ జరగలేదని గ్రామస్తులు బుధవారం తెలియజేశారు. గ్రామానికి చెందిన సంగన నర్సి రెడ్డి, గానుగపంట సుబ్బారెడ్డి, బాలనాగిరెడ్డి తదితరులు మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం తమ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగిందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామస్తులకు తెలియకుండా ఇక్కడి విషయాలు టిడిపి నాయకులకు ఎలా తెలిశాయో జవాబు చెప్పాలన్నారు. టిడిపి నాయకుల ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. గ్రామంలో జగనన్న కాలనీలకు సంబంధించి అవసరమైన మట్టిన వినియోగించుకునేందుకు ఎకరం రూ.14 లక్షలకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆ మట్టిని తీసుకెళ్ళి జగనన్న కాలనీకి తరలిస్తున్నట్లు తెలిపారు. ఇది పూర్తిగా నిబంధనలకు లోబడి జరుగుతుందని, గ్రామంలోని వారిని విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు తెలియజేశారు. ఇప్పటికైనా అవాస్తవాలను ప్రచారం చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

# చేజర్లలో పేకాటరాయుళ్ళు అరెస్ట్

**నకరికల్లు, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలోని చేజర్ల గ్రామంలో పేకాటరాయుళ్ళను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను పోలీసులు బుధవారం తెలియజేశారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. వారి నుండి రూ.41,200లు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సురేష్ మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా పేకాట వంటి వాటికి పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పరీక్షల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షల నిర్వహణపై స్థానిక డివిజనల్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. 71 కేంద్రాలకు సంబంధించి హాజరైన వారికి సూచనలు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా తగిన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదని తెలిపారు. కాపీయింగ్‌ను ప్రోత్సహించవద్దన్నారు. పరీక్షలను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలన్నారు. నైతిక విలువలను పెంపొందించి మంచి సమాజాన్ని తయారు చేసేందుకు కృషి చేయాలని జిల్లా అధికారి కె.శామ్యూల్ కోరారు. కార్యక్రమంలో అధికారులు ఎన్.ఏ.హుస్సేన్, ఎన్.జ్యోతికిరణ్, కె.పి.బాబురెడ్డి, నాగయ్య, సురేష్, కె.లక్ష్మి, బి.ఎం.సుభాని, బివిఎఎల్ వరప్రసాద్, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఏఏ మధుకుమార్ పాల్గొన్నారు.

# వి.రెడ్డిపాలెంలో రెవిన్యూశాఖ పల్లెనిద్ర

**రొంపిచర్ల, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో తహశీల్దార్ జి.అంకారావు పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ఏపి మోడల్ స్కూల్, కాలేజీని సందర్శించారు. అక్కడ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం రెవిన్యూ, వైద్య సిబ్బందితో గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీపై తహశీల్దార్ అంకారావు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజా ప్రతినిధులు, పెద్దలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు రాహుల్‌గాంధీకి అండగా నిలవాలి

**నరసరావుపేట టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైకాపా, టిడిపి, జనసేన పార్టీలు రాహుల్‌గాంధీకి అండగా నిలవాలని, వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఎంఐఎం నాయకులు మౌలాలి కోరారు. బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీపై పెట్టిన కేసులు రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 30 మంది పార్లమెంట్ సభ్యులు స్పందించాలన్నారు. దేశం కోసం నెహ్రూ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. బిజెపి, అంబానీ, ఆదానీ వంటి వారికి దేశ సంపదను దోచి పెడుతున్నారన్నారు. అధికారంలో ఉన్న వైకాపా, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తానన్న జనసేన ఎందుకు బయటకు రావడం లేదన్నారు. ప్రధాని మోడీ ప్రజాస్వామ్యానికి పూర్తిగా హానికరమన్నారు. పార్లమెంట్‌లో ఎవరూ ఉండకూడదనే నియంతృతాన్ని బిజెపి మానుకోవాలని ఎంఐఎం నాయకులు మౌలాలి డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ నిబంధనలను పాటించకుంటే సమస్యలు

**నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిబంధనలను పాటించకుంటే సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ముఖ్యంగా ఏప్రిల్ 1వతేదీ నుండి తప్పనిసరిగా బంగారు వస్తువులపై హెచ్‌యుఐడి హాల్‌మార్క్ తప్పనిసరిగా ముద్రించాలని రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ తెలియజేశారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనలపై మాట్లాడారు. ఆభరణాలపై తప్పనిసరిగా కోడ్ ఉండాలన్నారు. గతంలో చేసిన వస్తువులకు సైతం హాల్‌మార్క్ బదులు నూతన హెచ్‌యుఐడిని చూపాలన్నారు. హాల్‌మార్క్‌తో ఉన్న ఆభరణాలు చెల్లవన్నారు. రెండు గ్రాముల లోపు ఉన్న వస్తువులపై హెచ్‌యుఐడి అవసరం లేదన్నారు. ఈ నిబంధనలను పాటించకుంటే ఏడాది జైలు, రూ.లక్ష జరిమానా విధిస్తారని తెలిపారు. వ్యాపారులు గమనించి కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ అనుసరించాలని, తర్వాత ఇబ్బందులు పడవద్దని బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ సందర్భంగా తెలియజేశారు.



# నిమ్మకాయల సుభాని మృతికి ఎమ్మెల్యే సంతాపం

**నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** పట్టణంలోని పెద్ద మార్కెట్ సెంటర్‌లో నిమ్మకాయల బిర్యాని వ్యవస్థాపకులు షేక్. నిమ్మకాయల సుభాని ఆకస్మికంగా మృతిచెందారు. పనసతోటలో నివాసమున్న సుభాని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిమ్మకాయల బిర్యానీని ఏర్పాటు చేసి ఆయన పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఎంతో పేరు గడించారన్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో వారి వెంట నిమ్మకాయల బాజీ, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, షేక్.ఖాదర్‌బాషా, అజ్మల్ తదితరులు ఉన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# నూరుశాతం పన్ను వసూళ్ళు లక్ష్యంగా అధికారులు పని చేస్తున్నారు

**నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా నూరుశాతం పన్ను వసూళ్ళు లక్ష్యంగా అధికారులు పని చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే పురపాలక సంఘ పరిధిలో 90 శాతం పన్ను వసూళ్ళు జరిగిందన్నారు. బుధవారం పట్టణం లోని 31,32,33 వార్డుల్లో అధికారుల తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పన్ను వసూళ్ళకు సంబంధించి వడ్డీ మాఫీని వినియోగించుకొని ఎన్నో సంవత్సరాల నుండి పేరుకుపోయిన పన్నులు వసూళ్ళు కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలకు సంబంధించి రూ.2.50 కోట్లు వసూలు చేశారని తెలిపారు. గత ఏడాది రూ.7 కోట్ల పన్ను వసూళ్ళు జరిగిందన్నారు. ఈ ఏడాది రూ.13 కోట్ల నుండి రూ.14 కోట్లు పన్ను వసూళ్ళు చేసేందుకు అధికారులు పని చేస్తున్నారని తెలిపారు. ఇంజనీరింగ్, శానిటేషన్, రెవిన్యూ తదితరశాఖలు బ్రహ్మాండంగా పని చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అదే విధంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, డి.ఈ. ఓ.శ్రీనివాసరావు, టిపిఎస్ అనురాధ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ, జిల్లా పార్టీ కార్యాలయాలతో పాటు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ ఆఫీసర్, అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి, పాతసమితి కార్యాలయం, చెక్‌పోస్ట్, పల్నాడురోడ్డు ప్రాంతాలలో వేడుకలు ఘనంగా జరిగాయన్నారు. 1982 మార్చి 29న తెలుగుదేశం ఆవిర్భవించిందన్నారు. ఎందరో బలహీనవర్గాలకు చెందినవారిని నాయకులుగా పార్టీ తీర్చిదిద్దిందని తెలిపారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని ఎన్టీఆర్ పిలుపునిచ్చారని తెలిపారు. 2024 ఎన్నికల్లో వైకాపా పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోతుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, వేల్పుల సింహాద్రియాదవ్, కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అక్క చెల్లెమ్మలకు అండగా, అన్నగా సిఎం జగన్ నిలిచారు

**నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు అండగా, అన్నగా సిఎం జగన్ నిలిచారని ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టౌన్‌హాల్లో రూరల్ మండలానికి సంబంధించి ఆసరా పథకం కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పాల్గొని పొదుపు సంఘాలకు ఆసరా పథకం ద్వారా ప్రభుత్వం అందించిన చెక్కును అందజేశారు. గ్రూపు సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలో 1757 పొదుపు సంఘాలకు ఈ పథకంలో రూ.11 కోట్ల 75 లక్షల 84వేల 398లు లబ్ది జరిగిందన్నారు. మహిళా సాధికారతకు కృషి చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఆ కుటుంబాలు బాగుంటాయని, మహిళల జీవితాల్లో మరిన్ని కాంతులు వస్తాయని ముఖ్యమంత్రి నమ్మారన్నారు. సుస్థిరమైన ఆదాయం ఆయా కుటుంబాలకు అందేందుకు, జీవనోపాధి అవకాశాలు మెరుగుపడేందుకు రుణమాఫీలో భాగంగా ఈ మొత్తాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. బ్యాంక్‌లు, ప్రభుత్వ అధికారులు మహిళలు నిర్వహించే వ్యాపారాలకు తగిన ప్రోత్సాహం, చేయూత అందిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పీడి బాలునాయక్, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చిట్టిబాబు, వివిధశాఖల అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి ఎన్టీఆర్

**రెంటచింతల, మార్చి 29 ప్రభాతవార్త:** పేదల పెన్నిది స్వర్గీయ ఎన్టీఆర్ అని టీడీపీ నేతలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికీ పేద ప్రజలు తమ గృహాల్లో ఎన్టీఆర్ చిత్రపటాన్ని పెట్టుకొని పూజిస్తున్నారన్నారు. అంతటి మహనీయుడైన ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చప్పారపు అబ్బిరెడ్డి, ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, గొంటు సుమంత్‌రెడ్డి, చపారపు లక్ష్మారెడ్డి, బోయిన మల్లయ్య, కావూరి నాగయ్య, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

**మాచర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని చాటిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టీడీపీ నేతలు అన్నారు. మాచర్ల పట్టణంలో బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రూ. 2 లకే కేజీ బియ్యం పథకంతో పేద వారికి ఆకలి తీర్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పార్టీ స్థాపించిన అతి కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, పంగులూరి అంజయ్య, సాతులూరి కుమార్, వజ్రంనాయక్, బాబుఖాన్, గుండాల శ్రీను, యర్రం పోలిరెడ్డి, మంజుల వెంకటేశ్వర్లు, బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే వైకాపా ధ్యేయం

.ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**శావల్యాపురం, మార్చి29, ప్రభాతవార్త:** మహిళా సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలోని బొల్లా హనుమయ్య మాణిక్యమ్మ కళ్యాణ వేదిక నందు వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో వైకాపా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలన్నింటిని నూటికి నూరు శాతం అమలు చేసిన ప్రభుత్వం తమదన్నారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ఓర్వలేక తెదేపా దుష్ప్రచారం చేస్తుందని విమర్శించారు. వినుకొండ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి వైకాపా నాలుగేళ్ళ పాలనలో జరిగిందని చెప్పారు. అనంతరం మండల పరిధిలోని 706 డ్వాక్రా గ్రూపు మహిళలకు రూ.5.51 కోట్ల చెక్కును ఎమ్మెల్యే బొల్లా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి చుండూరి వెంకటేశ్వర్లు, ఎంపిడివో సీతారామయ్య, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, వివిధ శాఖల అధికారులు, మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకు బహుమతులు

**వినుకొండ, మార్చి29, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా లెవల్ ఒలంపియాడ్ పరీక్షల్లో స్థానిక శ్రీ చైతన్య టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నారు. మ్యాథ్స్ ఒలంపియాడ్ నందు ప్రథమ, తృతీయ బహుమతులు, గోల్డ్ మెడల్స్ 26, ప్రత్యేక బహుమతులు 4, కన్సోలేషన్ బహుమతులు 32. మెరిట్ పత్రాలు 65 మొత్తంగా 129 బహుమతులు సాధించినట్లు స్కూల్ యానమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆదినారాయణ, ఏపీఎం అంజయ్య, ఆర్ఐ సురేంద్ర, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్ రవీంద్ర, ఏవో సుభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓట్ల తొలగింపుపై తహశీల్దార్‌కు తెదేపా వినతి

**నూజెండ్ల, మార్చి29, ప్రభాతవార్త:** తెదేపా సానుభూతిపరుల ఓట్లను టార్గెట్ చేసి వైకాపా నాయకులు ఫారం 7తో దరఖాస్తు చేశారని దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తెదేపా నాయకులు మండల తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు డిఎల్‌డిఏ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు, ఎండ్లూరి వెంకట్రావు, గంగినేని బ్రహ్మయ్య, సుబ్బారావు, కుమారస్వామి, గురుస్వామి, బత్తుల సుబ్బారావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి పేరయ్య, రోడ్డా వీరాంజనేయరెడ్డి, సోమేపల్లి బ్రహ్మయ్య, కొమ్మ శ్రీనివాసులు, గంగవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం

**దాచేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** నారాయణపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బెల్లంకొండ చంద్రశేఖర్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేతలు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్థాపించి పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కావాలనే నినాదంతో అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత ఒక్క నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల తెదేపా నేతలు ఐటిడిపి ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# శ్రీరామ నవమికి ముస్తాబవుతున్న రామాలయం

**దాచేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:** లోక కళ్యాణార్ధం నిర్వహించే శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని వివిధ రామాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. జగధభి రాముడి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బుధవారం సన్నాహాలు చేస్తున్నారు. స్థానిక బొడ్రాయి సెంటర్‌లోని రామాలయంకు కొత్త రంగులతో దేవాలయాన్ని విద్యుత్ కాంతులతో విరాజిల్లుతుంది. దేవాలయం ముందు చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల సహాయ సహకారంతో గురువారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు.

# మండలంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నకరికల్లు, మార్చి 29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, వాడవాడలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను పార్టీ శ్రేణులు నిర్వహించాయన్నారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించామని తెలియజేశారు. ప్రతి పేదవాడికి కూడు, గుడ్డ అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ టిడిపి పార్టీని స్థాపించారని తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తుందన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ఇవే ఫలితాలను రాబోయే సార్వత్రిక ఎన్నికల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఎదురవుతాయని తెలియజేశారు. సాంకేతిక విప్లవాన్ని చంద్రబాబునాయుడు రాష్ట్రానికి అంధించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారని ఈ సందర్భంగా వివరించారు. ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజలకు, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ శ్రేణులకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఏప్రిల్ నెలలో టిడ్కో గృహ ప్రవేశాలు

**నరసరావుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** ఏప్రిల్ నెలలో టిడ్కో లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేస్తారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపరిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఏపి టిడ్కో కాలనీని ఆయన సందర్శించారు. అక్కడ చేపట్టిన ప్రధాన రహదారిపై వంతెన వ్యవహారం, చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన పార్కు, మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్ తదితర పనులను ఆయన పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. అనంతరం లబ్దిదారులకు రూ.450లతో 2 కె.వి. సామర్థ్యం గల విద్యుత్ కోసం 614 మంది లబ్దిదారులు దరఖాస్తులను ఈ సందర్భంగా స్వీకరించారు. ఇప్పటికే రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తైందన్నారు. రైలు పట్టాల కింద పైపులైన్ వేసేందుకు త్రాగునీటి అవసరాల నిమిత్తం రైల్వేశాఖను సంప్రదించామని తెలియజేశారు. ఏప్రిల్ 15వతేదీ నాటికి విద్యుత్ కనెక్షన్లు ఇస్తారని తెలిపారు. లబ్దిదారులందరూ గృహ ప్రవేశాలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, డి.ఈ. ఓలేటి శ్రీనివాసరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



# 500 మంది ఫైటర్స్‌తో యాక్షన్ ఎపిసోడ్

డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీస్, రోల్స్ చేస్తూ హీరోగా తనదైన వెర్సటాలిటీ తో మెప్పిస్తున్న స్టార్ నందమూరి కళ్యాణ్ రామ్.. ఆయన తాజా చిత్రం డెవిల్... దేవాన్ష్ నామా సమర్పణలో అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై నవీన్‌మేడారం దర్శకత్వంలో అభిషేక్ నామా ఈ పీరియాడిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కు చేరు కుంది. ప్రస్తు తం క్లైమాక్స్ చిత్రీకరిస్తున్నారు. 500 మందితో ఈ ఫైట్‌ను తెర కెక్కించటం విశేషం.. నిర్మాత అభిషేక్ నామా మాట్లాడుతూ, మా బ్యానర్‌లో ప్రతిష్టా త్మకంగా రూపు దిద్దుకుంటున్న చిత్రమన్నారు. కొత్త సినిమాల ను ప్రేక్షకులకు అందించాలనే తపన ఉన్న మా నందమూరి కళ్యాణ్ రామ్ మరో



డిఫరెంట్ అవతార్‌లో ఆకట్టుకోబోతున్నారని అన్నారు. సినిమా అనుకున్న ప్లానింగ్ ప్రకారం జరుగు తోం దన్నారు. ప్రస్తుతం క్లైమాక్స్‌ను చిత్రీకరిస్తున్నా మని తెలిపారు. త్వరలో మరిన్ని అప్‌డేట్స్‌ను అందిస్తామన్నారు.

# 'గేమ్ చేంజర్' ఫస్ట్‌లుక్



గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ గేమ్ చేంజర్ అనే టైటిల్‌ను ప్రకటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్ ఈమూవీని నిర్మిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియో, ఫస్ట్‌లుక్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఇందులో ఆయన బైక్‌పై కూర్చుని వెనక్కి తిరిగి చూస్తున్న స్టైలిష్ లుక్‌లో చరణ్ కన్పిస్తు న్నారు. ఈచిత్రంలో కియారా అద్వానీ, అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాం త్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.

# సంబరాలతో సేవ చేస్తున్న 'నాట్స్'

సరిగ్గా వందేళ్ల క్రితం తెలుగు వారందరూ సగర్వంగా ఇతను మావాడు అని చెప్పుకునే ముగ్గురు తెలుగు సినిమా మహనీయులు జన్మించారు. వారే ఘంటసాల, అల్లు రామలింగయ్య, నందమూరి తారక రామారావు.. వీరి శతజయంతి ఉత్సవాలను మే 26,27,28 తేదీల్లో న్యూజెర్సీలో ఘనంగా నిర్వహించటానికి భారీ ఏర్పాట్లు చేస్తోంది 'నాట్స్' (ఉత్తర అమెరికా తెలుగు సమితి)... ఎంతో ప్రేమతో నిర్వహిస్తున్న ఈ వేడుకల వివరాలను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నాట్స్



ప్రెసిడెంట్ బాపు నూతి, కన్వీనర్ శ్రీధర్ అప్పసాని, డిప్యూటీ కన్వీనర్ రాజ్ అల్లాడ మీడియాతో మాట్లాడారు. ముఖ్యఅతిథులుగా ప్రముఖనిర్మాత అల్లు అరవింద్, జయసుధ, ఆస్కార్ గ్రహీత చంద్రబోస్, సాయికుమార్, ఆలీ, ఆది సాయికుమార్‌లతో పాటు అవసరాల శ్రీనివాస్, దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, బి.గోపాల్, గోపీచంద్ మలినేని, సిరాశ్రీ, గాయకులు సింహ, దినకర్ పాల్గొన్నారు. నాట్స్ అధ్యక్షుడు బాపు నూతి మాట్లాడుతూ, తెలుగువారికి ఏకష్టం వచ్చినా తమవంతు పరిష్కారం చూపించటమే కాకుండా అక్కడున్న తెలుగువారికి సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని నాట్స్ సమకూరుస్తుం దన్నారు. ఈ ఏడాది సంబరాల్లో భాగంగా తెలుగు పెద్దల శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నా మన్నారు.తెలుగు పరిశ్రమ నుంచి ప్రముఖులు ఎంతో మంది అమెరికాలోని న్యూజెర్సీకి వచ్చిన పాల్గొననున్నారని తెలిపారు.



న్యూ ఫోటో లుక్: సాక్షి అగర్వాల్

# శ్రీరామనవమి సందర్భంగా 'ఆదిపురుష్' ప్రమోషన్స్

ఇండియన్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా 'ఆదిపురుష్'.. రామాయణ ఇతిహాసం ఆధారంగా రూపొందిన ఈ మూవీ జూన్ 16న విడుదల కానుంది.. శ్రీరామ నవమి నుంచి దేశ్యాప్తంగా ప్రమోషన్స్ మొదలు కానున్నాయి.. ఈసందర్భంగా దర్శకుడు ఓంరౌత్, నిర్మాత భూషణ్‌కుమార్ మాతా వైష్ణోదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీస్సులు అందుకున్నారు.. ఈఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీగా నిలిచిన ఆదిపురుష్‌లోప్రభాస్ శ్రీరాముడి



గా, కృతిసనన్ సీతగా, సైఫ్‌ఆలీఖాన్ రావణాసురుడుగా నటించారు.. హనుమంతుడిగా సన్నీ సింగ్ నటించారు. చెడుపై గెలిచిన మంచిని చూపిస్తూ... ఆధునిక కాలానికి అన్వయించి రాబోతున్న ఆదిపురుష్‌తో ప్రభాస్ మరో భారీ హిట్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇప్పటికే అన్నికార్యక్రమాలు

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్‌అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. హీరోయిన్‌గా నటించిన అతుల్య రవి మీడియాతో మాట్లాడారు**



**తెలుగు పరిశ్రమలోకి రావటం ఎలా అన్పిస్తోంది?**

తెలుగు పరిశ్రమలోకి రావాలని బలంగా కోరుకున్నాను. దేవుడి దయ వలన మైత్రీ మూవీస్, క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి ప్రముఖ సంస్థలు నిర్మిస్తున్న పక్కా కమర్షియల్ మూవీలో అవకాశం రావటం ఆనందంగా ఉంది. కథ చెప్పినపుడే చాలా నచ్చింది.. అంతకుముందే కిరణ్‌అబ్బవరంతో ఎస్‌ఆర్ కళ్యాణ

## ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.

మండపం సినిమా చేశాను. చాలా నచ్చింది

**కథలో మీకు నచ్చిన ఎలిమెంట్స్ ఏంటి?**

మీటర్ పక్కా కమర్షియల్ మూవీ. ఇందులో అద్భుతమైన ఎమోషన్స్ కూడ ఉన్నాయి.. ఒక కమర్షియల్ సినిమాలో ఎమోషన్స్ ఉన్నపుడు అందరూ కనెక్ట్ అవుతారు.. పాటలకు కూడ చాలా బాగున్నాయి.. భారీసెట్‌లో ఒక సాంగ్ చేశాం.. ఫాదర్ సెంటిమెంట్ కీలకంగా ఉంటుంది.

**తెలుగు ఎపుడు నేర్చుకున్నారు?**

మీటర్ సినిమా చేస్తున్నపుడే (నవ్వుతూ).. సినిమాలు చూస్తూ, టీంతో మాట్లాడుతున్నపుడు అలా వచ్చే సింది.. ఇంకా చక్కగా నేర్చుకోవాలి.

**మీటర్‌లో మీపాత్రలో ఎలా ఉంటుంది?**

ఇందులో నాపాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. అబ్బాయిలు అంటే ఇష్టం లేని పాత్రలో కన్పిస్తాను.. నా పాత్ర సీరియస్‌గా ఉంటుంది. కానీ అందులో నుంచే కామెడీ జనరేట్ అవుతుంది.. నా పాత్ర ఫస్ట్‌హాఫ్‌లో చాలా కామెడీగా ఉంటుంది.

**ఇది మీకు కొత్త పరిశ్రమ కదా.. దీనికి అలవాటు పడటానికి ఎంత సమయం పట్టింది?**

నాకు అలాంటి ఫీలే లేదండి. .కథ విన్నపుడే చాలా కంఫర్ట్‌బుల్‌గా అన్పించింది.. లుక్ టెస్ట్ అయిన తర్వాత నేరుగా షూటింగ్‌కు వెళ్లాం.. కిరణ్‌గారు కూడ చాలా ఫ్రెండ్లీ .

**ఎలాంటి జోనర్స్ చేయాలని ఉంది?**

ఫీల్‌గుడ్ లవ్ స్టోరీస్ చేయాలని ఉంది.. అలాగే రస్టిక్ సినిమాలు కూడ చేయాలని ఉంది..

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

తమిళలో హారీష్ కళ్యాణ్‌తో డిజల్ సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# రామ్ పోతినేని మూవీ రిలీజ్ డేట్

బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం బోయపాటిరాపో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఈచిత్రంలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తోపాటు యాక్షన్, మాస్ ఎక్కువగా ఉండబోతున్నాయి.. పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తు



న్నారు. తాజాగా ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. అక్టోబర్ 20న థియేటర్లలోకి రానుంది. మాస్‌తోపాటు ఫ్యామిలీస్‌ను మెప్పించే సినిమాకి ఇది సరైన తేదీ. అని పేర్కొన్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో రామ్ తన చేతితో గంగిరెరడ్డిని లాగుతూ పోస్టర్‌లో రగ్డ్, మాస్‌గా కన్పించారు. బోయపాటి శ్రీను రామ్‌ను మాస్ క్యారెక్టర్‌లో చూపిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం అన్ని సౌత్ భాషల్లో విడుదల కానుంది.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో 'మ్యూజిక్ స్కూల్'

షర్మన్ జోషి, శ్రియాశరణ్, పాన్ సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం మ్యూజిక్ స్కూల్.. ఇళయరాజా సంగీతం సారథ్యం వహిస్తున్న మల్టీలింగ్వల్ మ్యూజికల్ మూవీ మే12న విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ దిల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. అనంతరం దిల్ రాజు మాట్లాడారు.. సినిమాపై ప్యాషన్ ఎలా ఉంటుందనటానికి ఇది ఉదాహరణగా తెలిపారు. దర్శకుడు పాపారావు సినిమాపై ప్యాషన్‌తో తన జాబ్‌కి రిజైన్ చేసి సినిమా రంగంలోకి రావటం జరిగిందన్నారు. ఇపుడు ఎడ్యుకేషన్‌లో పిల్లలు చాలా ఒత్తిడికి గురవుతున్నారన్నారు.. ఫ్యామిలీస్‌లో



ఉండే సమస్య ఇపుడు పిల్లలపై ఎడ్యుకేషన్ వల్ల ఎంత ప్రెషర్ పడుతుందనేది తెలియజేసేలా ఈ చిత్రం ఉంటుందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి, పాపారావు బియ్యాల ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు తల్లిదండ్రులు, టీచర్స్, సమాజం పిల్లలపై చదువు పేరుతో ఒత్తిడిని పెంచేస్తున్నారని అన్నారు. నిజానికి ఇదొక సీరియస్ పాంట్ అన్నారు. అయితే దీన్ని సంగీత రూపంలో వినోదాత్మకంగా చెప్పటానికి ప్రయత్నిస్తున్నామన్నారు. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. యామిని ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈచిత్రానికి హిందీ, తెలుగు చిత్రీకరించి తమిళంలో అనువాదం చేసి మే12న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. హిందీలో పివిఆర్, తెలుగులో దిల్‌రాజు ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.

# 'మిస్టర్ బ్రహ్మ' ఏంటి ఈ డ్రామా?

మేఘాంశ్ శ్రీహరి, రియా సచ్‌దేవ ప్రధానపాత్రల్లో నూతన దర్శకుడు జి.భవానీశంకర్ దర్శ కత్వంలో ఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై సంధ్యారాణి, స్వ రూపరాణి నిర్మిస్తున్న చిత్రం మిస్టర్ బ్రహ్మ ఏంటి ఈ డ్రామా?తాజాగా ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది.. హీరో మంచు మనోజ్ క్లాప్ ఇచ్చారు. చోటా కెనాయుడు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు బాబీ కొల్లి గౌరవ దర్శకత్వం వహించారు.. మంచ మనోజ్, బాబీ కొల్లి, చోటా కెనాయుడు టైటిల్ పోస్టర్ ను విడుదల చేశారు. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ యూనిట్‌కు శుభా శీస్సులు తెలిపారు ప్రముఖ తారాగణం నటిస్తోంది. హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ, మా నిర్మాతలు చాలా గొప్ప సపోర్ట్ ఇచ్చారన్నారు. నిర్మాతకు మరోసారి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు భవానీ శంకర్ మాట్లాడూత, ఈ కథను ఎక్కడా రాజీపడకుండా గొప్పగా నిర్మిస్తున్న నిర్మాతలకు ధన్యవాదాలు అన్నారు. గోపీసుందర్, రియా సచ్‌దేవ, నిర్మాత మాట్లాడారు.



# 'శాకుంతలం' బ్యూటిఫుల్ ఫ్యామిలీ డ్రామా

ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'శాకుంతలం'.. పౌరాణిక ప్రేమకథా చిత్రంగా ప్రేక్షకుల ముందకు రాబోతోంది. ఇందులోఎపిక్ లవ్‌స్టోరీ ఉంది. సమంత, దేవ్ మోహన్ జంటగా నటించారు. ఈ విజువల్ వండర్ ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 14న రిలీజ్ కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా శాకుంతలం నుంచి రూపొందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజు సమర్పణలో గుణ టీంవర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా మూవీని నిర్మిస్తున్నారు. 3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల వద్దకు రాబోతోంది.. తాజాగా త్రీడీ ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని 3డి టెక్నాలజీలోకి మార్చాలనే ఆలోచన దిల్‌రాజుగారిదే



అన్నారు.. అందుకు ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు.. మన మైథాలజీని ఇలా త్రీడీలో సినిమా చేయటం ఇదే తొలిసారి అన్నారు. మన సంస్కృతిని సెలబ్రేట్ చేసుకుంటున్నామని అన్నారు. 3డిలో ఈచిత్రా న్ని చూసి అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ ప్రవీణ్ పూడి, రైటర్ సాయిమాధవ్ బుర్రా, నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు గుణశేఖర్, తదితరులు మాట్లాడారు.

# కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదుల తీవ్ర నిరసన



**న్యూఢిల్లీ, మార్చి 29:** పదవీ విరమణచేసిన న్యాయమూర్తులు, న్యాయ అధికారులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్తంగా 320 మంది న్యాయవాదులు స్పందించారు. యాంటి ఇండియా గ్యాంగ్ అని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన న్యాయవాదులు వెంటనే తన వ్యాఖ్యలను బహిరంగంగా ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. సీనియర్ న్యాయవాదులు ఇక్బాల్ చాగ్లా, జనక్ ద్వారకాదాస్,కపిల్‌సిబల్, ఎఎం శింఘ్వీ, దుష్యంత్‌దవే, అరవింద్ దతార్; రాజు రామచంద్రన్, సియుసింగ్, శ్రీరామ్ పంచు, ఆర్.వైగై, గోపాల్ శంకరనారాయణన్, నిత్యా రామకృష్ణన్, న్యాయవాదులుప్రశాంత్‌భూషణ్, పాడన్ ఫరాసత్, మరికొందరు ఇతర హైకోర్టుల్లోని న్యాయవాదులు కూడా ఈ లేఖపై స్పందించారు. మంత్రిచేసిన వ్యాఖ్యలను బట్టి అసమ్మతిని ఎట్టిపరిస్థితుల్లోను సహించలేదన్న సంకేతాలిచ్చినట్లుగా ఉందని వారన్నారు. ఇలాంటి అభిశంసన వ్యాఖ్యలు అత్యున్నతస్థాయి కార్యాలయంలో ఉన్న న్యాయశాఖ మంత్రి వంటివారు చేయడం సమర్థనీయం కాదన్నారు. ఎవరినైతే కేంద్రమంత్రి యాంటీగ్యాంగ్ అని సంభోధించారో వారంతా కూడా తమ జీవితాన్ని చట్టాలనుపరిరక్షించేందుకే అంకితంచేసినవారని, అలాంటి వారిపై మరింత బాహాటంగా విమర్శించడం మంచి సాంప్రదాయం కాదన్నారు. అంతేకాకుండా ఎంపిగా కిరణ్‌రిజిజు పార్లమెంటులోచేసిన ప్రమాణాన్ని కూడా వారు గుర్తుచేసారు. రాజ్యాంగవ్యవస్థలను పరిరక్షిస్తాననని, దేశ సార్వభౌమత్వం, సమగ్రటను పరిరక్షించేందుకు ప్రజాప్రతినిధిగా కట్టుబడి ఉంటానని చేసిన ప్రమాణం గుర్తుచేసుకోవాలనిసూచించారు. ఒక న్యాయశాఖ మంత్రిగా న్యాయ వ్యవస్థను పరిరక్షిం చాల్సిన బాధ్యత ఆయ నకు ఉందని, పూర్వ ప్రస్తుత వ్యవస్థలు ఏవైనా సరే ఆయనదే పరిరక్షణ బాధ్యత అన్నారు. కొందరు రిటైర్డ్ న్యాయ మూర్తులపై ఆయన అభిప్రాయం వ్యతిరేకంగా ఉన్నంతమాత్రాన ఇలాంటి అపరిపూర్ణ వ్యాఖ్యలుచేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను న్యాయమూర్తులపైకి, న్యాయవ్యవస్థపైకి రెచ్చగొట్టేవిగా ఉంటాయన్నది గుర్తుంచుకోవాలని, ఇలాంటి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారన్నారు. రిటైర్డ్ న్యాయమూర్తులకు మన జాతి దేశం ఎంతో రుణపడి ఉందని పేర్కొన్నారు.

# ఎక్కడైతే గత ఎన్నికల్లో 'మోడీ' వ్యాఖ్యలు చేసారో

## మళ్లీ అక్కడినుంచే రాహుల్

## ఎన్నికల ప్రచారానికి సిద్ధం!



**కోలార్‌నుంచే కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం**

**బెంగళూరు, మార్చి 29:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో ఇక రాజకీయ పార్టీలు తమతమ ప్రచారాలను ఉధృతంచేస్తున్నాయి. అధికారంలో ఉన్న బిజెపి ఇప్పటికే ప్రచారాన్ని ఇప్పటికే ప్రారంభించింది. ప్రధానిమోడీ ఇప్పటికే రాష్ట్రంలో రెండు పర్యాయాలకుపైబడి పర్యటించారు. అనేకప్రాజెక్టులను ప్రారంభించారు. భూమిపూజలు నిర్వహించారు. ఇక ప్రతిపక్షాలు కూడా అదేవిధంగా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ కూడా తన ప్రచార ప్రణాళికను సిద్ధంచేసింది. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గత ఎన్నికల్లో ఎక్కడైతే మోడీపై వ్యాఖ్యలుచేసారో అదే ప్రాంతంనుంచి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టనున్నారు. కోలార్‌లోని ఎన్నికల ర్యాలీలోనే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయి ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష, ఎంపిపదవిపైకూడా అనర్హత వేటును తెచ్చిపెట్టాయి. అయితే మరింత పట్టుదలతో రాహుల్ తన ప్రచారాన్ని ముమ్మురం చేస్తున్నారు. గత ఎన్నికల్లో వివాదానికి కేంద్ర బిందువుగా మారిన కోలార్‌నుంచే ఆయన ఈ సారి కూడా వచ్చేనెల ఐదవ తేదీనుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌మాట్లాడుతూ రాహుల్‌గాంధీ కోలార్‌కు వచ్చి ఆయన సత్యమేవ జయతే ర్యాలీని ప్రారంభిస్తారని, మేం ఇప్పటికే ఎన్నికల ర్యాలీని ఇక్కడినుంచే ప్రారంభించాలని కోరినట్లు డికెఎస్ తెలిపారు. 2019ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన మెగా ర్యాలీలో రాహుల్‌గాంధీ దొంగ లంతా ఇలా మోదీ ఇంటిపేరునే ఎందుకు పెట్టుకుంటారో తనకు తెలియడంలేదని అన్నారు. పరోక్షంగా ప్రధాని మోడీతో పాటు పరారీలో ఉన్న వ్యాపారులు లలిత్‌మోడీ, నీరవ్‌మోడీల నుద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. బిజెపి ఈ వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరం చెపుతూ ఒబిసిని అవమానించారని పూర్ణేష్‌మోడీ అనే పార్టీనేత క్రిమినల్‌ పరువునష్టం కేసును దాఖలుచేసారు. రాహుల్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. కేసు విచారణకొనిమేరం లోక్‌సభలో అనర్హతవేటును రాహుల్ చవిచూసారు. అయితే ఆయన ఉన్నతన్యాయస్థానంలో సవాల్‌చేస్తున్నారు. 18 విపక్ష పార్టీలు ప్రభుత్వచర్యను తీవ్రంగా వ్యతిరేకించాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే కాంగ్రెస్ విపక్ష కూటమిని ఏకీకృతంచేసే చర్యలు ప్రారంభించింది. 2018లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కర్నాటకలో జెడిఎస్‌తోకలుసుకలిపింది. అయితే ఏడాది తర్వాతనే ప్రభుత్వం కుప్పకూలింది. ఎమ్మెల్యేలు వ్యతిరేకతతో పార్టీ ఫిరాయింపులతో ప్రభుత్వం కూలి పోయింది. అయితే ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగానే పోటీచేస్తోంది. ఈసారి ఎన్నికల్లో హంగ్ అసెంబ్లీ ఉండదని, ఏకైక అతిపెద్దపార్టీగా కాంగ్రెస్ అవతరిస్తుందని డికె శివకుమార్ చెప్పారు. కోలార్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే కె.శ్రీనివాసగౌడ కుమారస్వామి పార్టీకి వెళ్లిపోయారు. సీనియర్‌పార్టీ నాయకుడు సిద్దరామయ్య కోలార్‌నుంచి తన రెండో నియోజకవర్గంగా పోటీకి అంగీకరిస్తారా అన్న అంశంపై శివకుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేవలం ఒకనియోజకవర్గం నుంచే పోటీకి దరఖాస్తు చేసారని, రెండో నియోజకవర్గం అనేది పార్టీ ఎన్నికల కమిటీ నిర్ణయిస్తుందని స్పష్టంచేసారు.

# వయనాడ్ ఉప ఎన్నికపై స్పందించిన సిఇసి



**న్యూఢిల్లీ, మార్చి 29:** కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ సమయంలోనే కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకటిస్తుందని సమాచారం. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈ స్థానం నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విజయం సాధించారు. అయితే ఆయన పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు పడడంతో వయనాడ్ స్థానం ఖాళీ అయినట్లు లోక్‌సభ సచివాలయం ఇదివరకే ప్రకటించింది. తాజాగా దీనిపై సిఇసి రాజీవ్‌కుమార్ స్పందించారు. వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక ప్రకటించడానికి ఎలాంటి హడావుడి లేదు. రాహుల్ అప్పీల్ చేసుకోవడానికి ట్రయల్ కోర్టు నెలరోజుల సమయం ఇచ్చింది. మేం వేచి చూస్తాం. ఆ గడువు తర్వాత మేం స్పందిస్తాం అని రాజీవ్ కుమార్ వెల్లడించారు. చట్ట ప్రకారం ఆ స్థానం ఖాళీ అయినట్లు ప్రకటించిన నాటి నుంచి ఆరు నెలల్లో దానికి ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అయితే మిగిలిన పదవీకాలం సంవత్సరంలోపే ఉంటే, అప్పుడు ఎన్నిక నిర్వహించాల్సిన పని లేదని చెప్పారు. కానీ వయనాడ్ విషయంలో అది ఏడాదికి మించి ఉంది. మోదీ ఇంటిపేరును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై నమోదైన పరువునష్టం కేసులో సూరత్ కోర్టు రాహుల్‌కు ఇటీవల రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం విదితమే. ఈ తీర్పు వెలువడిన 24 గంటల్లోపే లోక్‌సభ సచివాలయం రాహుల్‌పై చర్యలు తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం కింద, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసింది.

# ప్రజాస్వామ్యానికి తల్లివంటిది భారత్

## వర్చువల్ అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థకు తల్లివంటిదని తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఒక్కకార్యాచరణ భారతప్రజల సమిష్టి కృషితోనే కొనసాగించామని అందువల్లనే నేటికీ భారత్‌ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నదని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ప్రజాసామవ్యంపై నిర్వహించిన సదస్సులో మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచంలో భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా రూపాంతరం చెందుతున్నదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థవల్లనే సాధ్యం అవుతున్నదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూనే భారత్ అతిపెద్ద వేగంగా రూపొందుతున్న ఆర్థికవ్యవస్థగా మారుతున్నదన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య వ్యవస్థకు ఈనిదర్శనం ఒక్కటి చాలని అన్నారు. అమెరికా అద్యక్షుడు జోబైడెన్; కోస్టారికా అధ్యక్షుడు రోడ్రిగో ఛావెస్ రోబుల్స్, జాంబియా అధ్యక్షుడు హకైండే హిచిలేమా, నెదర్లాండ్స్ ప్రధాని మార్క్ రూట్, దక్షిణకొరియా అద్యక్షుడు యూన్‌సుక్ యేల్ తదితరులు కూడా ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంతోనే ఆర్థికవృద్ధిసాధ్యం అవుతుందని ఆయన అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ ఈ సదస్సుప్లీనరీకి అధ్యక్షత వహించారు. ప్రజలు తమకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకునే స్వేచ్ఛ వారికిఉందని మన ప్రాచీన గ్రంథం మహాభారతంలోనే నిర్వచించారని మన పవిత్ర వేదాల్లో కూడా రాజకీయ అధికారాలను విశాలదృక్పథం కలిగిన సంస్థలతో చర్చించిన తర్వాతనే ప్రస్తా వించా యన్నారు. ఆనాడు ఈనాడు కూడా కొన్ని స్వతంత్ర దేశాల్లో వారసత్వంగా పాలకులు రాలేదనడానికి సాక్ష్యాలున్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత్ తల్లి వంటిదని, ఈ వ్యవస్థ కేవలం ఒక నిర్మాణక్రమం కాదని, ఇదొక స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి మానవుని ఆకాంక్షలకు అనుగుణంగా సర్వమానవ సమానత్వం కోసం రూపొందిన వ్యవస్థ అని ఆయన అన్నారు. అందువల్లనే నేడు మనం సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ నినాదంతో సమ్మిళిత వృద్ధిని కాంక్షిస్తూ ముందుకువెళుతున్నామన్నారు. జీవనశైలిని మార్చుకోవడంద్వారా వాతావరణంలో మార్పులకోసం, లేదా జలవనరుల సంరక్షణ, నిర్దేశిత జలవనరుల నిల్వ, ప్రతి ఒక్కరికి స్వచ్ఛ వంటగ్యాస్ పంపిణీ ఇలా అన్నీ కూడా ప్రజలందరి సమిష్టి సహకారంతోనే సాధించగలిగామన్నారు. కొవిడ్ సమయంలో కూడా ప్రజల సమిష్టి కార్యాచరణ ఇందుకు నిదర్శనంగా నిలిచిందని అన్నారు. కొవిడ్ కాలంనుంచే భారత్ వ్యాక్సిన్ మైత్రి కార్యాచరణతో ముందుకు వెళ్లిందని వసుదైవ కుటుంబకం మంత్రంతో వెళ్లిందన్నారు.

# ఒకే విడత పోలింగ్‌లో

## బిజెపి, జెడిఎస్‌లకే సవాళ్లు!



**బెంగళూరు, మార్చి 29:** కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ఇపుడు అన్ని రాజకీయ పార్టీలకు సవాళ్లు విసురుతున్నాయి. అటు కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా బిజెపి మళ్లీ అధికారంలోకి రాగలదా అన్న చర్చలతోపాటు జెడిఎస్ భవిష్యత్తును కూడా ఈ ఎన్నికలు నిర్ణయించేవిగా మారుతున్నాయి. కర్ణాటకలోకూడా జెడిఎస్‌తో బిఆర్‌ఎస్ అవగాహనకు వస్తుందన్న సమాచారంతో జెడిఎస్‌కూడా ఈసారి ఎన్నికలను కీలకంగా ప్రభావితంచేయగలదన్న అంచనాలున్నాయి. మే 10వ తేదీ ఎన్నికలు, 13వ తేదీ ఓట్లలెక్కింపు. ఒకేదశలో ఎన్నికల నిర్వహణ వల్ల అన్ని పార్టీలకు కూడా పెనుసవాలుగా మారుతోంది. 5.21 కోట్లమంది ఓటర్లు ఉన్న కర్ణాటకలో మొదటిసారి ఓటుహక్కు ఉన్న యువ ఓటర్లు కూడా అత్యధికంగానే ఉన్నారు. 224 మందిసభ్యులున్న అసెంబ్లీకి బిజెపి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందాలు ముఖ్యఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్‌కు ఒకేవిడతగా పోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తిచేసాయి. అయితే ఈనిర్ణయం బిజెపికి కొంత చేటుతెస్తుందని, ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉన్న కర్ణాటకలో అధికార బిజెపికి కొంత నష్టం తెస్తుందన్న అంచనాలున్నాయి. ఎక్కువదశల్లో జరిగిన ఎన్నికలతో అక్కడక్కడా వచ్చిన సమస్యలకు చికిత్సచేసుకుంటూ అధికార పార్టీ ముందుకు పోవడంవల్ల ఆపార్టీకి మేలు కలిగింది. లోక్‌సభ మాజీ సభ్యులు విఎస్ ఉగ్రప్ప ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. 1985లో మొదటి విడత పోలింగ్‌ముగిసిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డేకు ఇంటెలిజెన్స్ నివేదికలు అందాయి. అధికార జనతాపార్టీ వెనుకబడుతోందని సమాచారం వచ్చింది. అదనపు ఎన్నికల మేనిఫెస్టోలో పార్టీ కిలోరెండురూపాయల బియ్యం, చీరెధోతీ వంటివి పంపిణీచేస్తామని ప్రకటించింది. దీనితో అసెంబ్లీలో పార్టీ మొత్తం 139 స్థానాలను గెలుచుకోగలిగిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిర్ణయం స్వాగతించదగినదేనని ఉగ్రప్ప పేర్కొన్నారు. దీనివల్ల నిష్పాక్షిక పోలింగ్‌కు వీలు కలుగుతుందన్నారు. పార్టీకి కర్ణాటక దక్షిణాది గేట్‌వేగా నిలుస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ చరిష్మాపైనే బిజెపి ఎక్కువ ఆధారపడుతోంది. ప్రభుత్వ వ్యతిరేక గాలిని మోడీప్రచారంతో తిప్పికొట్టవచ్చని బసవరాజ్‌బొమ్మై ప్రభుత్వం భావిస్తోంది. ఒకేవిడతగా జరిగే ఎన్నికల ప్రచారం వల్లకొంత నష్టం బిజెపికే ఎదురవుతుందన్న అంచనాలుకూడా లేకపోలేదు. రెండు విడతల పోలింగ్ ఉంటే ప్రధానిమోడీ విస్తృతంగా ప్రచారానికి వీలు కలిగేదని ఇపుడు ఒకే విడతగాజరుగుతోందని మరొక పరిశీలకుడు వ్యాఖ్యానించాడు. 2018 ఎన్నికల్లో బిజెపి 104స్థానాలను గెలిచింది. అలాగే ప్రాంతీయంగా ఉన్న జెడిఎస్‌కు కూడా ఒకేవిడత ఎన్నికలు నష్టమే. మాజీ ప్రధాని దేవేగౌడ, మ ఆజీ ముఖ్యమంత్రి హెచ్‌డికుమారస్వామిలే ప్రచారంచేయాల్సి ఉంటుంది. ఈసారి ఎన్నికల్లో తానుప్రచారానికి వస్తానని జెడిఎస్‌కు ఎన్నికల ప్రచారంచేస్తానని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇచ్చిన హామీ కొంతమేర ఆపార్టీకి మేలుచేస్తుందని చెప్పవచ్చు. ఒకే విడత ఎన్నికల వల్ల అక్రమ మద్యం, డబ్బులు విచ్చలవిడి పంపిణీ, ఉచితాలు వంటివాటిని నిరోధించవచ్చని ఎమ్మెల్సీ బికె హరిప్రసాద్ పేర్కొన్నారు. వ్యయం ఆదాచేసేందుకు ఒకేవిడత పోలింగ్ మంచిదని బహుళ అంచెల విధానంలో రవాణాఖర్చు, పోలింగ్‌ఖర్చు సిబ్బంది ఖర్చు తడిసిమోపెడవుతుందని, ఒకేవిడత వల్ల ఖర్చులన్నీ ఆదా అవుతాయన్న భావన కూడా కొందరు వ్యక్తంచేస్తున్నారు.

# ప్రపంచంలో 68.35కోట్ల కరోనాకేసులు

## 68.28 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, మార్చి 29:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు ప్రజలను మరింత భయపెడుతున్నాయి. బుధవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.35 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.28 లక్షలమందిచనిపోయారు. మరో 40,027 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.65 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6462 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.21 లక్షలమందిచనిపోయారు. మరో 7228 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.39 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.32 లక్షల మరణాలు సంభవించాయి. మరో 10,162 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదయితే మరో 5,71,850మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,653 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగామరో 4,70,601 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 26,606మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,28,243 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖలు బులిటెన్లువిడుదలచేసాయి.



# మెక్సికోలో ఘోరం 40 మంది వలసదారుల సజీవదహనం

**వాషింగ్టన్, మార్చి 29:** అమెరికాలో స్థిరపడాలని కలలుగన్న 40 మంది వలసవాదులు మెక్సికోలో సజీవదహనమయ్యారు. నిరసన ప్రదర్శనలో భాగంగా కొందరు చేసిన పని వారి పాలిట శాపమైంది. ఉత్తర మెక్సికోలోని సియూడడ్ వారెజ్‌నగరం అమెరికా సరిహద్దుకు సమీపంలో ఉంటుంది. అగ్రరాజ్యంలోకి వలసదారులుగా ప్రవేశించేందుకు వచ్చేవారు. సంబంధిత ప్రక్రియ అధికారికంగా పూర్తయ్యేవరకు సియూడడ్ వారెజ్‌లోని తాత్కాలిక శిబిరాల్లో ఆశ్రయం పొందుతుంటారు. అందులో భాగంగానే మధ్య అమెరికా, దక్షిణ అమెరికా దేశాలకు చెందిన 68 మంది కొన్నాళ్లుగా ఈ నగరంలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో ఉంటున్నారు. వారందరినీ అమెరికాకు కాకుండా తమ సొంత దేశాలకే తిప్పిపంపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వార్తలు వచ్చాయి. ఫలితంగా శరణార్థుల్లో ఆందోళన మొదలైంది. వారిలో కొందరు ఆ వార్తలపై నిరసన వ్యక్తం చేస్తూ రాత్రి పొద్దు పోయాక తమ కేంద్రంలోని పరుపులకు నిప్పుపెట్టారు. అయితే అనూహ్యంగా ఆ మంటలుక్షణాల్లో శిబిరం మొత్తాన్ని వ్యాపించాయి. అందులో ఉన్నవారు తప్పించుకోలేక హాహాకారాలు చేశారు. అగ్నికీలల ధాటికి 40 మంది శరణార్థులు మృత్యువాతపడ్డారు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# మా నిర్ణయాలు మేం తీసుకుంటాం అమెరికాకు స్పష్టం చేసిన ఇజ్రాయెల్

**జెరూసలెం, మార్చి 29:** ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. న్యాయవ్యవస్థలో సంస్కరణల కోసం నెతన్యాహు ప్రతిపాదించిన కొత్త చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ప్రధాని తిప్పికొట్టారు. తమది సార్వభౌమత్వ దేశమని, విదేశీ ఒత్తిడి ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేమని స్పష్టం చేస్తూ మిత్రదేశంపైనే ఘాటుగా స్పందించారు. ఇలా ఈ రెండు మిత్రదేశాల మధ్య ఇటువంటి మాటల యుద్ధం అత్యంత అరుదనే చెప్పవచ్చు. ఇజ్రాయెల్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న పరిణామాలపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ ప్రజాస్వామ్యస్థితిపై చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఇజ్రాయెల్‌కు మద్దతుదారుల మాదిరిగానే నేను కూడా చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నా. ఈ పరిస్థితులను చక్కదిద్దాలి. వాస్తవికత ఆధారంగా పరిస్థితులు చక్కదిద్దేందుకు ప్రధానమంత్రి రాజీకి వస్తారని ఆశిస్తున్నా. కానీ ఏం జరుగుతుందో చూడాలి అని ఇజ్రాయెల్ పరస్థితులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే ఇజ్రాయెల్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని అమెరికా చూస్తుందా? అన్న ప్రశ్నకు బదులిస్తూ అలాంటిదేమీ లేదన్నారు. అమెరికా స్థానం ఏంటో వారికి తెలుసని అన్నారు. అయితే తమ దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఘాటుగా స్పందించారు. ఇజ్రాయెల్ సార్వభౌమ దేశం. ప్రజల అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకుంటుంది. అంతేకానీ మిత్రులతో సహా విదేశాల ఒత్తిడితో కాదు అని అమెరికాను ఉద్దేశిస్తూ బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే న్యాయమూర్తుల నియామకాలపై ప్రభుత్వ నియంత్రణకు సంబంధించి నెతన్యాహు ప్రభుత్వం నూతన చట్టాన్ని ప్రతిపాదించింది. కోర్టులు తమ పరిధి దాటి వ్యవహరించకుండా అడ్డుకునేందుకు ఈ సంస్కరణలని పేర్కొంది. కానీ దీనిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌లో ఆందోళనలు మొదలయ్యాయి. ప్రస్తుతం అవినీతి ఆరోపణల కేసులో విచారణ ఎదుర్కొంటున్న నెతన్యాహు, తన స్వప్రయోజనాల కోసమే కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి.



# కేంద్రానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ నిరసన దీక్ష

**కోల్‌కతా, మార్చి 29:** రాష్ట్రానికి నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం స్వయంగా ధర్నాకు దిగారు. ఈ మధ్యాహ్నం కోల్‌కతాలోని రెడ్‌రోడ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమె నిరసన దీక్షకు కూర్చున్నారు. రెండు రోజుల పాటు దీదీ ఈ ధర్నా కొనసాగించనున్నారు. ఈ దీక్షలో మమతతో పాటు టిఎంసి సీనియర్ నేతలు పాల్గొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇందిరా ఆవాస్ యోజన కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులను మోడీ ప్రభుత్వం నిలిపివేసింది. ఒబిసి విద్యార్థులకు స్కాలర్‌సిప్‌లు కూడా ఇవ్వట్లేదు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందట్లేదు. బెంగాల్‌పై కేంద్రం సవతి తల్లి వైఖరి ప్రదర్శిస్తోంది. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేనే ధర్నాకు దిగాను అని దీదీ ఈ సందర్భంగా వెల్లడించారు. గురువారం సాయంత్రం వరకు ఈ నిరసన దీక్ష కొనసాగనుంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ సమయంలో దీదీ కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల సాగర్‌డిఘీలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో తృణమూల్ ఓటమి చవిచూసింది. ఈ నేపథ్యంలో వచేచ పంచాయతీ ఎన్నికలపై దృష్టిపెట్టిన దీదీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఆ ఉప ఎన్నికలకు బాధ్యత వహించిన రాష్ట్రమంత్రి గులాం రబ్బానీని కేబినెట్ నుంచి తొలగించారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్రం తీరును నిరసిస్తూ ధర్నా చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టిన మమతా బెనర్జీ అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్‌కు సమదూరం పాటిస్తున్నట్లు కనిపిస్తోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2148, మృతి నలుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,09,676

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2148 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,09,676కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,66,925 మంది కోలుకోగా 11,903 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,848కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,42,509కి చేరగా,79,91,728 మంది వరకు కోలుకున్నారు.1,48,438మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,34,578కి చేరింది.అందులో 67,60,092మంది కోలుకున్నారు.71,609మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,600కి చేరింది.

# బాంబే హైకోర్టులో మమతా బెనర్జీకి చుక్కెదురు!

**ముంబై, మార్చి 29:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి రాష్ట్ర హైకోర్టులో చుక్కెదురైంది. తనపై నమోదైన కేసులో ఉపశమనం కల్పించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను బాంబే హైకోర్టు తిరస్కరించింది. 2023 జనవరిలో సెషన్స్ కోర్టు తిరిగి విచారణ కోసం మేజిస్ట్రేట్ కోర్టుకు పంపుతూ సమన్లు జారీచేయడాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ దాఖలు చేసిన దరఖాస్తును జస్టిస్ అమిత్ బోర్కర్‌తో కూడిన సింగిల్ బెంచ్ కొట్టివేసింది. సెషన్స్ కోర్టు సమన్లను రద్దుచేసి, తిరిగి విచారణకు పంపించే బదులు మొత్తం ఫిర్యాదును రద్దు చేయాలని బెనర్జీ తన దరఖాస్తులో పేర్కొన్నారు. సెషన్స్ కోర్టు ఉత్తర్వుల్లో చట్ట విరుద్ధంగా ఉన్నాయని, అందువల్ల హైకోర్టు జోక్యం చేసుకోవల్సిన అవసరం లేదని జస్టిస్ బోర్కర్ పేర్కొన్నారు. కాగా 2022లో ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో జాతీయ గీతాన్ని అగౌరవపరిచినందుకు మమతాపై చర్య తీసుకోవాలని కోరుతూ, భారతీయ జనతా పార్టీ ముంబై యూనిట్ ఆఫీస్ బేరర్ వివేకానంద్ గుప్తా మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో గుప్తా, మమతా బెనర్జీ 2021త మార్చిలో ముంబై పర్యటన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో లేచి నిలబడలేదని పేర్కొన్నారు. జాతీయ గీతాన్ని మమత అవమానించారని ఆయన ఆరోపించారు. సిఎం బెనర్జీపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన ఒక విడియో క్లిప్‌తో కూడిన డివిడిని కోర్టుకు సమర్పించారు.

# పుణె బిజెపి ఎంపి కన్నుమూత - విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ



**ముంబయి, మార్చి 29:** పుణె ఎంపి, బిజెపి నేత గిరీశ్ బాపట్ కన్నుమూశారు. ఆయన వయసు 73 సంవత్సరాలు. గిరీశ్ బాపట్ ఏడాదిన్నర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. కాగా, తమ పార్టీ ఎంపి గిరిశ్ బాపట్ మృతి చెందడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. గిరీశ్ బాపట్ సమాజం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న వ్యక్తి అని, నిరాడంబరమైన వ్యక్తి అని కీర్తించారు. కష్టపడి పనిచేసే స్వభావం ఉన్న నేత అని కొనియాడారు. మహారాష్ట్ర అభివృద్ధి ఆయనకు ప్రాధాన్యతా అంశం అని, పుణె ఉన్నతస్థాయిలో ఉండాలని ఎంతో కృషి చేశారని వివరించారు. మహారాష్ట్రలో బిజెపిని బలోపేతం చేసేందుకు నిర్మాణాత్మక సేవలు అందించారని, అటువంటి నేత అందరినీ విడిచి వెళ్లిపోవడం బాధాకరమని మోడీ అభిప్రాయపడ్డారు. గిరిశ్ బాపట్ కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. గిరీశ్ బాపట్ గతంలో మహారాష్ట్ర మంత్రిగా పనిచేశారు. కస్బాపేట్ నియోజకవర్గం నుంచి 5 పర్యాయాలు అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

# ఎసిబికి పట్టుబడిన అవినీతి విఆర్ఒ

## అడిగినంత ఇవ్వలేనంటే విఆర్ఒ సంవత్సరంపాటు తిప్పాడని వాపోయిన బాధితుడు

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 29 ప్రభాతవార్త** ౦రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్‌రోడ్డులోని ఎల్ఐసి ఆఫీసు వద్ద బుధవారం మధ్యాహ్నం విఆర్ఒ లంచం 20 వేలు తీసుకొంటూ రెడ్‌హ్యాండెడ్‌గా ఎసిబి అధికారులు పట్టుకొన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎసిబి డిఎస్‌పి కంజాక్షన్ వివరాల మేరకు రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లెకు చెందిన కస్తూరి



విఆర్‌ఒను ప్రశ్నిస్తున్న ఎసిబి అధికారులు

ఓబయ్యనాయుడు అనే కాంట్రాక్టర్ గత 3 సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ పనులు చేసి అందుకు సంబంధించిన ఆయకట్టు రైతుల వివరాలను తెలపాలని సంబంధిత ఇరిగేషన్ డిఇ ద్వారా విఆర్ఒకు విజ్ఞప్తి చేయగా ఆ విఆర్ఒ ప్రతినిత్యం ఏదోక సాకు చెప్పి దాదాపు ఒక సంవత్సరం తిప్పాడని అందుకు సంబంధిత కాంట్రాక్టర్ ఓబయ్యనాయుడుకు ఓపిక లేక సంబంధిత విఆర్ఒ ఏసుదాసును పూర్తిస్థాయిలో మీ అసలు విషయం చెప్పండి అని విఆర్ఒను కోరగా ఆ విఆర్ఒ ఆ వివరాలకు దాదాపు 50 వేల రూపాయలు ఇస్తే ఇవ్వగలనని లేకుంటే ఇవ్వలేనని మోరం చేశారని ఆయన తెలిపాడు. అదేవిధంగా విఆర్ఒకు 50 వేలు తాను ఇవ్వలేనని, కేవలం 20 వేలు ఇవ్వగలనని చెప్పడం, అటు తర్వాత కాంట్రాక్టర్ సంబంధిత ఆన్‌లైన్ ద్వారా ఎసిబి అధికారులను సంప్రదించగా ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులోని ఎల్ఐసి ఆఫీసు బిల్డింగ్ పక్కన విఆర్ఒ ఏసుదాసుకు 20 వేల నగదు ఇవ్వగా అటు పిమ్మటే ఎదురుగా ఉన్న ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా విఆర్ఒ యేసుదాసును పట్టుకొని అక్కడే తనవద్ద ఉన్న భూసంబంధిత పత్రాలను సీజ్ చేసి పట్టణంలోని తహశిల్దారు కార్యాలయానికి వచ్చి పంచనామా నిర్వహించి ఎట్టకేలకు విఆర్ఒ యేసుదాసును అవినీతి కేసులో అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి కంజాక్షన్, సిఐలు ఎల్లమరాజు, కృష్ణమోహన్, మహ్మద్‌అలీ పాల్గొని తహశిల్దారు కార్యాలయం నందు విచారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎసిబి అధికారులు రాకతో బెంబేలెత్తిన ప్రభుత్వ కార్యాలయ అధికారులు : ౦రైల్వేకోడూరు పట్టణంలోని బుధవారం సాయంత్రం ఎసిబి అధికారులు సంబంధిత తహశిల్దారు కార్యాలయంలోని ఓబనపల్లెకు చెందిన విఆర్ఒ యేసుదాసును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అవినీతి కేసులో అరెస్ట్ చేయగా సమాచారం తెలుసుకొన్న రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది అవినీతి అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అదే సందర్భంలో అరగంట లోపుల కార్యాలయాల నుండి ఎటు వెళ్లారో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఎదురైంది. ఇటీవల కాలంలో రైల్వేకోడూరులోని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం లేనిదే అధికారులు పనిచేయడంలేదని విమర్శలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చేయి తడిపే పనిని మానుకోవాలని బాధితులు పేర్కొంటున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆరుద్ర పూజలు



**శ్రీకాళహస్తి,మార్చి 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. ఏడాదిలో ఒక సారి స్వామి అమ్మవార్లు అమ్మవారి పుట్టినిల్లు అయిన ఊరందూరు గ్రామానికి వెళ్ళటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను కన్నులుమిరుమిట్లు కొల్పునట్లు రాజేష్ గురుకుల్ అలంకరించారు. తరువాత అంగరంగ వైభవంగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధి వీధి, పానగల్ మీదుగా భక్తుల హారతులందుకుంటూ ఊరందూరు గ్రామానికి తీసుకెళ్లారు. నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను ప్రతి ఏడాది ఒక రోజు స్వామి అమ్మవార్లను ఊరందూరు గ్రామానికి వెళ్ళి అక్కడ పూజలు అందుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లను ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలోని అరుద్ర మండపంలో స్వామి అమ్మవార్లను కొలువు తీర్చి స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, షోడషాభిషేకాలు నిర్వహించారు. తరువాత రక రకాల పూలతో అలంకరించి ధూపదీపనైవేద్యాలు అందించారు. ఈ ఉత్సవంలో ఊరందూరు వాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. విశేష హారతులందించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు పసల సుమతి, ప్రధానార్చకులు సంబంధం గురుకకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,దక్షిణామూర్తి గురుకుల్, వేదపండితులు అర్ధగిరి శర్మ ఊరందూరు గ్రామానికి చెందిన ఆలయాల పూజారి జనార్ధన్‌శర్మ, చిన్నఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య గ్రామ పెద్దలు తులసీరాంరెడ్డి, పోలిరెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రామిరెడ్డి,కృష్ణయ్య, గోపిగౌడ్, నీలకంఠారెడ్డి, గురవయ్య, ధర్మయ్య, శ్రీనివాసులురెడ్డి,రామచంద్రారెడ్డి, మురళి, రంగయ్య భక్తులు పాల్గొన్నారు. పానగల్‌లో పండగ వాతావరణం: బుధవారం అరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామి అమ్మవార్లు ఊరందూరు గ్రామానికి వెళ్ళి పూజలందుకొని తిరుగు పయనంలో పానగల్‌ను పండగ వాతావరణం కల్పించారు. పానగల్ మొత్తం మామిడి తోరణాలు,అరటి చెట్లతో ముస్తాబు చేసారు.స్వామి అమ్మవార్లు రాక సందర్భంగా ఎంతో చక్కగా ఇంటింటి వాకిలి వద్ద ముగ్గులతో ముస్తాబు చేసారు. ఇంటింటి వద్ద స్వామి అమ్మవార్లకు మంగళహారతులందించారు.



రాజవొమ్మంగిలో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతున్న డి.శివరామచంద్రరాజు

# వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లింది

## అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శివరామచంద్రరాజు

**రాజవొమ్మంగి, మార్చి 29, ప్రభాతవార్త:** వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పదేళ్ళు వెనక్కి వెళ్ళిందని అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు ఆరోపించారు. బుధవారం రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేంద్రంలో 42 సం.అడుగుపెట్టిన టిడిపి పార్టీ ఆవిర్భావ కార్యక్రమం మండల టిడిపి పార్టీ అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్యక్షతన జరిగింది. టిడిపి పార్టీ వ్యవస్థాపక అద్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.నందమూరి తారక రామారావు చిత్రపటానికి శివరామచంద్రరాజు పూలమాలలను వేసారు. టిడిపి పార్టీ జెండాను డి.శివరామచంద్రరాజు ఎగురవేసారు. రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మాకాడ బుల్లమ్మలు కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. అనంతరం శివరామచంద్రరాజు మాట్లాడుతూ టిడిపి పాలనలో గిరిజనులు అభివృద్ధికి జీడిమామిడి తోటలు, పదోతరగతి పాసైన వారికి అన్‌ట్రైండ్ టీచర్లుగా ఉద్యోగాలు, కిలో రెండు రూపాయిలకే బియ్యంతో బాటు పలుసంక్షేమ పధకాలను అందించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతుందన్నారు. అక్రమ కేసులు పెట్టి వేదించడం జరుగుతుందన్నారు. టిడిపి అద్యక్షులు పెద్దిరాజు మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో ముప్పన కేశవ్, గొల్లపూడి రమణి, మాకాడ బుల్లమ్మ, కొంగర సావిత్రి, ముప్పన సావిత్రి, కొప్పిలి తిరుమలనాగిరెడ్డి, జెట్టి మధు, రామకృష్ణచౌదరి, మఠం విజయ్‌బాస్కర్, యంపిటిసి నల్లా సత్యనారాయణ, కోపూరి రత్నం, దొడ్డంరెడ్డి చిన్నతల్లి, పెదిరెడ్ల సత్తిబాబు, బోజనపల్లి నాగేశ్వరరావు,గుప్త, మరిచర్ల శ్రీను, మరిచర్ల గోపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇకపై సంయుక్తంగా పరిశోధనలకు ప్రాధాన్యత

## - ఎస్వీవేదవిశ్వవిద్యాలయం,అక్షరధామ్ స్వామినారాయణసంస్థల ఒప్పందం

**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో వేదాలకు ఎంతో విశిష్టత ఉందని, రానున్న రోజుల్లో తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం, ఢిల్లీ అక్షరధామ్ స్వామి నారాయణ విద్యాసంస్థలు సంయుక్తంగా పరిశోధన కార్యక్రమాలు జరిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం ఈ రెండు సంస్థలు కీలక పరస్పర ఒప్పందాలు చేసుకున్నారు. టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీ వేదవిశ్వ విద్యాలయం కులపతి ఆచార్య రాణీసదా శివమూర్తి, ఢిల్లీ అక్షరధామ్‌కు చెందిన స్వామి నారాయణవిద్యాసంస్థల పీఠాధి



పతి భద్రేశ్‌దాస్‌స్వామిలు ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. సభాధ్యక్షత వహించిన కుసచివులు డాక్టర్ ఏవి రాధేశ్యామ్ వేదవిశ్వవిద్యాలయంలో ఉన్న ఏడు వేదవిభాగాలు వేదములను పఠించారు. జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులకు ఇంటర్నల్‌షిప్ విషయంలో స్వామినారాయణ సంస్థల సందర్శన కార్యక్రమాన్ని రూపొందించాలనికోరారు. బారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రపంచంలోకెల్లా ఎంతో విశిష్టమైన వేదాలకు సంబంధించి ఏకైక విశ్వవిద్యాలయం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో అధ్యాపన అధ్యయనం చేస్తున్నందుకు అందరికీ ఎంతో గర్వకారణమన్నారు. భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టడానికి వేదముల పరిరక్షణ జరగాలన్నారు. రానున్న రోజుల్లో విద్యావిషయాల్లో పరస్పర సహకారంచేసుకునేందుకు అంగీకారం దోహదపడుతుందన్నారు. వేదవిశ్వవిద్యాలయం అధ్యాపకులు రచించిన పరిశోధన పత్రాలు, పరిశోధన విద్యార్థులు రచించే పరిశోధన పత్రాలను మాసపత్రికల్లో ప్రచురిస్తామని తెలిపారు. అనంతరం వేదవిశ్వవిద్యాలయంలో ఉన్న తాళపత్రాలను స్వామి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శైక్షిక సంకాయ ప్రముఖులు డాక్టర్ ఫణియఙ్ఞేశ్వర యాజులు, వేదవిశ్వవిద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలు విడుదల

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని జిల్లా కోర్టుల్లో 3,546 ఉద్యోగాల భర్తీకి హైకోర్టు నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జిల్లాల్లోని న్యాయస్థానాల్లో కార్యాలయ సిబ్బంది నియామకాల్లో భాగంగా డిసెంబరు 22 నుంచి జనవరి2 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించింది.జనవరి4న కీని విడుదల చేసిన హైకోర్టు.బుదవారం రాత పరీక్ష ఫలితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగ ప్రకటన ద్వారా ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్ ప్రోసెస్ సర్వర , ఫీల్డ్ అసిస్టెంట్ అసిస్టెంట్ అండ్ ఎగ్జామినర్,స్టెనోగ్రాఫర్ తదితర ఖాళీలను భర్తీ చేయనున్నారు. రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్డుల ధ్రువ పత్రాలు పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుంది. స్టెనో, టైపిస్టు,కాపియిస్టు పోస్టులకు ఎంపికైన వారికి స్కిల్ టెస్టు, డ్రైవరు పోస్టులకు ఎంపికైన వారికి డ్రైవింగ్ టెస్టును అదనంగా నిర్వహించనున్నట్లు హైకోర్టు ఒ ప్రకటనలో తెలిపింది.

# అన్ని వర్గాలకు ధైర్యం చెబుతూ

## - అశేష జనవాహిని నడుమ లోకేష్ పాదయాత్ర

**సోమందేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బుధవారం సోమందేపల్లి మండల కేంద్రంలో జన సందోహం నడుమ కొనసాగింది. అడుగడుగునా లోకేష్‌కు సమస్యలు చెప్పుకునేందుకు అన్ని వర్గాల వారు వచ్చారు. తమ సమస్యలు చెప్పుకుని ఆవేదన చెందారు. అంతకు మునుపు ఉదయం నల్లగొండ్రాయుని పల్లి విడిధి కేంద్రం వద్ద ఉదయం 7 గంటల నుంచే లోకేష్‌తో సెల్ఫీల కోసం వందలాది మంది ఎగబడ్డారు. అనంతరం పాదయాత్ర ప్రారంభిస్తూ ఎస్సీ కాలనీ వద్ద మహిళలకు అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. అనంతరం వినాయక్‌నగర్‌లో చేనేత కార్మికుని ఇంటికి వెళ్లి మగ్గాలను పరిశీలించారు. వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద హాజరైన జన సందోహానికి అభివాదం తెలుపుతూ ముందుకు కొనసాగారు. కొత్తపల్లి క్రాస్, వైఎస్ఆర్ సర్కిల్ గుండా కొనసాగుతూ.. టీడీపీ నాయకుడు మునిమడుగు వెంకటరాముడు ఇంటి వద్ద గజ మాలతో లోకేష్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. రైతులు, చేనేతలు చేనేత వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. టిడిపి పథకాలను ఆపేసి రాక్షస ఆనందం పొందుతోందని విమర్శించారు. అధికారంలోకి రాగానే వాటన్నింటిని పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాలను ఆదుకుంటామన్నారు. అనంతరం పాదయాత్ర పెనుకొండ మండలంలోని మిషన్ తాండా వద్దకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు లోకేష్



ఎన్టీఆర్ సర్కిల్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న నారా లోకేష్

వెంట స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొని టిడిపికి జైజైలు పలుకుతూ.. చంద్రబాబు జిందాబాద్.. లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పిలుపునిచ్చారు.

లోకేష్ రాక సందర్భంగా సోమందేపల్లి మండలం పసుపుమయమైంది. ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, పెద్ద ఎత్తున బాణా సంచాలు పేలు ఓచతూ అడుగడుగునా అభిమానులు ఆయనకు స్వాగతం పలకడం, ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి రావడం విశేషం.

# భాస్కరరెడ్డి హత్యకేసు నిందితులకు జీవిత ఖైదు!

**తాడిపత్రి,మార్చి29, ప్రభాతవార్త:** తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని అప్పేచెర్లకు చెందిన భాస్కరరెడ్డి హత్యకేసు నిందితులకు ఇద్దరికి గుత్తి 6వ అదనపు జిల్లా జడ్జి బుధవారం జీవిత ఖైదు విధించారు. సరిగ్గా 8 ఏళ్ల కిందట 2015లో అప్పేచెర్లకు చెందిన భాస్కరరెడ్డి క్రిష్టిపాడు సహకార సొసైటీ కార్యాలయంలో హత్యకు గురైన విషయం విదితమే. సొసైటీ ఎన్నికల్లో భాగంగా సమావేశమైన సందర్భంలో ప్రత్యర్థులు భాస్కరరెడ్డిని హతమార్చారు. దీంతో మృతుని బంధువు చిట్టెంరెడ్డి దత్తాత్రేయరెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ లక్ష్మన్న 15 మందిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు నివేదికను కోర్టుకు సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ అనేక మలుపులు తిరిగి బుధవారం తుది తీర్పుకు నోచుకుంది. ఈ హత్యకేసుకు సంబంధించి రెండవ ముద్దాయి గురుప్రసాద్, నాలుగవ ముద్దాయి గుర్రం శ్రీనివాసులుకు జీవిత ఖైదుతో పాటు చెరో రూ. వెయ్యి జరిమానా విధించారు. 6వ, 9వ ముద్దాయిలు గుర్రం సుధాకర్, గుర్రం శేషాచలపతిలకు 6 నెలల జైలు శిక్ష విధించారు. మరో ఇద్దరికి రూ. వెయ్యి చొప్పున జరిమానా విధించారు. ఈ హత్యకేసులో ప్రధాన, మొదటి నిందితుడు వెంకటేష్ నాయుడు పరారీలో ఉండటంతో అతనిపై ఇంకా విచారణ జరగాల్సి ఉంది. వీరు ఏడుగురు పోగా మరో 8 మంది నిందితులను నిర్దోషులుగా పేర్కొంటూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసుకు సంబంధించిన నిందితులను, సాక్షులను కోర్టు ముందు హాజరుపరచి తీర్పు వెలువడేందుకు కృషి చేసిన డీఎస్పీ వీఎన్‌కే చైతన్య, పెద్దవడుగూరు ఎస్సై రాజశేఖర్‌రెడ్డి, ఏపీపీ సుధీర్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ మారుతిలను ఎస్పీ ఫక్కీరప్ప ప్రత్యేకంగా అభినందించారు.



2014 వరకు జేసీ సోదరుల ప్రధాన అనుచరుడుగా ఉన్న అప్పేచెర్ల భాస్కరరెడ్డి తదనంతర పరిణామాల్లో జేసీ సోదరులు తెదేపా తీర్థం పుచ్చుకోవడంతో భాస్కరరెడ్డి మాత్రం వైకాపాలో చేరాడు. ఈ మార్పు జరిగిన కొన్ని నెలలకే క్రిష్టిపాడు సహకార సొసైటీలో జరుగుతున్న మార్పులు, చేర్పుల నేపథ్యంలో 2015 మార్చి 31న ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ప్రత్యర్థులు వెంకటేష్ నాయుడు, గురుప్రసాద్ తదితరుల చేతిలో భాస్కరరెడ్డి సొసైటీ కార్యాలయంలోనే హత్యకు గురయ్యాడు. తదనంతరం తరచూ అప్పేచెర్ల గ్రామంలో చెదురు మదురు సంఘటనలు చోటు చేసుకోవడం, పోలీసులు పికెట్‌ను ఏర్పాటు చేయడం, అప్పేచెర్లను అత్యంత సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డుల్లోకెక్కించడం వంటి సంఘటనలు చకచకా జరిగిపోయాయి. అప్పటి నుంచి వెంకటేష్ నాయుడు తరచూ వాయిదాలకు గైర్హాజరవడం, పోలీసులు అరెస్టు చేసిన తర్వాత కూడా బెయిలు మీద వచ్చి పరారవడం గతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారేది. ఇతను నేటికీ పరారీలోనే ఉండటం విశేషం.

ఈ కేసులో వెంకటేష్ నాయుడును మినహాయించి 14 మందిపై విచారణ జరిపి కోర్టు తుది తీర్పును వెలువరించింది. ఈ తీర్పు వెలువడిన నేపథ్యంలో అప్పేచెర్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పండిట్ నెహ్రూ, ఇందిర, రికార్డులను ఎవరు తిరగరాస్తారు! :ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మార్చి 29, ప్రభాతవార్త :** దేశంలో ఒక ప్రధాని వరుసగా పదేళ్ల అధికారంలో ఉండడం గొప్ప విషయంగా మారిన రోజులివి 2004లో అనూహ్య పరిస్థితుల్లో కాంగ్రెస్ తరపున ప్రధాని అయిన డా.మన్మోహన్‌సింగ్ అధికారంలో ఉండగా జరిగిన ఎన్నికల్లో పార్టీ బలం పెరిగాక రెండోసారి ప్రధానిగా ప్రమాణం చేసి పదేళ్ళు ఆ పదవిలో ఉన్నారు. ఆయన తర్వాత బీజేపీ నేత నరేంద్ర మోదీ జీ డా.మన్మోహన్ మాదిరిగా రెండోసారి ఎన్నికల్లో గెలిచి ప్రధానిగా ఇప్పుడు 9 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారు ఊహించిన పరిణామాలు జరగకపోతే మన్మోహన్ జీ మాదిరిగానే 21 శాతాబ్దాంలో వరుసగా పదేళ్ల భారత ప్రధానిగా పనిచేసిన రికార్డును మోదీ జీ సమం చేస్తారు. వీరిద్దరి కంటే ముందు వరుసగా ఎక్కువ కాలం ప్రధాని పదవిలో ఎవరెవరు ఉన్నారో పరిశీలిద్దాం స్వతంత్ర భారతంలో అత్యధిక కాలం పదివలో కొనసాగిన రికార్డు తొలిప్రధాని జవహర్లాల్ నెహ్రూది భారత రాజ్యాంగం అమలులోకి రావడానికి 2ఏళ్ల 4నెలల



ముందు అంటే 1947 ఆగస్ట్ 15న ప్రధానిగా ప్రమాణం చేసిన నెహ్రూ 1964 మే 27న కన్నుమూసే వరకా పదవిలో ఉండి సృష్టించిన రికార్డును ఈ రోజుల్లో తిరగరాయడం కష్టమేనని రాజకీయ పండితులు భావిస్తున్నారు. నె హ్రూ మరణానంతరం తాత్కాలిక ప్రధాని గుల్జారీలాల్ నందా 13 రోజుల పాలన తర్వాత కాంగ్రెస్ తరపున ప్రధాని అయిన లాల్ బహుదూర్ శాస్త్రీ 1966 జనవరి 11న గుండెపోటుతో మరణించడంతో ఆయన పదవిలో ఉన్నది ఏడాది 216 రోజులే శాస్త్రీ తర్వాత మళ్లీ తాత్కాలిక ప్రధానిగా 13రోజుల జీఎల్ నందా సర్కారు దిగిపోయాక 1966 జనవరి 11న తొలిసారి ప్రధాని మంత్రి పదవి చేపట్టిన నెహ్రూ జీ కుమార్తె ఇందిరాగాంధీ వరుసగా 1967, 1971 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు. ఇందిరమ్మ 1977 మార్చి ఎన్నికల్లో పార్టీ ఓడిపోయే వరకూ పదవిలో కొనసాగారు.

తండ్రి తర్వాత కుమర్తెదే రికార్డు ఇందిరమ్మ వరుసగా 11ఏళ్ల 59 రోజులు ప్రధానిగా అధికారంలో కొనసాగి తండ్రి నెహ్రూ తర్వాత ఎక్కువ కాలం పదవిలో కొనసాగిన రాకార్డు స్థాపించారు 1980 జనవరి 14న చివరిసారి ప్రధాని ఆయిన ఇందిరమ్మ 1984 అక్టోబర్ 31న హత్యకు గురికావడంతో ఆమె చివరి పదవికాలంలోకి వచ్చిన ఆమె కుమార్డు రాజీవ్‌గాంధీ 1984 డిసెంబర్ ప్రధానిగా ప్రమాణం చేశారు. కాని క్లిష్ట రాజకీయ పరిణామాల కారణంగా ప్రధానికగా ఆయన కొనసాగిన మొత్తం కాలం 5ఏళ్ల 32 రోజులే రాజీవ్ తర్వాత ప్రధానులైన పివిసింగ్ చంద్రశేఖర్ లలో ఏ ఒక్కరూ ఏడాది పాటు ప్రధానిగా కొనసాగలేకపోయారు. వారి తర్వాత ప్రధాని అయిన కాంగ్రెస్ అధ్యక్షుడు పీవీ నరసింహారావు మరుసటి ఎన్నికల వరకూ దాదాపు ఐదేళ్లు అధికారంలో ఉన్నారు. 1990లో దేశంలో బీజేపీ బలపడిన క్రమంలో ఈ పార్టీ అగ్రనేత అటల్‌బిహారీ వాజపేయి మొదటిసారి 1996లో ప్రధానిగా ప్రమాణం చేసి మెజారిటీ లేక రెండు వారాలకే దిగిపోవాల్సి వచ్చింది. ఆయన తర్వాత ప్రధానులైన జనతాదళ్ నేతలు హెచ్‌డీ దేవెగౌడ్ ఐకే గుజ్రాల్‌లలో ఏ ఒక్కరూ కూడా ఏడాది కాలంలో పదవిలో కొనసాగిలేకపోయారు. 1998, 1999పార్లమెంటు మధ్యంతర ఎన్నికల తర్వాత వరుసగా రెండుసార్లు బీజేఈపీ నేతగా ప్రధాని ఆయిన వాజపేయి ఈ రెండు సార్లు కలిపి మొత్తం 6ఏళ్ల 64 రోజులు అధికారంలో ఉన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

## - ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు

**రామచంద్రాపురం,మార్చి 29 ప్రభాతవార్త:** అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,అలాగే పనిభారం తగ్గించాలని,సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటీ చెల్లించాలని,ఈఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని,యాప్‌ల గోల లేకుండా చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని కుప్పంబాదూరులో ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో జరిగే ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ అంగన్వాడీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళా కార్మికులు తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని వాపోయారు. తిరుపతిలో జరిగే ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలను జయప్రదం చేయడానికి కార్మికులు,వ్యాపారులు తమవంతు ఆర్థిక,హార్ధిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.


ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.సురేష్,ప్రగతశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.గంగాదేవి,యూనియన్ నాయకులు నీలాదేవి,సుభాషిణి, రాధ, ఉష,గౌతమి,తదితరులు పాల్గొన్నారు.

# సహారా బాధితులకు వెంటనే నగదు చెల్లించాలి!

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** దేశభక్తి ముసుగులో సహారా ఆర్థిక నేరాలు ఎక్కువైపోయానని బాధితులకు వెంటనే వారి నగదు చెల్లించాల్సిందే అని ఏఐజెఏఎస్ఎం జాతీయ అధ్యక్షురాలు పూజిత డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సహారా ఇండియా సంస్థ లక్షలకోట్లు ఆర్థిక నేరాలకు పాల్పడిందని కారాగారంలో ఉండాల్సిన సంస్థ అధినేత శుభ్రతోరాయ్ ఫెర్రోల్ పై ఎంచక్కా బయట తిరుగున్నాంటూ ధ్వజమెత్తారు. సంస్థ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఉదాసీన వైఖరి వల్ల ఆర్థిన నేరగాళ్ళు ధర్జాగా తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. ఆర్థిక సుస్థిరత కల్పిస్తామని, పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఆశ చూపి, స్కీములుపెట్టి స్కాములు చేసిందని దుయ్యబట్టారు. రియల్ వ్యాపారం పేరిట పేదల వద్ద డబ్బులువసూలు చేసి వాటిని దారి మళ్ళించి దేశ వ్యాప్తంగా 101 పట్టణాల్లో లక్షల ఎకరాల భూములను సహారా కొనుగోలు చేసిందని ఈభూములు ఏమయ్యాయని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణంలోనే సుమారు 15వేల మందికి పైగా బాధితులు ఉండడం బాధాకరమన్నారు. వీరి వల్ల దేశ వ్యాప్తంగా నాలుగు వేలకు పైగా సహారా బాధితులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. సహారా ఆర్థిక నేరాలపై సిట్ వేసి ఆర్థిక నేరగాళ్ళపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహారా బాధితులకు న్యాయం జరిగేలా ఏప్రిల్ 3న తిరుమలకు పాదయాత్ర చేపడుతున్నామని, 4న తిరుపతిలో మహాసభ నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి ప్రాంత బాదితులు సాయం కోసం 9121099373 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. సమావేశంలో దీపిక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన పేదల ఆత్మగౌరవం నుండి ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం

## -జగ్గయ్యపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** సమాజంలో అణగారిన పేద కుటుంబాల ఆత్మగౌరవం నుండి, తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టే విధానాలకు స్వస్తిచెపుతూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు, మహిళల అభ్యున్నతి కోసం తెలుగదేశం పార్టీ ఆవిర్భవించిందని పలువురు టిడిపి నాయకులు ఉద్భోదించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఉద్ఘాటించిన మాటలను గుర్తుచేసుకోవాలని పేర్కొంటూ తెలుగు దేశంపార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం, నియోజకవర్గ పరిధిలో నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసం నుండి ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు పాత మున్సిపల్ కార్యాలయ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌవరవాన్ని ప్రపంచానికి చాటిన ఘనుడు ఎన్‌టిఆర్ అని పేదవర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశంపార్టీ ఆవిర్భవిం చిందని, ఎన్‌టి రామారావు ఒక వ్యక్తి కాదని తెలుగుజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు విస్తరింపజేసిన మహోన్నత మహాశక్తి అని శ్లాఘించారు. తొలుత రాజగోపాల్ ఇంటి నుండి ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలు 25 ప్రాంతాల్లో పార్టీ జెండా పండుగలుచేశారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, పార్టీ నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకట నరసింహారావు, నూకల కుమారరాజ, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, గట్టిడి దుర్గాప్రసాదు, కానూరి కిషోర్, కళ్యాణం సోదరులు, పద్మనాభుని కుటుంబరావు, గుత్తా సురేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, గల్లా సంధ్యారాణి, కంచేటి గీత, జి నాగరాజు, కర్ల శాంతకుమారి, వేదులాపురి సైదా, వై బోస్, సూర్యదేవర బుచ్చిబాబులు పాల్గొన్నారు.

# జిల్లెళ్ళమూడి అమ్మవారి ఆశయాలు కొనసాగించాలి

**బాపట్ల.మార్చి29,ప్రభాతవార్త :** జిల్లెళ్ళమూడి అమ్మవారి ఆశయాలను ట్రస్ట్ సభ్యులు కొనసాగించాలని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు.జిల్లెళ్ళమూడి అమ్మవారి శతజయంతి ఉత్సవాల కార్యక్రమాన్ని జిల్లెళ్ళమూడి గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా హర్యాన రాష్ట్ర గవర్నర్ జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ జిల్లెళ్ళమూడి అమ్మ లక్షలాది మంది ప్రజలకు అన్నం పెట్టి అన్నపూర్ణగ నిలిచిందన్నారు.భారత దేశంలో ఎవ్వరూ కూడ ఆకలితో ఉండకూడదని సంకల్పంతో అన్నపూర్ణ నిలయాన్ని ఏర్పాటు చేశారని ప్రజలకు ప్రతి విషయంలో నిగ్రహం ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలన్నారు.జిల్లెళ్ళమూడి అమ్మ పేద ప్రజలకు విద్య,వైద్య సేవలు అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.ఆద్యాత్మిక కార్యక్రమంపై యువతకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం అమ్మఅనుభవాలు అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోమవీరరాజు,మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, శ్రీశ్రీవిశ్వ యోగి విశ్వంజీ, శ్రీవిశ్వజనని పరిషత్ ట్రస్ట్ అధ్యక్షులు కె నరసింహమూర్తి,మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల కరస్పాండెంట్ బిఎల్ సుగుణ, బాపట్ల రెవిన్యూడివిజనల్ అధికారి లక్ష్మి శివజ్యోతి,రెవిన్యూడివిజనల్ అధికారి రవీంద్ర, ఎస్పి మహేష్, డిఎస్పీ శ్రీనివాసరావు, తాహాశీల్దార్ కవిత, అధికారులు, భక్తులు, ట్రస్ట్ సభ్యులు తదదితరులు పాల్గొన్నారు.



# 'దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా పరిగణించడం హర్షణీయం'

**తుళ్లూరు, మార్చి29, ప్రభాతవార్త:** దళిత క్రిస్టియన్‌లను ఎస్సీలుగా పరిగణిస్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీర్మాణించడం హర్షణీయమని వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. బుధవారం తుళ్లూరులో విలేకరులతో మాట్లాడుతూ క్రైస్తవ మతం తీసుకున్నాంత మాత్రాన కులం మారదని, వారి జీవన ప్రమాణాలు మారవన్నారు. ఎస్సీలుగా ఉన్నవారికి ప్రభుత్వం నుంచి ప్రస్తుతం అందుతున్న అన్ని బెనిఫిట్స్ మతం మారినా కొనసాగడం వలన ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. సీఎం జగన్ కేంద్రానికి సిఫార్సు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమన్నారు.

# చిరుధాన్యాల వినియోగంపై అవగాహన

**పెదనందిపాడు, మార్చి 29, ప్రభాతవార్త :** ఆహార పోషణ పోషక విలువలు సమృద్ధిగా ఉండాలని చిరుధాన్యాలను తీసుకొని ఆహారంలో చేర్చడం ద్వారా పోషకవిలువలు సంపూర్ణంగా లభిస్తాయని పెదనందిపాడు గ్రామంలో బుధవారం బిసి-1 అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా పక్వాడ చిరుధాన్యాల్లో మిల్లెట్ స్టాల్ నిర్వహించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మనోరంజని స్టా_ల్‌ను పరిశీలించారు.అంగన్‌వాడీ వర్కర్లకు మొబైల్ ఫోన్ల_ ఉన్న బరువు తక్కువ సుస్థిరాభివృద్ధి లక్షణాలులో ఉన్న పిల్లలను పరిశీలించి రోజువారి అంగన్‌వాడీ సెంటర్‌లో ఇచ్చే పౌష్టికాహారం పోర్ట్ ఫ్రైడ్ రైస్‌తో చేసే అనుబంధ ఆహారం అందరికీ అందేటట్లు చూడాలని గర్భిణీ స్త్రీ రక్తహీనత 3,4 నెలల్లో ఉన్నవారిని గుర్తించి 12గ్రాములు వచ్చేవరకు గృహ సందర్శించాలని దేశానికా ఆరోగ్యవంతమైన బిడ్డను అందించాలని సూచించారు. కార్యక్రమానికి సిడిపిఓ సుజాత దేవి సెక్టర్ సూపర్‌వైజర్ భారతి అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# 'ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే మంచి ఫలితం'

**గుంటూరు విద్య, మార్చి 29, ప్రభాతవార్త :** పదో తరగతి పరీక్షలకు సిద్దపడుతూ ఏప్రిల్ 3నుంచి జరిగే పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు,ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,సెయింట్ లారెల్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్,సామాజిక వాది మేకల రవీంద్రబాబు పేర్కొన్నారు.బుధవారం ఆర్టీసీ కాలనీలోని స్కూల్ఆవరణలో10తరగతి విద్యార్థులకు పరీక్షల పరంగా పలు సూచనలు సలహాలు అందించేందుకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థులు పరీక్ష గదిలో ప్రశ్నాపత్రం అందుకోగానే తడబడకుండా ఒకసారి క్షుణ్ణంగా 33ప్రశ్నలను పరిశీలించుకోవాలన్నారు.తద్వారా ఆయ ప్రశ్నలకు జవాబులు రాసేందుకు మానసిక సంసిద్దత విద్యార్థులకు ఏర్పడుతుందన్నారు.



# గుండె జబ్బుల వైద్యశిబిరం

**పెదనందిపాడు, మార్చి 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాలపర్రు గ్రామంలో విజయవాడ హెల్ప్ హాస్పటల్ వారిచే బుధవారం ఉచిత గుండె వైద్యశిబిరం ఏర్పాటుచేశారు.ఈ శిబిరానికి 65మంది రోగులు వచ్చినట్లు తెలిపారు.ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన జబ్బులు ఆయాసం,గుండెదడ,గుండెలో నొప్పి,గుండె బరువుగా ఉండడవం ఎక్కువ కాలంగా బిపి మరియు షుగర్ ఉన్నవారికి ఎంతో ఖరీదైన గుండె పరీక్షలు ఉచితంగా చేసి గుండెల్లో సమస్య ఉన్నవారికి విజయవాడ హెల్ప్ హాస్పటల్ నందు ఉచితంగా ఆపరేషన్ చేసి వాల్స్ వేయడం జరుగుతుందని డాక్టర్ జ్వాలాసాయి తెలిపారు.

# ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం: నిండుప్రాణం బలి

**మేడికొండూరు, మార్చి 29, ప్రభాతవార్త :** ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలిగొన్న సంఘటన మండల పరిధిలోని పేరేచర్ల 6మైలు వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగింది.ఈ సంఘటనలపై సీఐ వాసు తెలిపిన వివరాలు ప్రకారం పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన షేక్ ముసుబ్(23) ఫ్రిజ్లు,కూలర్లు రిపేర్ చేస్తు జీవనం సాగిస్తుంటాడు.రోజు మాదిరిగా పేరేచర్లలో ఏసి రిపేరు చేసుకొని తిరిగి పయనమై బ్రాహ్మణపల్లి వెళుతుండగా మధ్యలో పేరేచర్ల 6మైలు కైలాసగిరి సమీపంలో డస్ట్‌లోడుతో వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తతో ట్రాక్టర్ నడుపుతూ ఎదురుగా వెళుతున్న ముసుబు ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టాడు.ఈ సంఘటనలో ముసుబు కింద పడిపోగా ట్రాక్టర్ ముసుబ్ ఒంటిపై నుండి వెళ్ళిపోయింది.తీవ్రగాయాలైన ముసుబును మేడికోండూరు ఎస్సై కె.కోటేశ్వరరావు 108అంబులెన్స్ సహాయంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ ముసుబు మరణించినట్లు అక్కడి వైద్యులు తెలిపారు.ముసుబుకు తల్లిదండ్రులు,భార్య ఉన్నారు,ఈ సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు.



# 'ఫుడ్‌సేఫ్టీ అధికారికి రక్షణ కల్పించాలి '

**గుంటూరు విద్య, మార్చి 29, ప్రభాతవార్త :** ఫుడ్ సేఫ్టీ అధికారి నాగుల్‌మీరాకు రక్షణ కల్పించాలని ఆరోగ్యశాఖ ఐపిఎం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వినుకొండ రాజారావు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.విలేకరుల సమావేశంలో రాజారావు మాట్లాడుతూ ఐపిఎం డిపార్ట్‌మెంట్‌లో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఫుడ్ సేఫ్టీ విభాగంలో విధులు నిర్వహించేవారు ముందస్తుగా కల్తీ పదార్థాలను నిర్మూలించాలని,దాన్నుండి అనారోగ్య బారిన పడకుండా చైతన్యవంతం చేయడం,ఒకే బాద్యతగా విధి నిర్వహణలో చేస్తున్నారని తెలిపారు.చట్టపరిధిలో కేసులు వేయడం,అంతా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడే జరుగుతుందని,అయితే కొంతమంది వ్యాపారులు అధికారులను బెదిరిస్తూ చంపేస్తామని ఫోన్‌ల ద్వారా బెదిరిస్తున్నారని వాపోయారు. బెదిరింపులకు పాల్పడిన ఫాస్ట్‌ఫుడ్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపి ఏపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డిమాండ్‌చేశారు. సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ననపనేని భాస్కరావు,కోశాధికారి వేమవరపు శివకుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.వాణి,ఇసి మెంబర్ కె.వి.కళ్యాణి తదితరులు పాల్గొన్నారు...

# సందేశాత్మకంగా సాగిన "ఐదు పదులు" నాటిక

**గుంటూరు కల్చరల్, మార్చి 29, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కళావిపంచి, హైదరాబాద్, అధ్యక్షులు బొప్పన నరసింహారావు,ఆరాధన ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డి.తిరుమలేశ్వరరావు,గుంటూరు వారి సంయుక్త నిర్వహణలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా అమరావతి ఆర్ట్స్,గుంటూరు ప్రముఖదర్శకులు రచయిత,కావూరి సత్యనారాయణ రచన దర్శకత్వంలో ఐదు పదులు నాటిక సందేశాత్మకంగా సాగింది.అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి చైర్మన్ శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేకల మోమనరావు,కళాపోషకులు నూతలపాటి తిరుపతయ్య,ప్రముఖ రంగస్థల నటులు డాక్టర్ దేవరపల్లి ప్రభుదాస్,ఆలయ కమిటీ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,ప్రముఖ రచయిత సయ్యద్ జానీభాషా తదితరులు పాల్గొన్నారు. జి.మల్లికార్జునరావు,జివిజి శంకర్ పర్యవేక్షించారు.



# టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి29, ప్రభాతవార్త:** వర్సిటీ ఎదురుగా టిడిపి 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కేకట్ కటింగ్ చేసి కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షుడు కె.అభిషేక్ మాట్లాడుతూ పార్టీ ఏర్పాటుచేసిన దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు ఆశయాలను కొనసాగిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చిన చంద్రబాబు నాయుడుతోనే పార్టీ పటిష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు వి.శిరీష, ఎన్.శ్రీకాంత్, వెంకటేష్, వరప్రసాద్, రిషజకేష్, గోపీచంద్, రఘు, నాగేశ్వరరావు, హేమంత్, అనీల్, మహేష్, నితీష్‌యాదవ్, రామన్, సుబ్రహ్మణ్యం, పృద్వీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి29, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సైన్సెస్ విభాగంలో ఈనెల 4,5 తేదీల్లో కోవిద్19 ఔట్‌బ్రేక్ ఆన్ ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సెక్యూరిటీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ డా॥.శాంతిశ్రీ తెలిపారు. సదస్సు బ్రోచర్‌ను బుధవారం వీసి ఆచార్య రాజశేఖర్ ఆవిష్కరించారన్నారు. ఈసదస్సుకు నిర్వాహక కార్యదర్శిగా డా॥బి.బబిత వ్యవహరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, విభాగం అధ్యాపకులు డా॥జలజ, డా॥మంజుల, సిడిఇ డైరెక్టర్ డా॥నాగరాజు, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ డా॥అనిత తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే 15 నుంచి ధాన్యం సేకరణ

≫ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను లభించే వరకు గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే వీలు కల్పిస్తోంది.ఉద్యాన పంటలతో అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ అంశాలను సిఎం జగన్ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. వ్యవసాయరంగానికి తమ ప్రభుత్వం చేయూతగా నిలుస్తున్న విషయం తెలిపారు.ఇప్పటికే వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో కేటాయించారు. వ్యవసాయానికి ప్రత్యేకించిన బడ్జెట్‌లో రూ.41,436 కోట్ల కేటాయించారు.రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు.8,837 రైతుభరోసా భవనాలు,వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు.ఆర్బీకెలను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.155లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్,363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు.మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయన్నారు,2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్ఏ ఛాంపియన్ అవార్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయన్న విషయాన్ని మనం కీలకంగా గుర్తించాన్నారు.మనం వ్యవసాయంలో తీసుకుని వస్తున్న సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండటమే కాకుండా ఒక రోల్‌మోడల్‌గా తీసుకుంటున్నారు.ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు బృందం ఇటీవల వ్యవసాయంలో మనం చేపట్టిన మార్పులు ఇతరంశాలపై ప్రశంసలు తెలిపిందన్నారు.అందుకే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు నూతన చరిత్రను సృష్టిస్తున్నాయన్నారు..ఆర్‌బికె ఛానల్,రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు.రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షళ మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సంవత్సరంలో గులాబ్ తుఫాను,నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా కుడా ఆహార ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులు నమోదైందన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహార ధాన్యాలు దిగుబడులు వస్తాయనిఅంచనా వేసామన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు విధానం తీసుకుని వచ్చామన్నారు.చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సాహకం అందిస్తామన్నారు.రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చుతామన్నారు.మార్కెటింగ్ శాఖ అబివృద్ధికి రూ.513,74కోట్లు కేటాయిస్తామన్నారు.సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధికి రూ.100కోట్లు,ఆహార పరిశ్రమలు ప్రోత్సహకాలకు రూ.146.41 కోట్లు.ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు.ఆచార్య ఎన్జీరంగా వర్సిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్సిటీ రూ.27,45కోట్లు,వెంకటేశ్వర పశువైద్య వర్సటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశునష్టం పరిహారం కోసం రూ.150 కోట్లు,పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.గత రెండేళ్లుగా వ్యవసాయ, అనుబంధరంగాల్లో జాతీయాభివృద్ధి రేటుకన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.2021-22లో జాతీయ స్థాయిలో 10శాతం వృద్ధి ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించిందన్నారు.అదే విధంగా 2022-23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ధి నమోదు,రాష్ట్ర వృద్ధి రేటు 13,18 శాతం నమోదైందన్నారు.ప్రస్తుత ధరల ఆధారంగా ఈ వృద్ధి రేటును లెక్కించినట్లు తెలిపారు.సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా చిరునవ్వుతో వ్యవసాయ,ఇతర అనుబంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు.రైతు భరోసా-పీఎం కిసాన్ కోసం 27062.09 కోట్లు,సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు,ఉచిత పంటల భీమా కోసం రూ.6684.84 కోట్లు పంట నష్టపరిహారంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సాఆర్ యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ,పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు,గత ప్రభుత్వ విద్యుత్తు బకాయిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు చెల్లించిందన్నారు వ్యవసాయానికి సంబంధించి అధికారులకు జారీ చేసిన ఆదేశాల్లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా ఏప్రిల్‌లో 4225 సిహెచ్‌సీలకుయంత్ర పరికరాలు, జూలైలో టార్పాలిన్లు,జూలై నుంచి డిసెంబరు వరకు మూడు విడుతలుగా స్ప్రేయర్లు పంపిణీ చేసా_మన్నారు..రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని సిఎం వైఎస్ జగన్ అన్నారు. వ్యవసాయశాఖా మంత్రి గోవర్ధన్‌రెడ్డి,అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి,వ్యవసాయశాఖ సలహదారుడు శివప్రసాద్‌రెడ్డి,ఏపీ అగ్రోస్ ఛైర్మన్ బి.నవీన్ నిశ్చల్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ దివ్వేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమీషనర్ పి,హరికిరణ్, ఉదా ్యనవన శాఖ కమీషనపర్ ఎస్ఎస్ శ్రీధర్, మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే,ఏపీఎస్ఎస్‌డీసీఎస్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్‌బాబు,ఏపీ అగ్రోస్ వీసీ అండ్ ఎం.డీ డాక్టర్ ఎస్,కృష్ణమూర్తి పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బిసిల ఓట్లతో గెలిచి కులగణన ఎందుకు చేయరు?

**హైదరాబాద్, మార్చి 29,ప్రభాతవార్త:** ఇటుదేశవ్యాప్తంగా అటుఅన్ని రాష్ట్రాల్లో మేము ప్రధానిగా బిసి వర్గానికి చెందిన వ్యక్తినే నియమించామని , బిసిలంతా తమ పార్టీకే ఓటు వేసి గెలిపిం చాలని గ్లోబల్ ప్రచారం చేస్తు న్న బిజెపి, ఆపార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా బిసి లకు చేసిన ఒక్కమంచి పని చేయకుండా బిసివ్యతిరేక చర్యలకు పాల్ప డుతుందని బిసిల కులగణన చేయకుంటే బిజెపికి ఇవే చివరి ఎన్నికలు అవు తాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిప డ్డారు. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాతీయ జనగణనలో బిసి కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బిసి సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో " బిసి జనగణ దీక్ష " ను నిర్వహించారు. దీనికి టిడిపి పార్లమెంట్ సభ్యులు కనకమెడల రవీంద్రకుమార్, టిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ తదితరులు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న రాజకీయ పార్టీల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్, వైఎస్ఆర్‌సిపి టిడిపి తోసహా 25పార్టీలు కులగణనకు మద్దతు తెలిపాయని ఒక్కబిజెపి మాత్రమే బిసికులగణనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుం దన్నారు. బిఆర్ఎస్ ఎంపి బిబిపాటిల్ మాట్లా డుతూ బిసి కులాలను దేశ వ్యాప్తంగా చేపట్టాలని మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో తమ ప్రభుత్వం తీర్మానం చేసిందని అయి నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందిం చకుండా బిసిలపట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి తొమ్మిదేండ్ల కాలంలో బిసిలకు ఏం చేయకుండా పొద్దున్న లేస్తే తాను బిసినని ప్రధాన నరేంద్రమోదీ ఎలా చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు. టిడిపి ఎంపి కన కమెడల మాట్లాడుతూ బిసికులగణనపై కేంద్ర ప్రభుత్వానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖవ్రాశారని పార్లమెంట్ లోపల,బయట టిడిపి పోరాడుతుందన్నారు. బిసిల సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తాము గట్టిగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. ఈదీక్షలో బిసి నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్, కుమ్మర క్రాంతి కుమార్, తాంటికొండ విక్రంగౌడ్,కనకాల శ్యాం కురుమ, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలను లక్షాధికారి చేయడమే సీఎం ధ్యేయం

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** ప్రతి మహిళను లక్షాధికారని చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. చేబ్రోలు పరిమి సత్యనారాయణ కళ్యాణమండపంలో బుధవారం మూడవ విడత వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మాటతప్పని నాయకుడిగా జగన్మోహనరెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. మహిళాభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో మహిళా కేంద్రంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. లబ్ది పొందిన మహిళలు జగన్మోహనరెడ్డి చేస్తున్న పాలనకు, గత ప్రభుత్వాలు చేసిన పాలనకు తేడా గమనించాలన్నారు. రానున్న రోజుల్లో మహిళలంతా జగన్మోహనరెడ్డికి ఆశీస్సులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ అనూరాధ, ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి, ఎంపిడిఓ బాబూరావు, అన్ని గ్రామాల సర్పంచులు, డ్వాక్రా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణతోనే లక్ష్యాలను చేరుకోవచ్చు

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** విద్యార్థులు, క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే లక్ష్యాలను చేరుకోవడం సులభమవుతుందని బాపట్ల జిల్లా చేయూత జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాళ్ళూరి ప్రమీలారాణి అన్నారు. మండల పరిధిలోని నండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రమీలారాణి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాకారం చేసుకొనేందుకు శ్రమించాలన్నారు. ఇష్టపూర్వకంగా చేసిన ఏ పని అయినా విజయవంతం మవుతుందన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదోతరగతి ప్రతి విద్యార్థికి ప్రముఖమైనదన్నారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యనభ్యసించి మంచి పేరు తేవాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో అసమానతలు తొలగిపోతాయన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అయిన ప్యాడ్, పెన్నులు, పెన్సిల్, రబ్బరు తదితరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉదయ్‌భాస్కర్, తాడేపల్లి సుధారాణి, తురిమెళ్ళ సుజ్ఞానం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం శమ్రించిన ఘనత ఎన్టీఆర్‌దే

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** పేదల ప్రజల అభ్యున్నతికి నిరంతరం శ్రమించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావుకు దక్కుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. పేదల కష్టాల్ని తెలుసుకొన్న ఎన్టీఆర్ తినడానికి తిండి, కట్టుకోవడానికి గుడ్డ, ఉంటడానికి ఇల్లు సమకూర్చడం జరిగిందన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. పేదలకు అనేక సం క్షేమ పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాభివృద్ధిలో తనకంటూ స్థానాన్ని సంపాదించారన్నారు. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారన్నారు. సుపరిపాలన ఒక్క టిడిపి వల్లే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఐలాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, మాదల వెంకటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరరావు, ఆకుల సాంబశివరావు, బొర్రు రామారావు, అనిశెట్టి వీరబాబు, తానికొండ లక్ష్మీనారాయణ, కత్తుల రవికిరణ్, తోట ప్రసాద్, తోటకూర నరేష్, షేక్ బాజిసాహెబ్, గరిగంటి సాయిబాబు, ఆరె వరప్రసాద్, తదితరులున్నారు.



# ఏపీలో మోసగాడు చంద్రబాబే

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, మార్చి 29,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో మోసగాడు ఎవరని ప్రశ్నిస్తే ప్రజల నుంచి వచ్చే మొదటి మాట చంద్రబాబునాయుడని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబునాయుడికి కానీ, ఆ పార్టీ నాయకులకు కానీ లేదన్నారు. రాష్ట్రాన్ని నిలువునా దోచుకొన్న ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలో సీమెన్స్ పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడిన వ్యక్తి



చంద్రబాబునాయుడన్నారు. సీమెన్స్ కంపెనీ ద్వారా మూడు వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని, 10శాతం ఫైనాన్షియల్ అసిస్టెంట్ కింద రూ.371కోట్లను చంద్రబాబునాయుడు దోచుకొన్నారన్నారు. తమ కంపెనీ ఎప్పుడే డొనేషన్ చేసే అవకాశం లేదని వ్రాతపూర్వకంగా తెలిపిందన్నారు. అంటే కంపెనీతో పేరుతో కోట్లాది రూపాయలు దోచుకొన్న ఘనుడు చంద్రబాబునాయుడేనన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో రాష్ట్రాభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. తాత్కాలిక సచివాలయం ఒక్కటి మాత్రమే నిర్మాణం చేసి అందులో కూడా కోట్లాది రూపాలు దోపడికీ పాల్పడ్డారన్నారు. చదరపు అడుగు రూ.2వేలు ఉంటే రూ.11వేలు చెల్లించిన ఘనత చంద్రబాబుదన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పురోగతికి చంద్రబాబునాయుడు చేసిందేమీలేదన్నారు. నీరు-చెట్టు పేరుతో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు దోపీడి చేశారన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, ఆయన సోదరుడు మారుపూడి సురేంద్ర మైనింగ్ డాన్‌లుగా ప్రసిద్ధికెక్కారన్నారు. వారి దోపిడీకి అంతేలేకుండా పోయిందన్నారు. నియోజకవర్గంలో శేకూరు, వీరానాయకునిపాలెం, వడ్లమూడి గ్రామాల్లో అక్రమ మైనింగ్ చేసిన ఘనత వారిరువురిదేనన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీలకు రైల్వే లైను నిర్మాణానికి అన్ని ప్రభుత్వ అనుమతులతో మైనింగ్ చేస్తుంటే టిడిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అత్యధికశాతం ఉన్న పేదల అభ్యున్నతికి విప్లవాత్మకమైన మార్పులతో పథకాలను అమలు చేస్తూ వారి పురోగతికి కృషి చేస్తున్న ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. టిడిపి నాయకులు చేసే కుయుక్తులను ప్రజానీకం చూస్తూనే ఉన్నారన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి యందేటి వెంకటసుబ్బయ్య, సర్పంచులు భవనం వంశీరెడ్డి, జాలాది యానాదిరావు, బొద్దులూరి రంగారావు, ప్రగడ వీరభద్ర బాలాజి,కొల్లేరు శ్రీనివాసరావు, అమిరినేని సాంబశివరావు, గూడవల్లి గంగాధరరావు, గేరా సంజీవ్, దేవరకొండ గోపి, మోపర్తి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# 'తృణధాన్యాల ఆహారమే శ్రేయస్కరం'

**గుంటూరు కల్చరల్, మార్చి 29, ప్రభాతవార్త :** బియ్యం ఉత్పత్తులకు ముందు శతాబ్దాలపాటు తృణధాన్యాలతో ఆహారం తీసుకున్న మనుషులు పూర్తి శారీరక దారుఢ్యంతో ఉండేవారని ఏమాత్రం హానికరం కానీ చిరుధాన్యాల ఆహార పదార్థాలను తీసుకోవడం అలవాటుచేసుకోవాలని తద్వారా భారత ప్రధాని మోడీ కలలుకంటున్న విశ్వగురు స్థానానికి దేశం చేరుకుంటుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి జాతీయ కార్యవర్గ సభ్యురాలు బొల్లాప్రగఢ శ్రీదేవి పేర్కొన్నారు.స్థానిక బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల్లో మిల్లెట్స్ ఆహారంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఆయుష్ విభాగం వైద్యురాలు డాక్టర్ ఉమా సుందరి , సోషల్ ఇంజనీర్ మన్నవ హనుమ ప్రసాద్,ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ తాడువాయి నాగరామకృష్ణ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కౌశల్యాదేవి,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ యు.గిరిజ,ఎస్.వి.పద్మజ,భూలక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాఖ్యాతగా స్టీవ్‌స్మిత్ ఎంట్రీ

**ముంబయి:** ఐపిఎల్ 2023లో సీజన్ కామెంట్రీ బాక్స్‌లో ఈసారి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ కనిపించనున్నాడు. సుదీర్ఘకాలం ఐపిఎల్‌లో ఆడిన స్టీవ్‌స్మిత్ రాజస్థాన్ రాయల్స్, రైజింగ్ పూణె సూపర్‌జెయింట్స్ జట్లకి కెప్టెన్‌గా కొనసాగాడు.

2016, 2017ల్లో చెన్నై సూపర్‌కింగ్స్ నిషేధానికి గురికాగా రెండేళ్లు పూణె జట్టుకి ధోనీ ఆడాడు. ఈ క్రమంలో ఒక ఏడాది స్టీవ్‌స్మిత్ కెప్టెన్సీలోనే ధోనీ మ్యాచ్‌లు ఆడాడు. 16 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ధోనీకి కెప్టెన్సీ వహించిన తొలిప్లేయర్‌గా స్మిత్‌నిలిచాడు.



తర్వాత గత ఏడాది రవీంద్రజడేజా ఈ ఘనత సాధించాడు. ఐపిఎల్‌లో కనీస వేలానికి రెండుకోట్ల ధరతో స్మిత్ వచ్చాడు. కానీ ఈ మాజీ కెప్టెన్‌ని ఎవ్వరూ కొనుగోలుచేయలేదుర. భారత్‌పై ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలునమోదుచేసిన బ్యాటర్‌గా ఉన్న స్టీవ్‌స్మిత్ రెండుసార్లు ఆసీస్ టీమ్‌ని వరల్డ్‌ఛాంపియన్‌గా నిలిపాడు.

ఆతని కెప్టెన్సీలో 2017లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ టీమ్‌ఫైనల్‌కి చేరింది కానీ వేలంలో ఈరికార్డులు ఏ జట్టు యాజమాన్యం పట్టించుకోలేదు. ఇక బ్యాటర్‌గా తానునిరూపించుకున్న స్టీవ్‌స్మిత్ ఇపుడు వ్యాఖ్యాతగా ఐపిఎల్‌లో దర్శనమిస్తున్నాడు. తన వ్యాఖ్యానంతో ఏమేరకు ఫ్యాన్స్‌ను ఆకట్టుకోగలడో వేచి చూడాలి.




# ముంబయి తుదిజట్టులోకి అర్జున్ టెండూల్కర్

**ముంబయి:** ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ప్రస్తుతం దూరం అయిన బుమ్రా స్థానంలో టీమ్‌మేనేజ్‌మెంట్ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇంగ్లండ్ ఫాస్ట్‌బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను జట్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఇపుడు ముంబయికి గొప్ప ఊరటగా నిలిచింది. బుమ్రా తరహాలో జోఫ్రా ఆర్చర్‌కూడా డెత్ ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తాడు. కానీ ఆతడికి జోడీగా ముంబయి టీమ్‌లో బౌలింగ్ ఎవరుచేస్తారన్న అంశంపై ఇపుడు అర్జున్‌టెండూల్కర్‌పేరు వినిపించింది. గడచిన కొన్ని సీజన్లుగా ముంబయి ఇండియన్స్ జట్టుతోనే ఉన్నాడు. కానీ ఒక్కమ్యాచ్‌లోకూడా ముంబయి ఇండియన్స్ ఆడించలేదు. ఒకవేళ్ల అర్జున్ మ్యాచ్‌లో ఆడి ఫెయిలయితే బంధుప్రీతి వ్యాఖ్యలు ఎదుర్కోనాల్సి ఉంటుందని ఆభయం ఫ్రాంచైజీని వెంటాడింది. కానీ ఇపుడు పరిస్థితి భిన్నంగా ఉంది. ముంబయి జట్టు రంజీల్లో అర్జున్‌కి అదే భయంతో అవకాశం ఇవ్వలేదు. దీనితో ముంబయిని వీడి గోవా టీమ్‌కి మారిన టెండూల్కర్ ఆల్‌రౌండర్‌గా చెలరేగిపోయాడు. ఎటమచేతివాటం పేసర్ అయిన అర్జున్ గంటకు 130నుంచి 140 కిలోమీటర్ల వేగంతో నిలకడగా బంతులు వేయడమేకాకుండా వికెట్లుతీసాడు. మిడిలార్డర్‌లో హిట్టింగ్‌తో గోవాజట్టుకు విజయాలు తెచ్చాడు. దాంతో ముంబయి ఇండియన్స్ టీమ్ ఇపుడు పునరాలోచనలోపడింది. ఈక్రమంలోనే ఈ ఐపిఎల్‌లో అర్జున్‌ను ఆడించాలని నిర్ణయించింది. అర్జున్ నెట్స్‌లో మంచి బౌలర్‌గా ఉన్నాడని, ఈ ఏడాది ఆతడిని ముంబయి తుదిజట్టులో ఆడిచే దిశగా ఆలోచిస్తున్నట్లు కోచ్ మార్క్ బౌచర్ వెల్లడించాడు. పవర్‌ప్లేలో కొత్త బంతితో కలిసి బౌలింగ్‌చేస్తే లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ ముంబయికి కలిసి వస్తుందని తెలుస్తోంది. అలాగే మంచి బ్యాటర్‌గా కూడా టీమ్‌కు అర్జున్ ఉపకరిస్తాడని అంచనా.

# పంత్‌స్థానంలో కీపర్‌గా అభిషేక్‌పోరెల్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 ముంగిట రిషబ్‌పంత్ స్థానంలోయంగ్ వికెట్‌కీపర్‌ను ఢిల్లీకేపిటల్స్ రాబడుతోంది. గత ఏడాదిచివరిలో పంత్‌కి ప్రమాదం కావడంతోప్రస్తుతం సర్జరీచేయించుకుని చికిత్సల్లో ఉన్న పంత్ స్థానంలో అభిషేక్‌పోరెల్‌ను తీసుకున్నారు. బెంగాల్‌కి చెందిన యంగ్ వికెట్‌కీపర్ అభిషేక్‌పోరెల్‌ని ఢిల్లీ కేపిటల్స్ తీసుకోవాలని నిర్ణయించింది. దేశవాళీ క్రికెట్‌లో పోరెల్ కొంతకాలంగా వికెట్‌కీపర్‌కమ్ బ్యాటర్‌గా చెలరేగుతున్నాడు. ఇటీవల ముగిసిన రంజీట్రోఫీలో బెంగాల్ తరపున ఆడిన అభిషేక్ హర్యానాపై 49పరుగులు,మధ్యప్రదేశ్‌పై 51పరుగులు ఫైనల్‌లో సౌరాష్ట్రపై50 పరుగులుచేసాడు. వికెట్‌కాపాడుకుంటూ భాగస్వామ్యాలు తీసుకురావడంతో సిద్ధహస్తుడైన అభిషేక్ ఇప్పటివరకూ 16 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 695 పరుగులచేసాడు. వీటిలో ఆరు అర్ధశతకాలున్నాయి. వికెట్‌కీపర్‌గా కూడా అభిషేక్ వికెట్ల వెనక చాలా ఉత్సాహంగా ఉంటాడు. 58 క్యాచ్‌లుపట్టిన ఈ యంగ్ కీపర్ ఎనిమిది స్టంపింగ్స్‌కూడా వేసాడు. దాంతో తొలుత స్పెషలిస్టు బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్‌ని తీసుకోవాలనిభావించిన ఢిల్లీ కేపిటల్స్ ఈ అభిషేక్‌పై కన్నేసింది. తన మొదటి మ్యాచ్‌ని లక్నోసూపర్‌జెయింట్స్‌తో ఏప్రిల్ ఒకటవ తేదీ ఆడుతుంది. రిషబ్‌పంత్‌స్థానంలో ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ కెప్టెన్‌గా ఢిల్లీ జట్టును నడిపిస్తున్నాడు.

# సీనియర్లతో డాడీస్‌టీమ్ టైటిల్‌కు కసరత్తు!



**చెన్నై:** పదమూడు సీజన్లలో నాలుగుసార్లు విజేతగాను, ఐదుసార్లు రన్నరప్‌గాను, ఓసారి సెమీస్ మరోసారి ప్లేఆఫ్స్‌తో ఐపిఎల్‌లో సీఎస్కే ట్రాక్‌రికార్డు పటిష్టంగా ఉంది. మిగిలిన ఫ్రాంచైజీలమాదిరిగా ప్రపంచస్థాయి సూపర్‌స్టార్లు లేకపోయినా స్కిల్డ్ క్రికెటర్లు రాకపోయినా యంగ్‌గన్స్ అందలేకపోయినా ఇద్దరుముగ్గురుప్లేయర్ల అనుభవంతోనే టైటిల్స్‌ను సిఎస్కే కొల్లగొడుతోంది. దీనికితోడు కెప్టెన్ మహీంద్రసింగ్ ధోనీ మాయాజాలం చెన్నైకి అనింటికంటే పెద్ద ప్లస్‌పాయింట్ ఆ మహిమతోనే ఇపుడు మరో టైటిల్‌కోసం డాడీస్ ఆర్మీ సిద్ధం అవుతోంది. గడచిన రెండుసీజన్లలో విఫలం అయిన సిఎస్కే ఈసారైనా మంచి ప్రదర్శనతో టైటిల్ సాధిస్తుందా అన్న అంచనాలు కూడా నెట్టింట జోరందుకున్నాయి. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్ రావడం, రవీంద్ర జడేజా మెయిన్ ఆలీ వంటి వారు కీలకం కావడం, దేవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటిరాయుడు, ఎంఎస్‌ధోనీ, జడేజాలతో సాలిడ్ బ్యాటింగ్ లైనప్ ఉంది. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడేందుకు అజింకా రహానే కూడా అందుబాటులోకి వచ్చాడు. ఇక ముఖేష్‌చౌదరి గాయంతోజట్టుకు దూరం అయ్యాడు. ఆతనితోపాటు దీపక్‌చాహర్‌కూడా గాయంతో ఇబ్బందిపడ్డాడు. కెరీర్‌చివరిదశలో ఉన్న ధోనీ ఫామ్‌పైనా విశ్లేషనలు ఊపందుకున్నాయి. అంబటిరాయుడు రాణింపుపైనా చర్చలున్నాయి. వీటన్నింటి నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ తుదిజట్టులో ఎంఎస్ ధోనీ, డెవాన్‌కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అంబటి రాయుడు, సుబ్రాన్షు సేనాపతి, మొయిన్ ఆలీ, శివమ్‌దూబే, రాజవర్ధన్ హంగార్గేకర్, డ్వేన్‌ప్రిటోరియస్, మిచెల్‌శాంట్నర్, రవీంద్ర జడేజా, తుషార్‌దేశ్‌పాండే, ముఖేష్‌ఛౌదరి, మతీషా పతీరణ, సిమర్జీత్‌సింగ్, దీపక్ చాహర్, ప్రశాంత్ సోలంకి, మహీశ్ తీక్షణ, అజింక్యారహానె, బెన్‌స్టోక్స్, షేక్‌రషీద్; నిశాంత్ సింధు, కైల్‌జెమీసన్, అయజ్‌మండల్, భగత్‌వర్మలను తీసుకున్న జట్టులోఇపుడు ముఖేష్, దీపక్‌లు జట్టుకు దూరం అవుతారని అంచనా.



# ఐసిసి టి20 ర్యాంకుల్లో రషీద్ నంబర్‌వన్!

**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘన్ బౌలర్ రషీద్‌ఖాన్ సత్తా చాటాడు. పాకిస్థాన్‌తో టి20 సిరీస్‌లో అదరగొట్టిన ఈ లెగ్ స్పిన్నర్ మరోసారి అగ్రస్థానానికి చేరాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగను వెనక్కినెట్టి మొదటిర్యాంకుసాధించాడు. టి20 ఫార్మాట్‌లో 2018లో తొలిసారి అగ్రపీఠంఎక్కిన రషీద్‌ఖాన్ మరోసారి వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. షార్జా వేదికగా పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో రషీద్‌ఖాన్ పొదుపుగా బౌలింగ్‌చేసాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగాతొలతి టి20లో ఒక వికెట్‌తీసిన ఆఫ్ఘన్‌సారథి రెండోమ్యాచ్‌లోకూడా ఒక వికెట్‌తీసాడు. చివరి మూడో టి20లోను మరో వికెట్‌తీసి ఆకర్షించాడు. ఈక్రమంలో 710 రేటింగ్‌తో హసరంగను అధిగమించి నంబర్‌వన్‌స్థానంలోకి వచ్చాడు. పాక్‌తో సిరీస్‌లో ఐదు వికెట్లతో చెలరేగిన ఆతడు టాప్5లో ప్రవేశించాడు. దీనితో ఐపిఎల్ 2023కి ముందు మంచి బూస్టప్ లభించిందంటూ సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈసీజన్‌లో ఫారూకీ ఎస్సార్‌హెచ్‌కు ఆడుతున్నాడు. మిస్టరీ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్‌ఎనిమిదోర్యాంకుకు వచ్చాడు. పాక్ టి20 సిరీస్‌ను 2:1తో ఆఫ్ఘన్ బృందం రషీద్ టీమ్ గెలిచి రికార్డునమోదుచేసింది. ఇక టి20 ఐసిసి ర్యాంకింగ్స్ బౌలింగ్‌లో ఆఫ్ఘన్ రషీద్‌ఖాన్ 170 పాయింట్లు,శ్రీలంక వనిందు హసరంగ 695 పాయింట్లు, ఫజల్‌హక్ ఫారూకీ ఆఫ్ఘన్ జట్టునుంచి 692 పాయింట్లతోను, ఆస్ట్రేలియాకు చెందిన జోష్ హేజిల్‌వుడ్ 690 పాయింట్లు, ఇంగ్లండ్‌జట్టులోని ఆదిల్‌రషీద్ 684 పాయింట్లతో మొదటి ఐదుస్థానాల్లో నిలిచారు.

# ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో తమన్నా తళుకులు


**అహ్మదాబాద్:** స్వదేశంలోనే అన్ని స్టేడియంలలో అట్టహాసరంగా ప్రారంభం అవుతున్న ఐపిఎల్ 2023ప్రారంభ వేడుకలు కూడా రెట్టింపుస్థాయంలో ఘనంగా నిర్వహించాలని బిసిసిఐ నిర్వహించింది. పదిజట్లు రెండున్నరనెలలపాటు టైటిల్‌కోసం పోటీపడతాయి. మెగా టోర్నీ ప్రారంభ వేడుకలు కూడా అట్టహాసంగా ఉంటాయి. ఈక్రమంలో టాలివుడ్‌నటి తమన్నా భాటియా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మార్చి 31 సాయంత్రం ఆరుగంటలకు ప్రారంభం అయ్యే ఐపిఎల్ వేడుకల్లో తమన్నా ప్రదర్శన ఇస్తుంది. ఈమేరకు ఐపిఎల్ నిర్వాహకులు ట్విట్టర్ వేదికగా స్పష్టంచేసారు. మరి కొందరు టాలివుడ్,బాలివుడ్‌నటులు కూడావస్తారని అంచనా. మోతేరాస్టేడియంలో రామ్‌చరణ్, జూ. ఎన్టీఆర్‌లు నాటునాటు పాటకు డ్యాన్స్‌చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అయితే అధికారికంగా మాత్రం సమాచారం వెల్లడికాలేదు.




# వాణిజ్యం

# ముక్కలవుతున్న అలీబాబా సామ్రాజ్యం

**చైనా, మార్చి 29:** చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ చాలా పెద్దది. జాక్‌మా సృష్టించిన ఈ వ్యాపార సామ్రాజ్యం విలువ దాదాపు 220 బిలియన్ డాలర్లు, చైనా ప్రభుత్వంపై కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాత ఈ సంస్థకు బ్యాడ్‌టైం మొదలైంది. కంపెనీకి సంబంధించిన యాంట్ కార్పొరేషన్ ఐపిఒను కూడా అర్థాంతంగా నిలిచిపోయింది. అలా జాక్‌మా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రపంచ మార్కెట్‌లో అలీబాబాకు చెందిన ఇ-కామర్స్ సంస్థ అతిపెద్ద మార్కెట్ కలిగి ఉంది. దీనిఇక 200 దేశాల నుంచి కోటి మంది యాక్టివ్ కస్టమర్లు కూడా ఉన్నారు. అలీబాబా మొత్తం వ్యాపారాల్లో ఈ రంగం విలువ దాదాపు 102 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31, 2022తో ముగిసిన సంవత్సరంలో అలీబాబా డాట్‌కామ్ ద్వారా 190కిపైగా దేశాల నుంచి 4 కోట్లకుపైగా కొనుగోలుదారులు వ్యాపార అవకాశాలను లేదా లావాదేవీలను పూర్తి చేశారని కంపెనీ తెలిపింది. ఇదే క్రమంలో కంపెనీ కామర్స్, క్లౌడ్ కైని యావో లాజి స్టిక్స్,



కన్స్యూమర్ సర్వీసెస్, డిజిటల్ మీడియా, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో వ్యాపారాలను కలిగి ఉంది. అయితే ఇప్పటి వరకు ఇవన్నీ ఒకటే గొడుగు కింద కలిసి ఉన్నాయి. ఈ క్రమంలో అలీబాబా సంస్థ తన మొత్తం వ్యాపారాలను 6 విభాగాలుగా విభజించి ముక్కలుగా చేయాలని నిర్ణయించింది. వీటిని ఎంటిటీలుగా మార్చడం ద్వారా వాల్యూ అన్ లాకింగ్ జరుగుతుందని కంపెనీ భావిస్తోంది. చైనా ఆన్‌లైన్ కామర్స్ లీడర్ తన 220 బిలియన్ డాలర్ల వ్యాపార సామ్రాజ్యాన్ని ఆరు యూనిట్లుగా విభజించే ప్రణాళికలను ప్రకటించి మార్కెట్లను ఆశ్చర్యపరిచింది. కొత్తగా ఏర్పడనున్న కంపెనీలు ఐపిఒలుగా మార్కెట్లోకి వచ్చి తమ అవసరాలకు నిధులను సమీకరించుకోనున్నాయని గ్రూప్ వెల్లడించింది. ఈప్రకటనతో ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. దీంతో అలీబాబా షేర్లు హాంగ్‌కాంగ్‌లో ఏకంగా 16 శాతానికిపైగా పెరిగాయి. ఈ నిర్ణయం తో కంపెనీ మార్కెట్ విలువ దాదాపు30 బిలియన్ డాలర్ల మేర పెరిగింది.

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో ప్రజలు ఇప్పటి వరకు యుపిఐ సేవలను ఉచితంగా వినియోగించుకున్నారు. యుపిఐ చెల్లింపులపై అదనపు ఛార్జీలు ఉంటాయంటూ గతంలో కూడా పలుమార్లు తెలియవచ్చింది. అయితే అవన్నీ అవాస్తవమని, తమకు అలాంటి ఉద్దేశం లేదంటూ కేంద్రం క్లారిటీ ఇచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం నిజంగానే ఛార్జీల మోత మొదలుకానుంది. ఈ ఛార్జీలు

## రూ.2వేలకు పైబడిన యుపిఐ లావాదేవీలపై ఇక ఛార్జీలు మురా

ఎవరి నుంచి వసూలు చేస్తారు? ఎంత వసూలు చేస్తారు? ఇప్పుడు తెలుసుకుందాం. ఏప్రిల్ 1 యుపిఐ వ్యాపార లావాదేవీలపై ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల (పిపిఐ) రుసుము వర్తించబడుతుందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)తెలిపింది. రూ.2వేల కంటే ఎక్కువ మర్చంట్ లావాదేవీలపై కొత్తగా ఛార్జీల భారం ఉండనుంది. అయితే రూ.2వేల




కంటే పెద్ద మొత్తం లావాదేవీల విలువలో 1.1 శాతాన్ని రుసుముగా వసూలు చేయనున్నట్లు ఇటీవలి సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ఇంటర్‌చేంజ్ ధర ఏప్రిల్ 1, 2023న ప్రవేశపెట్టబడుతున్నప్పటికీ, దీనిని మళ్లీ సెప్టెంబరు 30, 2023 నాటికి సమీక్షించనున్నారు. ఇంటర్‌చేంజ్ ఫీజులను ప్రవేశపెట్టడం దేశంలోని డిజిటల్ చెల్లింపులను అందిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్‌లకు ఆదాయాన్ని పెంచ లక్ష్యంతో తీసుకురాబడిందని తెలుస్తోంది. ఇంటర్‌చేంజ్ రుసుము కార్డ్ చెల్లింపులతో అనుబంధించబడుతుంది. లావాదేవీలను ఆమోదించడం, ప్రాసెస్ చేయడం, ఆథరైజ్ చేయడం వంటి ఖర్చులను కవర్ చేయడానికి విధించబడుతోంది. దేశంలోని ప్రముఖ డిజిటల్ అగ్రిగేటర్లైన భారత్‌పే, గూగుల్ పే, రాజర్‌పే, పేటీఎం, పేయు, ఫైన్ ల్యాబ్స్ వంటి సంస్థలు యుపిఐ ద్వారా క్రెడిట్ కార్డు చెల్లింపుల లావాదేవీలను అందించేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో జతకట్టాయి. రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి లింక్ చేయడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల చర్యలు చేపట్టింది.

## రూ.1,338 కోట్లు గూగుల్ చెల్లించాల్సిందే: ఎన్సీఎల్ఎటి

**వాషింగ్టన్, మార్చి 29:** మార్కెట్లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆధిపత్యం విషయంలో కాంపిటీషన్ కమిషన్ రూ.1,338 కోట్ల జరిమానా విధించింది. అయితే దీనిని నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ పాక్షికంగా సమర్థించింది. దీంతో గూగుల్‌కు మళ్లీ ఎదురుదెబ్బ తగిలింది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులను 11 అప్లికేషన్‌ల మొత్తం గూగుల్ సూట్‌ను ముందే ఇన్‌స్టాల్ చేయమని గూగుల్ కోరడం అన్యాయమైన షరతుని ఎన్‌సిఎల్ఎటి పేర్కొంది. ఆండ్రాయిడ్ ఫోర్క్‌లను అభివృద్ధి చేయడం, పంపిణీ చేయడం నుంచి ఒఇఎంలను నిషేధించే యాంటీ ఫ్రాగ్మెంటేషన్ అగ్రిమెంట్ షరతులను గూగుల్ విధించడాన్ని తప్పుపట్టింది. ఇది స్వంత ఆండ్రాయిడ్ సంస్కరణను అభివృద్ధి చేయడానికి ఒఇఎంల ప్రోత్సాహాన్ని తగ్గించిందని ఎన్‌సిఎల్ఎటి పేర్కొంది. సిసిఐ ద్వారా గూగుల్‌కి జారీ చేయబడిన నాలుగు కీలక ఆదేశాలను ఎన్సీఎల్ఎటి పక్కన పెట్టింది. వినియోగదారులు వెబ్‌సైట్ నుంచి లేదా తెలియని మూలం నుంచి నేరుగా అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేసినప్పుడు వారికి హెచ్చరికలు పంపడంలో గూగుల్ న్యాంగా ఉంది. గూగుల్ తన ఎపిఐని థర్డ్ పార్టీలతో పంచుకోవాల్సిన అవసరం లేదు. మాల్‌వేర్‌ను నివారించ చడానికి గూగుల్ తన ప్లే స్టోర్‌లలో థర్డ్‌పార్టీ అప్లికేషన్ స్టోర్‌లను అనుమతించక పోవడం సరైనదే. ఆండ్రాయిడ్ ఫోన్‌ళలో గూగుల్ సూట్




యాప్‌ల అన్‌ఇన్‌స్టాలేషన్‌ను గూగుల్ పరిమితం చేయగలదని గూగుల్‌కి అనుకూలంగా డైరెక్షన్స్ వచ్చాయి. ఈ క్రమం లో పెనాల్టీ మొత్తాన్ని చెల్లించేందుకు ట్రిబ్యునల్ గూగుల్ సంస్థకు 30 రోజుల పాటు గడువును అందించింది. అయితే ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ఇప్పుడు అమెరికా టెక్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని తెలుస్తోంది. మార్చి 31లోగా కేసును పరిష్కరించాలని సుప్రీం కోర్టు ఆదేశించిన తర్వాత ఫిబ్రవరి 15న ధర్మాసనం విచారణను ప్రారంభించింది.

# పెరగనున్న ఔషధ ధరలు

**న్యూఢిల్లీ, మార్చి 29:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి సామాన్యులకు చుక్కలు కనిపిస్తుంటే, అనారోగ్యంతో మెడికల్ షాపుకు వెళ్లి ట్యాబ్‌లెట్ తెచ్చుకోవాలంటే భయపడే పరిస్థితి దాపురించింది. ఎందుకంటే మెడిసిన్ ధరలు కూడా పెరగనున్నాయని, ఏకంగా 800ల రకాల మెడిసన్స్‌పై 12.12 శాతం ధరలు పెరగనున్నట్లు ఎన్‌పిపిఎ తెలిపింది. ఈ పెరిగిన ధరలు ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయి.

దీంతో నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మందుల ధరలు కూడా పెరుగుతాయి అన్న వార్త సామాన్యుడి కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. ఏప్రిల్ 1 నుంచి ఫీవర్, బిపి, డయాబెటీస్, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు, అనీమియా తదితర చికిత్సలకు వినియోగించే మందులతో పాటు పెయిన్



కిల్లర్, యాంటీ ఇన్ఫెక్టివ్స్,యాంటీ బయాటిక్స్‌తో పాటు కార్డియాక్ మందుల ధరలు కూడా పెరగనున్నాయి. అయితే మందుల ధరలు పెరగడం ఇది వరుసగా రెండోసారి అంటున్నారు. కరోనా సమయంలో 10 శాతం మందుల ధరలు పెరగ్గా, ప్రస్తుతం మందుల్లో వినియోగించే ముడి పదార్థాలు, ఎపిఐ ధరలు పెరగడం, ప్యాకింగ్, రవాణా ధరల పెరుగుదలతో ఔషధాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు చివరి అరగంట వరకు పరిమిత శ్రేణిలోనే కదలాడాయి. ఆఖర్లో వచ్చిన కొనుగోళ్ల మద్దతతో భారీగా లాభపడి ఇంట్రాడే గరిష్టాల వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి.సెన్సెక్స్ 346.37 పాయింట్లు పుంజుకొని 57,960.09 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 129 పాయింట్లు లాభపడి 17,080.70 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ 2.72శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 1.98శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 1.93శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.93శాతం, టాటా మోటార్స్ 1.85శాతం చొప్పున లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్ 0.63శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 0.56శాతం, ఏసియన్ పెయింట్స్ 0.53శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.49శాతం చొప్పున నష్టాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్ షేరు గత రెండు రోజుల్లో 3శాతం నష్టపోయి దాదాపు ఆరు నెలల కనిష్టానికి చేరువైంది. రిలయన్స్ జియోకు పోటీగా ఇటీవల ఎయిర్‌టెల్ తక్కువ ధరకే అపరిమిత 5జి డేటా ప్లాన్లను తీసుకొచ్చిన విషయం విదితమే. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేశారు. చివరికి 0.46 శాతం నష్టంతో 745 రూపాయల వద్ద ముగిసింది. ఎస్ఎంఎల్ ఇసుజు లిమిటెడ్ తమ వాహన ధరల్ని ఏప్రిల్ ఒకటి నుంచి పెంచనున్నట్లు ప్రకటించింది. దీంతో కంపెనీ షేరు బుధవారం 2.38 శాతం పెరిగి 705.50 రూపాయల వద్ద నిలిచింది.

# జీ-సోనీ డీల్‌కి లైన్ క్లియర్..

**ముంబై, మార్చి 29:** ఇండస్ ఇండ్ బ్యాంకుతో ఉన్న సమస్యను జీ ఎంటర్‌టైన్‌మెంట్ పరిష్కరించుకున్నట్లు నేషనల్ లా ట్రిబ్యునల్‌కు వెల్లడించింది. ఇప్పటికే ఒప్పందం ప్రకారం కొంత మొత్తాన్ని చెల్లించినట్లు తెలుస్తోంది. రెండవ విడతను జూన్ 30 నాటికి తిరిగి చెల్లింపు చేయనున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైజెస్, ఇండస్ ఇండ్ బ్యాంకు అధికారికంగా వెల్లడించాయి. దీంతో కొంతకాలంగా కొనసాగుతున్న సమస్యను పరిష్కరించుకునేందుకు ఇద్దరూ ముందుకొచ్చాయి. దీంతో ఇండస్ ఇండ్ ఇప్పుడు సోనీతో జీ విలీన పథకంపై తన అభ్యంతరాలను ఉపసంహరించుకుంటుంది. దీంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. ఇకపై జీ స్టాక్ మార్కెట్లో దూకుడుగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఎస్సెల్ గ్రూప్‌కు చెందిన సిటి నెట్‌వర్క్స్‌కు ఇండస్ ఇండ్ బ్యాంకు ఇచ్చిన రూ.150 కోట్ల రుణానికి జీ సంస్థ గ్యారెంటర్‌గా ఉంది. అయితే డెట్ సర్వీస్ రిజర్వ్ అకౌంట్ గ్యారంటీ అగ్రిమెంట్‌ను గౌరవించడంలో విఫలమైంది. సిటి నెట్‌వర్క్స్ తీసుకున్న టర్మ్ లోన్ చెల్లింపులు చేయకపోవడంతో ఆ బాధ్యత జీ సంస్థపై పడింది. ఈ క్రమంలో జీకి వ్యతిరేకంగా దివాలా చర్యలు తీసుకోవాలంటూ ఎన్‌సిఎల్‌టిజ ముంబైలో ఫిబ్రవరి 22న వ్యాజ్యం దాఖలు చేసింది. దీనికి ముందు జనవరిలో యాక్సిస్ బ్యాంకు అనుబంధ సంస్థ యాక్సిస్ ఫైనాన్స్ సుభాష్ చంద్ర, పునీత్ గోయెంకా జీ ఎంటర్‌టైన్‌మెంట్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించింది. జీ, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా మధ్య విలీనాన్ని వ్యతిరేకించింది. దీంతో జీ షేర్లు మార్కెట్లో 4శాతం మేర లాభపడి రూ.216.50 వద్ద ట్రేడవుతున్నాయి.




# అదానీ కంపెనీలకు ఫిట్చ్ రేటింగ్స్ వార్నింగ్..

**ముంబై, మార్చి 29:** ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిట్చ్ తాజాగా అదానీ గ్రూప్‌కు చెందిన రెండు కంపెనీలపై ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలు అంటువ్యాధి ప్రమాదాలకు అత్యధికంగా గురవుతాయని హెచ్చరించింది. అయితే వాటిని సరిగ్గా పరిష్కరించకపోతే ఆర్థిక సౌలభ్యం ప్రభావితం కావచ్చని నివేదికలో హెచ్చరించింది. ఫిచ్ దిగువ గవర్నెన్స్ అంచనా ప్రకారం కంపెనీల రేటింగ్‌లను 'బిబిబి' వద్ద పరిమితం చేస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది. గవర్నెన్స్ బలహీనత స్పాన్సర్ స్థాయిలో ఉందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఇది గ్రూప్ స్థిరమైన నగదు ఉత్పాదకత అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ పోర్ట్స్ కంపెనీలను ఆర్థిక అంటువ్యాధి ప్రమాదాలకు గురిచేస్తుందని పేర్కొంది. 2022 డిసెంబర్ చివరి నాటికి అదానీ గ్రూప్ రేటింగ్



పొందిన భారతీయ సంస్థల వద్ద ఉన్న చాలా సీనియర్ రుణాలు అఫ్‌షోర్‌వి అని చాలా వరకు సురక్షితమైనవని ఫిచ్ రేటింగ్స్ పేర్కొంది. పరిమితం చేయబడిన గ్రూపులకు అంటువ్యాధి ప్రమాదం తక్కువగా ఉందని ఫిట్చ్ అభిప్రాయపడింది. నియంత్రిత గ్రూప్ కంపెనీల క్రెడిట్ ప్రొఫైల్‌కు నిర్వహించబడిన నగదు ఫ్లో, అదనపు అప్పుపై పరిమితులు వంటి నిర్మాణాత్మక మెరుగుదలలు మద్దతునిస్తాయని ఫిట్చ్ నివేదించింది. అందువల్ల ఇతర అంశాలను పరిశీలించినట్లయితే ఈ దశలో నిరోధిత సమూహాల రేటింగ్‌లు 'బిబిబి' వద్ద రిస్ట్రిక్ట్ చేయబడవని తెలిపింది. సదరు గ్రూప్ కంపెనీల క్రెడిట్ నాణ్యత మెరుగుపడుతుందని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. ఈ నివేదిక వెలువడిన తర్వాత అదానీ ట్రాన్స్‌మిషన్ కంపెనీ షేర్ ధర ఎన్ఎస్ఇలో స్వల్పంగా నష్టపోయి రూ.1,008.20 వద్ద ఉంది. ఇదే క్రమంలో అదానీ పోర్ట్స్ షేర్ ధర దాదాపు 5శాతానికిపైగా పుంజుకొని రూ.623.05 వద్ద ట్రేడవుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14